శ్రీమాన్ డాక్టరు రంగా బాలసుబ్బలు గారికి
పరిష్కర్త అభివందనములతో.
క.ల. శాస్త్రి
9-11-49

శ్రీ

అలమేలుమంగాపరిణయము

(పద్యకావ్యము)

మహాకవి

శ్రీ తూము రామచంద్రావనీపాలప్రణీతము

పరిష్కర్త

శిరోమణి ఆంధ్రవిద్వాన

కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

తెలుఁగు పండితుడు.

సిటీ కళాశాల

హైదరాబాద-ద.

ప్రకాశకుఁడు


తూము రామకృష్ణారెడ్డి దేశముఖు

మానాజీపేట

మహబూబునగరము జి.

1949

 :: వెల రు. ౧—౦—౦



గ్రంథప్రకాశకులు:

తూము రామకృష్ణారెడ్డి దేశముఖ్;

మానవతిపేట.

తొలిపలుకు

ఈగ్రంథమును రచించినమహాకవి మహబూబునగరమండలములోని మానాజిపేటరాజులలో మేటి. ఇతఁడు సంస్కృతాంధ్రపాథోధిం దఱచి యీ కావ్యామృతమును వెలువఱచెను. ఈకావ్యముఁ జదువఁ జదువ సహృదయులకుఁ బరమాహ్లాదము జనించును. ఈ కృతిదర్పణమునఁ గవీంద్రునిపాండితీరసజ్ఞతలు గోచరించును.

ఈతఁడు తూమువంశసంజాతుఁడు క్షేపాలసగోత్రుఁడు. ఈ వంశములోని రాజులు యోగులు, జ్యోతిర్విద్యాపారంగతులు, పండితులై యున్నారని యిప్పటికిని బసిరగ్రామవాసులు చెప్పికొనుచుందురు. ఈ గ్రంథకర్త పండితకవీంద్రుఁడై పండితకవుల కనేకుల కాశ్రయ మిచ్చెను. ఇతఁడు శ్రీరామభక్తాగ్రేసరుఁడు. శ్రీరాముఁ డీతనికిఁ గలలోఁ గాన్పించి యీ గ్రంథరచన కాజ్ఞ నిచ్చె నని కవి గ్రంథాదినిఁ జెప్పికొనినాఁడు. శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధకవితాధురంధరుఁడై యీతఁడు పోతనామాత్యునిఁ బోలి తనకావ్యమును శ్రీరామున కంకిత మొనర్చి ధన్యుఁడయ్యెను. ఇందు లక్ష్మీవేంకటేశ్వరులపరిణయకలహము మొదలు అలమేలుమంగాపరిణయమువఱకు వర్ణింపఁబడినది. ఈగ్రంథకర్త మఱియు నీతని యక్కగా రగురామమ్మగారు భాగవతోత్తములై శ్రీరంగాదిపుణ్యక్షేత్రములు సేవించి వచ్చి తమస్వగ్రామముకడనే యంజనగిరి యను చిన్నగుట్టపై శ్రీవెంకటేశ్వరస్వామియాలయము నిర్మించి స్వామినిఁ బ్రతిష్ఠించిరి.

ఉక్కలశ్రీరంగాచార్యులు గ్రంథకర్తకు గురువు. వారికడనే సంస్కృతాంధ్రము లభ్యసించి వారితోడ్పాటుచే నీకావ్యమును విరచించెను. కావ్యము మిగులఁ బ్రౌఢశైలిని విలసిల్లుచుఁ బ్రాచీనమహాకావ్యములను దలఁపించుచున్నది. ప్రతిపద్యము భక్తిరసభరితమై యున్నది. ఉదయాస్తమయాదివర్ణనములు చదువునపుడు కవికల్పనానైపుణి యచ్చెరువు

గొల్పును. శ్లేషాద్యలంకారములు పెక్కుతావుల గోచరించును. పండితైకవేద్యము లగుఘట్టము లిందుఁ జాల విలసిల్లినవి. వర్ణనాంశములు, కల్పనలు మనోహరములుగ నున్నవి. కవితాధార గంగాప్రవాహమువలె విరాజిల్లి యర్థపుష్టి పీడనిపదజాలముతో బంధురమై నిరర్థకపదరహితమై విరాజిల్లిన దీపవిత్రకావ్యము. పెద్దన, భట్టుమూర్తి, శ్రీనాథాదులపోకడలి కావ్యమునఁ బెక్కుతావుల గోచరించును.

నుచ్చునకు "చని చని కాంచె ముందట మసారమణీరమణీయ కాంతియున్."

"కలకంఠనికరసత్కల కంఠరావముల్
కలకంఠి యొనరించు గాన మేమొ".

"స్తంబేరమస్తనంధయగండకండూతి
హరణనఖాగ్రహర్యక్షగణము"

"అలరె వసంత మంతట లతాంతశిలీముఖకుంతజాలకో
త్కలితవనాంతకాంతపరికల్పితకుంజనిశాంతకాముకీ
లలితరతాంతఘర్మసలిలప్రజసంతతవారణోజ్జ్వల
న్మలయసమీరకీరపికమాధుకరాదివిహారహృద్యమై"

"చరమసర్వంసహాధరశిఖాగ్రంబునఁ
బుష్పితకింశుకభూజ మనఁగ"

"ప్రాచీదిశాంగనాభాసురహస్తాబ్జ
కలితమౌక్తికకందుకం బనంగ"

ఈమున్నగువర్ణనాభాగములు పరిశీలించుసహృదయుల కిది ప్రౌఢబంధ మనియుఁ గల్పనాచాతురీబంధుర మనియుఁ దోఁపక మానదు. కవిత సలక్షణమై నిర్దుష్టమై యలరారినది.

క్రీ. శ. ౧౯వ శతాబ్ది తొలిభాగములోనివాఁడును, ఆసఫుజాహీనవాబుల ప్రధానమంత్రిగాను నుండిన రాజాచందూలాల్ ఈకవి ప్రతిష్ఠించిన వెంకటేశ్వరస్వామికి షహాపురము అను గ్రామమును అగ్రహారముగా నీతనిపేర నిచ్చినట్లు భూదానపత్రము తెల్పుచున్నది. ఇది యితనికాలమున కాధారము. ఇతఁడు పరమోదారగుణోపేతుఁడు, పరయోగి, భాగవతోత్తముఁడు, పండితకవి, యని యిప్పటికిని బ్రఖ్యాతి గలదు.

ఈకవికి మనుమఁడు శ్రీరామచంద్రా రెడ్డి తనకు సంతతి లేనందున గ్రంథకర్తసోదరునిసంతతిలోనివాఁ డగు శ్రీరామకృష్ణా రెడ్డిని దత్తపుత్రునిగా స్వీకరించి తనరాజ్యమున కధిపతిగాఁ జేసెను. ఈదత్తపుత్రుఁ డీగ్రంథము నకుఁ బ్రకాశకుఁడు.

గ్రంథకర్త వంశవృక్షము

- అయ్యపురెడ్డి-భార్య-జానమ్మ
  - వెంకటరాయఁడు
  - బచ్చన్న-భార్య-నాంచారమ్మ
    - పెదరామరెడ్డి
    - చినరామరెడ్డి — (వెదిరె హనుమంతరెడ్డి పాపమ్మల కూఁతురు) భార్య-సంజమ్మ
      - రామమ్మ (ఈమె యాలయ గోపురనిర్మాణము చేయించెను)
      - రామనృపతి
        - వెంకటరెడ్డి
          - వెంకటనరసింహారెడ్డి
            - రామారెడ్డి
              - రంగారెడ్డి
              - వెంకటనరసింహారెడ్డి
              - రామకృష్ణారెడ్డి (దత్తు) (గ్రంథప్రకాశకుఁడు)
            - లక్ష్మీనరసింహారెడ్డి
              - వెంకటరామరెడ్డి (మామిడిమడగ్రామము)
      - రామచంద్రారెడ్డి (గ్రంథకర్త)
        - పరశురామరెడ్డి
          - రామచంద్రారెడ్డి
            - రామకృష్ణారెడ్డి
              - (గ్రంథప్రకాశకుఁడు)
    - సింగనృపతి

ఈపవిత్రమహాకావ్యమును శ్రీరామకృష్ణారెడ్డిగారు నాకడకుఁ దెచ్చి దీనిని సవరించి యచ్చు వేయింపుఁడని నన్ను గోరిరి. ఈగ్రంథ మామూలాగ్రము తాళపత్రములలో వ్రాయఁబడి యుండెను. అచ్చటచ్చటఁ దాళపత్రములు శిథిలములై యుండెను. వ్రాతలోఁ గూడఁ జాల తప్పులుండెను. అస్ఫుటములైన యక్షరములతోఁ గూడినయీ కావ్యమును జాగ్రత్తతోఁ బరిశీలించి పరిష్కరించి ముద్రణమున కిచ్చితిని. తెలంగాణములో నొకశతాబ్దికిఁ బూర్వ మవతరించిన యీ యుత్కృష్ట కావ్యమును బ్రకటింపఁ జేసి శ్రీరామకృష్ణారెడ్డిగారు తమపూర్వుల కీర్తిని దేశగౌరవమును బ్రకటించిన ధన్యజీవులు. ఆంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులు.

చ॥ కవికులతల్లజుండు తెలంగాణము నేలిన రామచంద్రభూ
ధవుఁ డసమానమోక్షఫలదం బగు కావ్యపుపంట నిచ్చె; ద
త్ప్రవిమలభాగధేయము నపారముగా నిఖిలాంధ్రలోక స
త్కవులకు బంచినట్టిసముదారునిపున్నెము నెన్న శక్యమే?

—కప్పగంతుల లక్ష్మణశాస్త్రి.

ఓమ్

ప్రథమాఽశ్వాసము

ఇష్టదేవతాస్తుతి.

శా॥ శ్రీమద్భూమితనూభవాకుచలసత్సిందూరపంకాంకితో
ద్దామస్ఫీతభుజాంతరుండు, రవిసంతానాబ్ధిరాకాసుధా
ధాముఁ, డుజ్జ్వలసుందరుండు, సతభక్తవ్రాతమంగారుఁ, డా
రామక్ష్మాఽధిపుఁ డస్మదీప్సితములన్ రంజిల్లఁగా నీవుతన్. ౧.

చ॥ తనకు విభుండు రామవసుధాధవుఁ డౌట నిజం బటంచు నా
యనఘునిదోఃప్రతాపము దిగంతములన్ వెలయించుఁగోర్కెచేఁ
గనకమహీధ్రచాపఘనకార్ముకభంగ మొనర్పఁ జాలురా
ట్తనయ వరింతు నం చనినధారుణికన్యక మమ్ముఁ బ్రోవుతన్. ౨.

ఉ॥ అన్న దశాఽస్యుఁ గూల్చుటకునై జనకాఽజ్ఞ నెపంబుఁ జేసి య
త్యున్నతిఁ గాన కేగునపు డుజ్జ్వలపాదుక లాశ్రయించి తా
మన్ననతో సపర్యలు సమంజసవృత్తిని జేయుచున్న శాం
తు న్నతభక్తరక్షణరతున్ భరతు న్నిరతంబుఁ గొల్చెదన్. ౩.

శా॥ శ్రీరామాఽనుజమండలాంచితకరశ్రీశాలిఁ, గీర్తిచ్ఛటా
స్ఫారోదంచితలక్షణున్, దరణివంశహ్రాదినీరాట్ఛశిన్,
శ్రీరామాఽనుజమండలాఽశ్రియలసచ్ఛృంగారగాత్రోజ్జ్వలున్,
శ్రీరామానుజుఁ డైనలక్ష్మణుని నే సేవింతు నశ్రాంతమున్. ౪.

మ॥ లవణోదగ్రమహోగ్రవిగ్రహనిరమ్లానాటవీవిస్ఫుర
ద్దవవైశ్వానరసన్నిభుండు, నతసంతానైకసంతానభూ
భవసంకాశుఁడు, రామచంద్రపదసద్భక్తిప్రమోదాంతరం
గవిలాసుం డగులక్ష్మణావరజు సుజ్ఞానాంబుధిన్ గొల్చెదన్. ౫.

సీ॥ కనుఱెప్ప వేసినంతనె కంధి లంఘించి,
నిన్ను గాంచి సువార్త విన్నవించె;
ఘనబలౌద్ధత్యసంకలితుఁ డౌసుగ్రీవు
తోడ సఖ్యము నొనఁగూడఁ జేసెఁ;
పాకాభియాతిజిద్భీకరశక్తిపీ
డితుఁ డైనతమ్ముని బ్రతుకఁ జేసె,
సాంపరాయోదగ్రశర్వరీచరకోటిఁ
బెనుముష్టికోటులఁ బీఁచ మణఁచె;

తే॥గీ॥ ననుచు శ్రీరామభూమీంద్రుఁ డవనిజాత
తోడఁ జెప్పఁగ వినుచు సంతోషి యైన
యమితమతిమంతు, ఘనశాంతు, నతికృతాంతు,
నమలగుణవంతు, హనుమంతు నభినుతింతు. ౬.

కం॥ సుగ్రీవుఁడు, దళితారిచ
మూగ్రీవుఁడు, రావణాదిమూర్ధాచ్ఛకృద్ధ్వా
సగ్రీవుఁడు, శ్రీరామై
కగ్రీవుఁడు మమ్ముఁ బ్రోచుఁ గారుణ్యమునన్. ౭.

కం॥ భీషణవైరిచమూవి
ద్వేషణు, హితబంధుమిత్రబృందావన సం

తోషణుఁ, ద్రయ్యంతార్థా
న్వేషణు గుణకలితహృద్విభీషణుఁ గొలుతున్. ౮.

మ॥ దురితోదగ్రనిశాటకోటితుషనిర్ధూత్యుగ్రజంఝానిల
ద్వరశౌర్యోన్నతశౌర్యధుర్యుఁడు, లసద్వాలాగ్రవిక్షేపదు
ర్భరపాతోడుచయుండు, రామపదసద్భక్తిప్రమోదుండు, నౌ
హరివాహిన్యధిరాజు నంగదుని నే నాసక్తితోఁ గొల్చెదన్. ౯.

మ॥ ఘనసంఛన్నకుహూనిశోపమలసద్గాత్రుండు, క్ష్వేళాట్టహా
సనిశాటాధిపకామినీనికరభాస్వద్భ్రూణనిర్భేదనుం,
డినవంశార్ణవసోమరామచరణాబ్జేందిందిరప్రాయుఁ, డ
య్యనఘప్రాభవుఁ డచ్ఛభల్లపతి మాకైశ్వర్య మిచ్చున్ గృపన్. ౧౦

మ॥ తనఫాలాక్షిబృహన్మరీచిమహితద్రాఘిష్ఠకీలాలిచే
తను భక్తవ్రజకిల్బిషౌఘమును నిర్దగ్ధంబుఁ గావించి పా
వనులన్ జేసినకీర్తిభూతికలనన్ వర్ష్మంబు వ్యాపించెనో
యన దేహద్యుతి మించుశంకరుఁడు మాకైశ్వర్య మిచ్చున్ గృపన్. ౧౧

సీ॥ ఏమాత హైమాద్రిజామాతసామేన
సామేన లియ్యమై సంతసించె;
నేకాంత విభునిచే నేకాంత మగుమంత్ర
మంత్రార్థసారభూమంబుఁ దెలిసె;
నేతల్లి మహితసాధ్వీతల్లజం బని
సర్వసర్వంసహాస్తవముఁ గాంచె;
నేరామ సుమనోమనోరాము శ్రీరాము
సన్నామ మేప్రొద్దు సన్నుతించె;

తే॥గీ॥ నీదృశ్యామలగుణగేయ, మృడునిజాయ,
మహిత మేచకరుచికాయ, మానసహాయ,
దళితరిపుమాయ, సతకల్పతరునికాయ,
సర్వమంగళ మాకు నైశ్వర్య మొసఁగు. ౧౨.

ఉ॥ ఎన్నఁడు లేనివింత యిది యే మొకొ శౌరికి నాభిపద్మమం
దున్నతిఁ జిన్నిబాలుఁ డొకఁ డుద్భవ మందెను, వీనిఁ జూచినన్
గన్నులపండు వయ్యె నని కాండజవాసిని గారవింపఁగా
సన్నుతి కెక్కుకర్బురపిచండునిఁ గొల్చెద నిష్టసిద్ధికై. ౧౩.

ఉ॥ నేమముతోడఁ గొల్చెద వినిర్మలవిగ్రహ నిర్జితాబ్ధిరు
ట్సామజ, సామజారి, సురసాలకిసాల, విశాలచంద్రికా,
హైమనగేంద్ర, చంద్ర, శర, హార, సరీసృపరాజ, హీర వా
గ్భామను మత్కవిత్వము విభాసుర మొందఁగఁ జేయ నిత్యమున్. ౧౪.

చ॥ జనకభుజద్వయాగ్రములఁ జక్కఁగ నిల్చి తదుత్తమాంగమం
దునఁ గలవాహినీవిమలతోయములన్ దననీడఁ గాంచి నా
యనుజును మీఁదఁ బెట్టుకొనె నప్ప యటంచును దల్లితోడఁ జె
ప్పిన నగి బుజ్జగింపఁగను బ్రేమఁ జెలంగుగణేశుఁ గొల్చెదన్. ౧౫.

గురుస్తుతి.

ఉ॥ శ్రీమహిళేశపాదసరసీరుహభక్తుఁడు శేషయార్యుఁడున్
రామషడక్షరీమనుపరాయణధుర్యునిఁ జేసి మిక్కిలిన్,
బ్రేమఁ గవిత్వమున్ భువినిఁ బెద్దలు మెచ్చ రచింపఁ జేసె న
న్నామహనీయమూర్తికిని నంజలి మోడ్చెద నిష్టసిద్ధికై. ౧౬.

సుకవి స్తుతి.

సీ॥ రాజితాదిమకావ్యరచనావిలాసభా
సురుఁ డైనప్రాచేతసుని నుతించి,
భారతామ్నాదిపౌరాణకల్పనా
సురుచిరుఁ డైనవ్యాసునిఁ దలంచి,
వేదాంతశాస్త్రసంవేది ఘంటాంశసం
జాతు దేశికవర్యు సరసు నెంచి,
లాలితనాటకాలంకారనైపుణ్య
ఘనుఁ డైనకాళిదాసునకు మ్రొక్కి,

తే॥గీ॥ శబ్దశాసన, శ్రీనాథ, శంభుదాస,
సోమ, భాస్కర, తిక్కనసోమయాజి
ముఖ్యసుకవీశసంతానములకు మోద
మొదవ నంజలిఁ గావించి మదిఁ దలంచి, ౧౭.

కుకవి నింద.

కం॥ దుర్దమకవితానిపుణక
పర్దులఁ బొడఁ గాంచి పిదపఁ బరుషరసను తా
దర్దురనిభకుకవుల కల
గర్దప్రియము మదీయకావ్యము చూడన్. ౧౮.

వ. ఇట్లస్మదీయాభీష్టదేవతావందనంబును,బురాతనకవిస్తోత్రంబును, దుష్కవినిరాకరణంబును గావించి యమందానందసందోహకందళిత బంధబంధురం బగునొక్కమహాప్రబంధంబు రచియింపం బూని యేతత్కృతి

కన్యకాలలామంబునకు నర్వపురుషోత్తమాన్వేషణంబుఁ గావించి పోడఁ గానక క్షణోన్మీలితాక్షియుగళుండ నై కూర్కుఁ గని యున్నసమయంబున. ౧౯.

భగవత్సాక్షాత్కారము.

స॥ తనగాత్రధారాళధారాధరముచెంతఁ
దటిదంకురచ్ఛాయతరుణి మెఱయఁ;
దనభుజార్గళకల్పతరువేష్ట్యమాన స
ద్వల్లీవిధంబు కోదండ మమరఁ;
దనయుత్తమాంగమందున నగాగోద్దయ
మహితాబ్జహితుభాతి మౌళి దనరఁ;
దనదివ్యముఖమహోత్పలవైరిఁ జంద్రికాఽఽ
వళిరీతిఁ జిఱునవ్వు గులుకు చుండ,

తే॥గీ॥ మణిగణోజ్జ్వలకేయూరమకరకుండ
లాఽఽదిభూషణభూషితుఁ డైనరాజ
ముఖ్యుఁ డొక్కఁడు వేంచేసి మోద మెసఁగ
నెదుట నిలుచుండి కృపతోడ నిట్టు లనియె. ౨౦

కం॥ స్థిరముగ నలమేల్మంగా
పరిణయము రచించి మాకు భాసురభక్తిన్,
జరణముల సమర్పించిన
నురుతరబహుభాగ్యసుఖము లొదవును నీకున్. ౨౧.

తే॥గీ॥ అనుచు నానతి యిచ్చినయంతలోన
ధనము దొఱకిననిఱుపేదమనుజుకరణి

నలరి సీతాసమేతుఁ డయ్యనఘుఁ డౌటఁ
దెలిసి నుతియింపఁగా నేను దలఁచి యపుడు. ౨౨.

దండకము.

శ్రీమత్సుధాఽంభోధికన్యాఽంశసంజాతసీతాసతీదివ్యచేతస్సరోజాతమిత్రా! మహోద్దండచండోద్యదంహఃకదంబప్రవల్లీలవిత్రా! సుమిత్రాతనూజాఽదిసద్భ్రాతృవాత్సల్యసౌశీల్యనిత్యాభిరామా! రమాకామినీనాథ! తారేయభల్లూకరాడంజనానందనాఽద్యైకకీశాధిరాజన్యసంస్తూయమానప్రతాపోజ్జ్వలదీర్ఘబాహాఽర్గళాత్యంతధామా! హిమాహార్యపుత్రీవరాత్యంతనైర్మల్యజాప్యనామా! హయగ్రీవరక్షశ్చరాధ్యక్షదుర్వారకాఠిన్యశారీరసంహారపాఠీనరాజాత్సవతారా! లసత్క్షీరవారాశిమగ్నస్థిరాధారణోద్ధారధౌరేయఘోల్యాధిరాజావతారా! క్షమాయోషిదక్షీణకక్షాంతచామీకరాక్షాద్భుతాఖర్వగర్వాపహారోన్నతస్తబ్ధరోమావతారా! క్షితివ్యోమపాతాళసంవాసకృచ్చేతసత్రాసదోర్వీరదుర్ధర్షహైరణ్యవక్షఃకవాటచ్ఛిదాఽరంభగంభీరశుంభన్నఖవ్రాతదీప్యన్నృహర్యక్షదివ్యావతారా! స్ఫురత్సర్వదిఙ్మండలాంతైకపూర్ణీకృతభ్రాజితోదారదానాతివిఖ్యాతవైరోచనిద్యోతమానోత్తమాంగానుషంగానురంజన్మణీమంజుమంజీరసంజాత సంరావయోగీంద్ర హృత్పద్మసంశోభిపాదాబ్జకుబ్జావతారా! సదాఽమందబందీకృతోదగ్రపౌలస్త్యసాహస్రబాహూల్లసత్కార్తవీర్యార్జునచ్ఛేదనాత్యంతధారాళధారాసముత్తుంగజృంభత్కుఠారోజ్జ్వలజ్జామదగ్న్యస్వరూపావతారా! సద్వైరావణాఽరోహణాఽద్యష్టదిక్పాలవిద్రావణాక్షుద్రనిర్నిద్రరౌద్రోల్లసద్రావణాకుంఠకంఠాఽవళీలుంఠనోద్దామరామావతారా! నృశంసావతంసాతిహింసారిరంసాప్రశంసాఽంసకంసాఽదిదుర్వంశవంశాటవీదావకీలాకరాళాయమానానుజానూనసాహాయ్యఖేలన్మహోత్తాలతాలాంకముఖ్యావతారా! త్రిపూర్ధామసాధ్వీవ్రతాధ్వప్రవి

ధ్వంసనాజస్రరాద్ధాంతబుద్ధావతారా! కలిప్రేరితాఘౌఘకర్మవ్రజోపేతదుర్మానుషాధీశశుష్కావలీతూలజంఝూసమీరత్కనత్కల్కిభవ్యావతారా! మనస్సంభవానేకకోటీభ్రమానూనలావణ్యసమ్మోహనాకారలోకైకవీరా! మణిస్ఫారకోటీరకేయూరహారా! సువర్ణాద్రిధీరా! బుధాళిందమందార! శ్రీరామచంద్రా! మదీయాపదుర్వీధరవ్రాతదేవేంద్ర! సత్కీర్తిసాంద్రా! నమస్తే; నమస్తే, నమస్తే; నమః. ౨౩.

కం॥ ఆచంద్రార్కస్థాయిగ
నీచంచద్గ్రంథ మెసఁగ నినకులనాథా!
ప్రాచేతసుఁ డొనరించిన
నీచరితముకరణిఁ బ్రోవు నిశ్చలకృపతోన్. ౨౪.

మ॥ అని యీరీతి నుతించినంతనె కృపాయత్తైకచిత్తంబుతో
ఘనగర్జాయితబంధురధ్వనుల నుత్కంఠుండు నై సాదరం
బున నాచంద్రదినేంద్రతారకముగా మోదంబుతో నీకృతిన్
దనరన్ బ్రోచెద నంచుఁ బల్కి యతఁ డంతర్ధానుఁ డై నంతటన్. ౨౫.

వ॥ జాగరూకుండ నై లేచి నిలుచుండి యమందానందబాష్పాంబుధారాసందోహదిగ్ధగాత్రుండ నై మదీయాప్తవిద్వద్బృందంబునను నేతత్స్వప్నప్రభావంబు వివరించిన వార లత్యంతసంతుష్టాంతరంగు లై యిట్లనిరి. ౨౬.

కవివంశావతరణము.

ఉ॥ నీమహనీయపూర్వకృతనిర్మలపుణ్యవిశేష మెట్టిదో?
యే మని చెప్ప వచ్చు జగదీశ్వరుఁ డారఘురాముదర్శనం

బీమహి నీకుఁ గల్గె నిఁక నేమిటఁ దక్కువ? కావ్య మిప్పుడే
ప్రేమ రచింపు శ్రేయము లభించు"న టన్నది భాగ్యమే కదా! ౨౭.

చ॥ వినుము నరేంద్రచంద్ర! మును విక్రమధుర్యులు మీకులంబునన్
ఘనతరకీర్తిసంపదలు గల్గి ధరావలయంబు నేలుచున్
వినయము మీఱ దేవగణవిప్రపదాంబుజభక్తియుక్తులై
యనితరభోగభాగ్యమహిమాఢ్యు లనంగఁ జెలంగి రిద్ధరన్. ౨౮.

తే॥గీ॥ కాన భవదీయసంతతిక్రమము నెల్ల
వినుము వినిపించెదము నీకు విష్ణుమూర్తి
నిండుదుగ్ధాబ్ధిలోనఁ బరుండి నరుల
నొనరఁ గల్పించునిచ్ఛచే నొక్కనాఁడు. ౨౯.

క॥ తనముఖమున భూదేవుల
నను వొందఁగ భుజములందు నచలాధిపులన్
ఘను లగువైశ్యుల నూరుల
నొనరన్ గల్పించి యంబుజోదరుఁ డంతన్. ౩౦.

క॥ నారదముఖసంయమివర
ధీరులకును నంద రానిదివ్యామలప
త్సారసములయందును భా
గీరథి శూద్రుల సృజించి కృప నిట్లనియెన్. ౩౧.

చ॥ అమితదురంతకిల్బిషగణాళి దళింపఁగఁ జాలుసట్టియా
సుమహితజహ్నునందనికి సోదరులైతిరి కాన మీరు నై
గమముఁ బఠింపకున్న సనఘప్రతిభాన్వితు లౌదు రైన మ
ద్విమలపదాబ్జభక్తి మది విస్మృతి నొందక యుండఁగాఁ దగున్. ౩౨.

చ॥ అనుచు వచించినంతనె మహాద్భుతహర్షసముద్రమగ్నులై,
యనఘయశోధురంధరులునైరి తదుజ్జ్వలవంశసంభవుల్
మనునిభకీర్తిమంతు లసమానగుణాఢ్యులు, వారిలోనఁ బెం
పొనరఁగ 'దూము' వంశమున నుద్భవమందెను 'నయ్య' నాఖ్యుఁడున్. 33.

సీ॥ లోచనశ్రవణరాడ్గోచరనైచికీ
దివ్యతేజస్స్ఫూర్తి ధిక్కరించి;
రాజరాజితపాళి రాజహంసావళీ
ప్రథితకాంతిచ్ఛటల్ పరిహసించి,
కాండభృద్గంధర్వకాండ వేదండపాం
డిమరమ్యదీప్తిపోడిమి యడంచి,
హైమభూభృత్సార్వభౌమసౌరద్రుమ
ప్రతిభావిభూతి తిరస్కరించి,

తే॥గీ॥ కాండభాండాంతరము నిండ నిండి వెండి
కొండపై నండ గొని చంద్రమండలంబు
బెండుపడఁ గీర్తి వడసె నుద్దండమహిమ,
రిపుదళనహేతి 'యయ్యప్పరెడ్డి' నృపతి. 3౪.

శా॥ ఆరాజన్యుఁడు ధాత భారతినిఁ గల్యాణంబు నొప్పైఖరిన్
నారీరత్నము 'జానమాంబికను' విన్నాణంబుగాఁ బెండ్లియై,
ధీరోదాత్తగుణోత్తరప్రథితవిస్తీర్ణప్రభావాఢ్యులా
మారాకారకుమారయుగ్మమును సంపన్నుండు గాంచెన్ దగన్. 3౫.

కం॥ ఆయిద్దఱిలో 'వెంకట
రాయుఁడు' జ్యేష్ఠుం డతండు రాడ్వినుతుండై,

శ్రేయోఽభివృద్ధిఁ గాంచెను;
నాయనయనుజుండు 'బచ్చ'నాఽఖ్యుం డలరున్. 3౬.

సీ॥ కువలయాధిపుఁ డౌటఁ గువలయాధిపుల ను
ద్దామయశోధురంధరత మించె,
గోపాలవరుఁ డౌట గోపాలవరులను
వరబుధావనసైభవమున మించె;
భూమిభృద్ఘనుఁ డౌట భూమిభృద్ఘనులను
హరిభక్తిపటుధైర్యగరిమఁ మించె;
ధారుణీశ్వరుఁ డౌట ధారుణీశ్వరులను
క్షమ సర్వమంగళాఽఽసక్తి మించె;

తే॥గీ॥ ననుచుఁ బార్థివనివహంబు వినుతి సేయ
భూమిఁ బాలించుచును మహాభోగ మందె,
రాజమాత్రుండె యారాజరాజహేళి
భవ్యగుణపాళి బచ్చభూపాలమౌళి. 32.

శా॥ పంచేషుప్రతిమానరూపుఁ డగునాబచ్చాచలాఽధీశుఁడున్,
నాంచారమ్మను బెండ్లి యాడి విలసన్నాగారిశౌర్యోద్ధతో
దంచద్ధైర్యగవిక్రమప్రకటవిఖ్యాతప్రభావాఽఢ్యులన్
గాంచెన్ గాంచనశైలధీరు లగుప్రజ్ఞావంతులన్ ముగ్గురన్. 3౮.

తే॥గీ॥ వారియందును 'పెదరామ' ధారుణీశుఁ
"డరిధరాఽధీశవేదండవరచయాగ్ర
హరి" య టంచును బార్థివు లభినుతింప,
వసుధఁ బాలించెఁ బురుహూతవైభవమున. 3౯.

ఉ॥ కూరిమి ముగ్గురందుఁ గడగొట్టు,ధరాసతిపుస్తెబొట్టు, బల్
ధీరతఁ బైఁడిగట్టు,మహీ ధీరులపాలిటివేల్పుచెట్టు, శృం
గారమునన్ రతీశుతలకట్టు,మదోద్ధతశత్రుపాళికిన్
దీఱనికుత్తుకుట్టు,రవితేజుఁడు 'సింగ'నృపేంద్రుఁ డొప్పెఁగన్. ౪౦.

కం॥ మూర్తిత్రితయమునందును
నార్తత్రాణుండు నైనహరిపోలిక స
త్కీర్తిధురంధరుఁ డరిసమ
వర్తియు నగు 'చిన్నరామ' పార్థివుఁ డెసఁగున్. ౪౧.

మ॥ కదనక్షోణిని శత్రుసేనల బలాత్కారంబునన్ మూర్ధముల్
చదియన్ మోది నృపాగ్రణుల్ పొగడఁగా క్ష్మాదేవి కాహారమున్
ముద మొందంగ నొసర్చి రాజ్యము మహాపూజ్యంబుగా నేలె నె
మ్మదిలో నించుక శంక లేక నృపసన్మాన్యుండు విఖ్యాతిగన్. ౪౨.

సీ॥ ద్విజవరచక్రనీడజపంక్తిమిత్రుండు,
విద్వచ్చకోరాళిసద్విభుండు,
హితనీలకంఠసంహతిమేఘబృందంబు,
దీనబుధవ్రాతదేవసురభి,
మార్గణపికజాలమహితవసంతంబు,
శరణాగతకురంగశాద్వలంబు,
విలసదాశ్రితకీరఫలయుక్తవనపాళి,
సామంతనిర్జరసమితివజ్రి,

తే॥గీ॥ యేతదుజ్జ్వలగుణమణిజాతములకు
బరిణె యన మించె ధరణిపోఁ దరణికరణిఁ

గరుణ నిండినవరుణునిశరణ మనఁగఁ
జిన్నరామావనీపాలశేఖరుండు. ౪౩.

తే॥గీ॥ 'నెదిరె' వంశాబ్ధిపరిపూర్ణవిధుఁ డనంగ
నంగభవభంగసేవానుసంగతుండు
నైనహనుమంతరెడ్డిభార్యావతంస
'పాపమాంబకు' 'సంజమ్మ' ప్రభవ మందె. ౪౪.

ఉ॥ ఆమెను బెండ్లి యాడె విబుధాధిపజాలము మేలుమే లనన్
'దూము' కులోజ్జ్వలప్రథితదుగ్ధరుషధ్వజపూర్ణరుక్సుధా
ధాముఁడు చిన్నరామవసుధావరుఁ డర్మిలిఁ బద్మసూతి వా
గ్భామను బెండ్లి యాడుగతి భాసురలీల సుకీర్తిధుర్యుఁ డై ౪౫.

సీ॥ సకలజనంబుల నొకరీతిఁ జూచిన
జలజవాసిని కొంత సాటి వచ్చు;
మగనిశరీరంబు సగము సేయక యున్న
సర్వమంగళ కొంత సమము వచ్చు;
బహుభాషిణి యటన్న ప్రఖ్యాతి లేకున్న
భారతీసతి కొంత సాటి వచ్చు;
బహునాళ్లు భవుఁ బాసి నహుషునిపురి నుండ
కున్నఁ బౌలోమి నీఁ డెన్న వచ్చు

తే॥గీ॥ సర్వసమురాలు, పతిమహోత్సాహవిహిత,
మితముగా మాట లాడును, బతినిఁ బాసి
యుండఁ జాలదు క్షణ మైన నురుగుణావ
లంబ యీ 'సంజమాంబ' తుల్యులు గలారె. ౪౬.

శా॥ ఆతస్వాంగిమతల్లియందుఁ దొలిచూ లబ్జంబునన్ విస్ఫుర
చ్చేతస్సంభవమాత పుట్టినగతిన్ జెల్వొంద 'రామమ్మ' వి
ఖ్యాతిన్ సంభవ మందె;నా మెవెనుకన్ గంజారిభృత్సత్కృపా.
జాతుం డయ్యెను 'రామ,భూరమణుఁ డంచత్కీర్తివిఖ్యాతుఁ డై. ౪౭.

సీ॥ "తిరుమల,శ్రీరంగ"దివ్యయాత్రలుఁ జేసెఁ;
దరుతటాకాదిసంతతు లొనర్చె;
నాళువారాదుల నలరి ప్రతిష్ఠించె;
నిరతాన్నదానంబుఁ బరఁగఁ జేసె;
నగ్రజన్ముల 'కగ్రహారంబు' లిప్పించెఁ;
బతిభక్తిచే మహాప్రబల యయ్యెఁ;
ద్విజకోటిచేత సద్యాజనముల్ సేయించె;
హరిపదాంబుజభక్తి నిరతి మించెఁ;

తే॥గీ॥ బోఁగ నత్తింటికిని దాను బుట్టినింటి
కమితసత్కీర్తి ఘటియించె నర్థిలోక
కోటిమందారతరువనవాటి, యైన
భవ్యగుణవల్లి 'రామమాంబా'మతల్లి. ౪౮.

సీ॥ తార్క్ష్యకేతనపదోత్తమపద్మములభక్తి
యుంచినాఁ; డఘలతల్ ద్రెంచినాఁడు;
"తిరుమల,శ్రీరంగ"దివ్యదేశములు సే
వించినాఁ;డురుకీర్తిఁ బెంచినాఁడు;
హితసార్వభౌమసంతతిచేత మన్ననల్
గాంచినాఁ;డహితులఁ ద్రుంచినాఁడు;

ధరణీసురులపాలిసురమహీరుహ మనన్
మించినాఁ;డుర్విఁ బాలించినాఁడు;

తే॥గీ॥ మంచిరూపునఁ బంచేషు నోంచినాఁడు;
పంచమస్వరమున గాన మంచితముగ
విష్ణుసన్నిధిఁ బాడి మెప్పించినాఁడు;
ఎంచఁ దర మౌనె!'రామ'భూమీశుమహిమ. ౪౯.

సీ॥ కర్పూరదానసంకలితుఁ డాతండును;
గర్బురదానసంకలితుఁ డితఁడు;
రాజశేఖరనుతప్రథితుఁ డాతండును;
రాజశేఖరనుతప్రథితుఁ డితఁడు;
శివధర్మవర్ధనశీలుఁ డాతండును;
శివధర్మవర్ధనశీలుఁ డితఁడు;
సలలితలక్షణసహితుఁ డాతండును,
సలలితలక్షణసహితుఁ డితఁడు,

తే॥గీ॥ భేద మింతైనఁ గలదె?యీపృథ్వి నెన్న
సరసగుణములచే సదృశతయె కాక
దాశరథి యైన 'శ్రీరామ' ధరణిపతికి
రసికుఁ డైనట్టియీ'తూము''రామ'మణికి. ౫౦.

కం॥ వా రిద్దరి కనుజుఁడ నై
ధారుణిసుతవిభునికృప నుదయ మై విద్యా
ద్వారముచే నుతిఁ గంటివి
సారగుణోదార! 'రామచంద్ర'నరేంద్రా! ౫౧.

ఉ॥ రాముని కర్పితంబుగ విరాజితదివ్యధునీతరంగవి
భ్రామణభావుకోచ్ఛ్రయవిభాసురవాక్కుసుమప్రబంధ మన్
దామముఁ గూర్చి భక్తిపరతంత్రమనీషుఁడ వై యొసంగుమీ
యామహితాత్ముఁ డిచ్చును మహాద్భుతసంపద లిష్టసిద్ధి గాన్. ౫౨.

వ॥ అనిన నిటలతటఘటితాంజలిపుటుండ నై యి ట్లంటి. ౫౩.

ఉ॥ చిల్కకుఁ దానె మాటజిగి జిల్కఁగ నేర్పిన ముద్దుముద్దులుల్
గుల్కఁగఁ జిల్క వల్కిన నగున్, విబుధోక్తిలసత్సుధాకణం
బొల్కఁగ నారగించి ముద మొప్పఁగఁ గావ్యము నేను నట్టులే
పల్కెద గారవించుఁడీ యపారకృపన్ నను విద్వదగ్రణుల్! ౫౪.

కం॥ అనినన్ విని మీవంశజు
లనయం బీరీతి సాత్వికామలమతులే
కనుకన్ నీ వావిధమున
వినయము గలవాఁడ వనఘ! విరచించు కృతిన్. ౫౫.

వ॥ అని యాన తిచ్చువిద్వద్భాసురవారితవాక్సుధాధారాపూర
పూరితపారావారోత్తుంగరంగద్గంభీరాభంగతరంగజాల విశాలడోలికల
నుయ్యెల లూగి మహానందకందళితాంతరంగుండ నై వారలకు బహు
వారంబు సాష్టాంగనమస్కారంబు లాచరించి తదనుమతిప్రకారంబున,
౫౬.

కృతిసహాయకస్మృతి.

కం॥ భృంగజ్యాంచితయూపా-
భంగురపాండిత్యకావ్యభాసురగంగా

భంగస్ఫుర"దుకూల శ్రీ
రంగాఽర్య"సహాయమునను రాజితమతి నై ౬౭

కృతిపతి స్తుతి.

సీ॥ శ్రీధరాకన్యకాచిత్తమానసహంస!
హంసకులాబ్ధితారాఽధిరాజ!
రాజరాజవిమానరాజాంతరవిహార!
హారకిరీటకేయూరభరణ!
రణధైర్యధౌరేయచణదైత్యసంహార!
హారాఽయితాహిస్తుతాబ్జపాద!
పాదపసప్తకభేదసదోస్సార!
సారంగదనుజవిశసనధీర!

తే॥ గీ॥ ధీరజనచిత్తసారసోదారసూర!
సూరనందనముఖకపిస్తోత్రమహిత!
హితనృపవారితసంతతాఽవృతనికేత!
కేతనోజ్జ్వలసాకేతజాత! రామ! ౬౮

సీ॥ కనదనర్ఘానంతకల్యాణగుణధామ!
రఘుకులాంభోనిధిరమ్యసోమ!
శరనిధీషుధిసతీసన్నుతప్రియనామ!
శతకోటిజలజాఽప్తసదృశధామ!
చటులవిభావరీచరవాహినీభీమ!
పటుశౌర్యనిర్జితపరశురామ!
పృథుతరప్రావృట్కృపీటధరశ్యామ!
నతజనవారితదుష్కృతవిరామ!

తే॥ గీ॥ యమితసౌందర్యవిజితసహస్రకామ!
మానినీకృతపాషాణమానిభామ!
భవ్యసాకేతపురవరదివ్యధామ!
రావణోదగ్రగోత్రసుత్రామ! రామ! ౫౯

షష్ఠ్యంతములు.

కం॥ ఏతాదృశగుణఖనికిని,
వాతాశనచక్రిరాజవరతల్పునకున్,
సీతాఽఽతతచేతఃకం-
జాతామలరామనామషట్చరణునకున్, ౬౦

కం॥ పాటచ్చరఖేటకరిపు
పాటనభుజశౌర్యధుర్యపార్థివపతికిన్,
హాటకమయశాటికిని, ని
శాఽటజటాజూటసన్నుతామలధనికిన్, ౬౧

కం॥ దర్వీకరగరగర్వోద్ధతి
సర్వాపణశౌర్యధుర్యనిపుణౌర్వునకున్,
ఔర్వాంబకగీర్వల్లభ
పూర్వామరవైరిరాజపూజితనిధికిన్, ౬౨

కం॥ భర్గేష్వాసధ్వంసా
నర్గళబాహార్గళునకు, నరఖాదనరా
డ్వర్గామితదుర్దమతర
దుర్గర్వనిరాసశౌర్యదోస్సారునకున్, ౬౩

కం॥ రామునకున్, శతరవినిభ
ధామునకున్, నీలనీరదశ్యామునకున్,
సోమస్తుతనామునకున్,
హేమాంబరకలితదేహనృపసోమునకున్, ౯౪

కథా ప్రారంభము.

వ॥ అంకితంబుగా నాయొనర్పం బూనిన 'యలమేలుమంగాపరిణయం' బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. ౯౫

తే॥గీ॥ శౌనకాదితాపసలోకసార్వభౌమ
రాజి యొకనాఁడు నైమిశారణ్యమునను,
సత్రయాగంబు సలుపుచుఁ బత్రిరథుని
కథలు విను వేడ్క సూతుమొగంబు సూచి, ౯౬

కం॥ సూతా! మేధాజితభవ
సూతా! హరిపాదభక్తిసురుచిరచిత్తో
పేతా! పటుకిల్బిషచయ
జేతా! భగవత్కథావిశేషసమేతా!, ౯౭

మ॥ మును నీ వబ్జసుదర్శనాంచితకరాంభోజాతుచారిత్రముల్
వినిపింపన్ విని సంతసించితిమి; యీవిశ్వంభరామధ్యమం
బున నేతత్కలియందు రాజవరులన్ బుణ్యాత్ము లెవ్వారలో?
వినఁగా వేడుక యయ్యె; వారిచరితల్ విన్పింపు విఖ్యాతిగన్. ౯౮

మ॥ అనుచున్ వేఁడిన, రోమహర్షణి మహోత్సాహాంతరంగుండు నై
వినతాజధ్వజుపాదపద్మములకున్ వేమాఱు స్వాంతంబునం

దు నమస్కారము లాచరించి మునిసందోహంబులన్ జూచి తా
వినయం బొప్పఁగ వారి కిట్టు లనియెన్ విభ్రాజితప్రోద్ధీమన్. ౧౯

నారదుండు కైలాసంబున కేగుట

ఉ॥ రాజితరాజమౌళిసురరాజముఖామరులున్ నుతింప వి
భ్రాజితకాద్రవేయచయరాడ్వలయాంగదహారయుక్తుఁ డై
రాజతశైలమందు నగరాజసుతార్ధశరీరుఁ డై పరి
వ్రాజకలోక మెల్లఁ గొలువన్ గొలు వై యట నుండునత్తఱిన్. ౨౦.

సీ॥ తర్జనీనిర్ఘాతతంత్రీవితానసం
జాతనారాయణశబ్ద మెసఁగ,
సకలాపగాపుణ్యజలపూర్ణసౌవర్ణ
నవరత్నయుతకమండలువు సెలఁగ,
దేహావదాతదీధితిచంద్రికావళి
విస్తృతధ్వాంతంబు విరియఁ జేయ,
సలలితకాషాయశాటీస్ఫురత్కాంతి
మిహిరరత్నమునకు మెఱుఁ గొసంగ,

తే॥గీ॥ వీణ వాయింపుచును మహావేగమునను
గగనమునునుండి వేంచేసె గరళకంఠు
కొలువుకూటంబునకు మునుల్ గొలుచు చుండ
నారదుండు రుగ్జితశరన్నారదుండు ౨౧.

కం॥ వచ్చినసమయమిఁ గనుఁగొని
మచ్చికతో శంకరుండు మంజులఫణితిన్,

వచ్చితి వెచ్చటనుండియొ
చెచ్చెర నది దెల్పు మయ్య!చిత్తం బలరన్, ౨౨.

మ॥ అనినన్,నారదుఁ డబ్జమాళికిని సాష్టాంగప్రణామంబు లిం
పెనయన్ జేసిన గారవించి,మఱి నీ విన్నాళ్లు లెం దుండితో?
వనజాతాసన కేశవుల్ మఱియుఁ దత్పుత్త్రుల్ సుఖం బుండిరే?
వినిపింపం దగు విష్టపంబుల మఱేవింతల్ గనుంగొంటివో? ౨౩.

నారదుండు పరమేశ్వరుని స్తుతించుట

వ॥ అనిన నారదుండు, ౨౪.

కం॥ శంబరధరధర!శుంభ
చ్ఛంబరధరకరసరోజ!శశ్వత్ఖధునీ
శంబరధర!గళరుగ్జిత
శంబరధర!దృక్కృచిహతశంబరమథనా! ౨౫.

కం॥ బుధభీప్రదత్రిపురాసుర
మథనోత్సవసమయశౌర్యమండితవిలస
ద్విధిశరధిశరధిశయసా
రథిశరధిని శాతబాణరథకృతవసుధా! ౨౬.

సీ॥ అలికదృగ్భవలసద్ధవ్యవాహనవిద
గ్ధాంబుజాతాస్త్రి!జోహారు నీకు;
కమలరుడ్విట్స్ఫురద్రమణీయభవ్యకో
టీరసంకలిత!జోహారు నీకు;
పవనభుక్పరివృఢప్రత్యగ్రిలావణ్య
హారకేయూర!జోహారు నీకు;

హిమకుభృద్వృతత్రిభిత్సుమహితకన్యామ
హాసతీభర్త!జోహారు నీకు;
తే॥గీ॥ సింధురాణ్మేఖలాఽహార్య శేఖరాఽగ
మాబ్జభవసాగరానంత హైమచేల
రథసఃముత్తుంగకోదండరథ్యనిచయ
సారథీషుధిజ్యేషు!జోహారు నీకు. ౨౬.

చ॥ హర!ధరరాజచాపధర! హైమధరాధరరాజనందనీ
వర!పరవీరవారహర!వారణదైత్యనివారవీరశం
బర!కరశంబరోద్భవవిభాసుర!శంబరలోచనేట్ప్రియం
కర!శరభిన్నపూస్త్రితయకర్బుర!శంకర!నిన్ను గొల్చెదన్. ౨౭.

తే॥గీ॥ అనుచు నుతియించి యిటులు న న్నడుగ నేల?
కమలభవ కేశవులు నీవె కావె? దేవ!
దేవదేవేశ!శంకర!దివ్యమూర్తి!
శివ!మహాదేవ!నే నేమి చెప్పఁ గలను? ౨౮.

ఉ॥ ఐన మహానుభావ!విను మబ్జభవాండము నెల్ల నీకృపన్
నేను జరించి దైత్యహారు నీరజనాభు రమేశుఁ గేశవున్
దీనశరణ్యు నిత్యు ఘన తేజునిఁ జూడ వికుంఠధామమున్
గానము సేయుచున్ జనితిఁ గాని యతం డట లేఁడు శంకరా! ౨౯.

కం॥ ఇచ్చట లేఁ డచ్యుతుఁ డని
యచ్చట నే జనుల నడుగ నంతట వా "రా
ముచ్చట యేమో!హరి తా
నెచ్చటి కేగెనొ!యెఱుంగ మే" మని రీశా! ౩౦.

సీ॥ గరుడవిష్వక్సేనకాద్రవేయాధిరా
జన్యప్రముఖభక్తజనము లెల్ల,
భార్గవీసహితుఁడై భగవంతుఁ డెచటికో
మనలను వంచించి చనె నిదేమొ!
"యెన్నిభంగుల మిమ్ము నెడఁ బాయ"ననువాఁడు
నేఁ డేలకో విడ నాడి పోయె!,
స్వామికార్యంబున నేమైన నేరంబు
గావించితిమొ! యేమికారణంబొ!,

తే॥గీ॥ లేక గజరాజువలెనె భూలోకమందు
భక్తు లెవ రైన విష్ణు నాసక్తితోడఁ
బ్రేమ రక్షింప రమ్మని పిలువఁ దడవె
పోయెఁ గాఁబోలు నని వారు పోయి రభవ! ౮౧.

వ॥ కావున వైకుంఠంబున దానవాకుంఠకంఠలుంఠనావారశ్లాఘ్యసైర్యశౌర్య
ధుర్యుం డగు శ్రీమన్నారాయణుండు లేఁడు గావున జంఝామరుచ్చలితదీ
పకళికవోలె మదీయస్వాంతంబు చలియించుచున్నయది; తద్వృత్తాంతం
బరయుటకై భవత్సన్నిధానంబున కేతెంచితి నని నారదుండు మఱియు ని
ట్లనియె. ౮౨.

కం॥ "భువి హరిరూపము శివుఁడున్
శివరూపము హరియు నౌట సిద్ధం" బనుచున్,
వివరింపదె! శ్రుతిమాతయు
భవ! భేదము మీకుఁ గలదె! పరికింపంగన్. ౮౩.

కం॥ శంకర!నతరాక్షసుర
శంకర!సమదోగ్రసామజనిశాటవినా
శంకర! తెల్పవె!మాకుఁ
శంకరహితముగను మావశంకర!దయతోఁ. ౮౫

తే॥గీ॥ అనుచు వేఁడినసురవరానివినుతి మెచ్చి
పరమశివుఁ డనె హరిమాయ లరయ వశమె.
యైన వివరింతుఁ దెలిసినయంత నీకు
సావధానుండ వై విను సంయమీంద్ర! ౮౬

పుర వర్ణనము.

ఉ॥ మానవతీపురంబు విధుమండలచుంబితగోపురంబు,శ్రీ
మానవతీలలామ కసమానము నై తగుకాపురంబు,ప్రా
మానినిపాదపద్మవలమానవిభాసురనూపురం బనన్
మానవనాథపుంగవసమన్వితమై చెలు వొందు ధాత్రిలోన్ ౮౭

సీ॥ రమ్యచిరత్నసద్రత్నచిత్రకృతో
త్తాలసాలోత్కీర్ణతారకంబు,
చంద్రశాలానటచ్చంద్రాననాగాన
వివశితగంధర్వయువతిచయము,
సౌధోపరిస్ఫురచ్ఛాతకుంభోదగ్ర
కుంభశుంభితరవిజృంభితంబు,
సద్ధ్వజాగ్రనిబద్ధశాటికోద్భవవాత
శమితామరీరతిశ్రాంతిభరము,

తే॥గీ॥ నవనిధానాఽస్పదోజ్జ్వలభవన మగుచు
ధనదువీటికి సమ మని యనఁగ వచ్చుఁ
బృథులవైభవవిహసితభిదురపాణి
దివ్యనగరంబు మానవతీపురంబు. ౫౭.

తే॥గీ॥ స్వర్ణకలధౌతమయచిత్రవర్ణభిత్తి
చయముతో నొప్పునప్పురిసౌధరాజి
హేమభూధరరజతనగేంద్రయుగము
పురముఁ గన వచ్చి నిల్చినకరణిఁ దనరు. ౫౮.

అగడ్త

కం॥ అప్పురిపరిఖాఽగాధతఁ
జెప్పిన బలిచక్రివర్తి చెప్పఁగ వచ్చున్
దప్పిన గప్పిన శేషుఁడొ
చెప్పఁగ వలెఁ గాని యొరులు చెప్పఁగఁ గలరే! ౫౯.

విప్రులు

కం॥ వేధోగ్రాద్వైధితన
న్మేధాపాథోధు లచటిమేదినిదేవుల్,
సాధారణు లని ధారుణి
సాధూత్తమ! వారి సనఁగ శక్తులు గలరే? ౬౦.

రాజులు

(రాజ, సూర్య, చంద్ర, హంసలకు శ్లేషము)

సీ॥ కమలాకరాఽనందకరమహోన్నతవైభ
వాంచితసంపద నతిశయించి,

భాసురానంతసత్పదవీవిహారవై
చక్షణ్యామహిమచే సంతసించి,
సలలితద్విజచక్రసన్మానితప్రభూ
తాస్తోకవిఖ్యాతి నలరు చుండి,
కీర్తిసంతానసంవర్తనభోగవి
స్ఫురణప్రభాభూతిఁ బొల్పు మీఱి,

తే॥గీ॥ రాజహంససమానవిరాజమాన
రాజహంసగణంబు తద్రమ్యనగర
రాజమార్గంబులన్ వలరాజు లనఁగ
సంచరించుచు నుందురు సరభసమున. ౯౧.

వైశ్యులు

కం॥ దక్షత నరయక యాదిమ
భిక్షునికడ ధనము దాచఁ బెట్టుచు నతనిన్
రక్షింపు మనుచుఁ గొల్చెడు
యక్షేశునిభాగ్య మెంత! యందురు వైశ్యుల్. ౯౨.

శూద్రులు

కం॥ హాలవిద్యాకౌశలదృఢ
బలభద్రవినిర్జితైకబలభద్రులు శ్రీ
లలనామణివరభక్తిన్
జెలఁగుదు రప్పీట శూద్రశేఖరు లెలమిన్. ౯3.

రథములు

కం॥ తుంగధ్వజశాఖాపట
రంగత్పత్రములు గల్గి రథసంచయముల్
జంగమహరిచందనముల
భంగినిఁ దనరారుఁ బురి నభంగురమహిమన్. ౯౪.

గజములు.

మ॥ స్ఫురదుత్తుంగచరన్మహీధ్రనికరంబున్ బోలునున్మత్తభీ
కరశుండాలసమూహ మప్పురమునన్ గన్పట్టు, వర్షాగమో
త్కరధారాధరబంధురధ్వనుల నుద్ఘాటించునిస్తంద్రని
ష్ఠురఘీంకారములన్ నృపారిహృదయక్షోభంబుఁ గావింపుచున్. ౯౫.

హయములు.

క॥ ఆజానేయము లరుణుని
వాజిసమూహముల, గంధవహుఁ దెక్కుడుబల్
తేజీల నపహసించు; వి
రాజితరంహమున నప్పురవతంసమునన్. ౯౬.

వీరభటులు

కం॥ భటులున్ రిపుకోటికి యమ
భటులున్ మహనీయశౌర్యబాహుబలమహో
నటులున్ జటులాస్త్రోత్కా
ర్భటులున్ నిజరాజకార్యపటు లుద్భటులున్. ౯౭

పుష్పలావికలు.

సీ॥ అండజయాన! నీదండఁ గోరితి నన;
తగినంతవెల యిచ్చి దండఁ గొనుము?
బటువు లౌయీపూలబంతు లెంతటి వన్న;
వలసినఁ గొల లేనివిలువ లివ్వి;
హార మిం పవుఁ, బుష్పహార మెత్తు మటన్న;
నిచ్చ గల్గినఁ బైక మిచ్చి చూడు;
పరువ మెప్పుడు? దీనితెఱఁగుఁల్పు మటన్న,
రాత్రిజామున మహారమ్య మగును,
తే॥ గీ॥ ననుచు నర్మోక్తులను బువ్వు లమ్ముచెలులు
విటమనోభేదిమన్మథోత్కటశరోరు
భారములఁ బూనుమదమత్తభద్రగజము
లనఁగ నలరుదు రవ్వీట నతులగతులఁ. ౯౮

ఆశ్వాసాంతము.

ఉ॥ భాస్కరవంశసాగరశుభచ్ఛవిరాజవిరాజమానస
న్మస్కరిలోకసంచయసుమానసవాసనవాసనైకసో
పస్కరదేవచక్రపరిపాలనధీరనధీరకోక తే
జస్కరకోటిభాస్కరవిశాలసుధావసుధామధుస్వరా! ౯౯

మాలిని॥ జలనిధిమదశోషా! జానకీస్వాంతతోషా!
సలలితశుచిపూషా! సంయమీంద్రైక వేషా!
విలసితనుతభాషా! విచ్యుతాశేషదోషా!
బలరిపుమణిభూషా! భవ్యపర్యంకశేషా! ౧౦౦

ఇది శ్రీమద్రామచంద్రపదారవిందమకరందరసాస్వాదన
'తూము'వంశపయఃపారావారరాకాసుధాకరరామ
క్ష్మాపాలసుపుత్రపవిత్రచరిత్రాక్షీణాంధ్ర
గీర్వాణచణరామచంద్రావనీపాలవిర
చిత శ్రీమదలమేలుమంగా
పరిణయంబనుమహా
ప్రబంధంబు
నందు
ప్రథమాశ్వాసము.

ఓం

ద్వితీయాఽశ్వాసము.

కం॥ శ్రీసీతాహృదయాంబుజ
భాసురభసలోపమానభవ్యశరీరా!
వాసవముఖసురసన్నుత
దాసజనాంభోధిసోమ! దశరథరామా! ౧

తే॥గీ॥ అవధరింపుమ! యాపురి కధిపుఁ డెవ్వఁ
డనుచు వివరించె నారదమునికి భవుఁడు,
తెలియ నది మాకు వివరించు ధీసమేత!
సూత! మేధావిజితవారిజాతజాత! ౨

కం॥ అనుచుఁ శౌనకుఁ డడిగినఁ
గనుఁగొని సూతుండు పారికాంక్షీశ్వరుతోఁ
గనకకుభృత్కోదండుఁడు
వినిపించిన తెఱఁగు మీరు వినుఁ డని పలికెన్. ౩

సీ॥ ఆజానుదీర్ఘబాహాఽర్గళయుగళుండు,
ముఃఖవినిర్జితశరత్పూర్ణవిధుఁడు,
వితతవిస్ఫుటలపచ్ఛతపత్రనేత్రుండు,
రమణీయకుందకోరకరదుండు,
దక్షిణాఽఽవర్తసుందరతరగ్రీవుండు,
హర్యక్షరాజమధ్యస్థలుండు,
సురధునీసైకతస్ఫురదురుజఘనుండు,
కందర్పతూణజంఘాద్వయుండు,

తే॥గీ॥ రాజ, నలరాజ, రతిరాజ, రాజరాజ-
తనయ, సురరాజనందనోత్కరవిరాజ
మానలావణ్యవిహాసనమహితసుంద
రాంగవిభవుండు తూమురామావనిపుఁడు, ౪

సీ॥ రాజితానంతసామ్రాజ్యభోగమువాఁడు,
ప్రద్యుమ్నభవ్యరూపంబువాఁడు,
సతతధర్మప్రౌఢి నతిశయించినవాఁడు,
బహుశాస్త్రనిపుణుఁడై పరఁగువాఁడు,
పరదానకృతనిరంతరచింత గలవాఁడు,
లలితాభిరామాఖ్యఁ జెలఁగువాఁడు,
విలసితాశాజయకలితశౌర్యమువాఁడు,
భద్రసంతానసంపత్తివాఁడు,

తే॥గీ॥ అచ్యుతానర్ఘ్యపదభక్తి నలరువాఁడు,
రమ్యసాకేత మేలుశ్రీరాముపగిది,
దివ్యతర మైన 'మానవతీ'పురంబు
నేలుచును దూమురామభూపాలుఁ డలరు. ౫

కం॥ నీతో డాయనగానము
నీతోడనె సముఁడు వచ్చు నిశ్చయము సుమీ!
నాతోడ నైన సమమే
నీతోడ నబద్ధ మాడ నిర్మలచరితా! ౬

శా॥ ఆరాజాగ్రణి సేయుగానమున నత్యానందచేతస్కులై
తారామార్గమునన్ విమానచరకాంతారత్నముల్ సొక్కి యా

ఔరా! గానము లిట్టు లుండ వలగా! తూకిన్నరీగానముల్
మాఱా! దీనికి నంచు నెంచుదురు పల్మా్ర అంత విభ్రాంతు లై. ౭

తే॥గీ॥ రామభూపాలకుఁడు సేయురాగమహిమ
శంఖనిర్గతవై ణికస్వనము గనుకఁ
జిత్ర మై తోఁచె; ధరణిలో శిఖి,తురంగ, ౮
గజ, పిక, క్రౌంచ, ధే, న్వజాగణము సాక్కె.

సీ॥ కల నైనఁ బరకామినులగోష్ఠిఁ దలఁపఁడు;
గురుభక్తి నిరతంబు మఱవ కుండు;
మఱచియే నసృతంపుమాట నోటికి రాదు;
హితులపైఁ గోప మేయెడను లేదు;
శాత్రవుం డైనను శర ణన్న రక్షించుఁ;
బక్షపాతము లేక ప్రజలఁ బ్రోచుఁ;
బృథ్వీసురులఁ గన్న భృత్యునివలె నుండుఁ;
గరుణ గల్గినవాఁడు;కపటి గాఁడు,

తే॥గీ॥ సకలరాజాధిరాజసంస్తవ్యదివ్య
నిస్తులాస్తోకకీర్తిప్రశస్తుఁ డైన
రామపూభూపాలుసద్గుణరాజివినుతి
సలుప నెవ్వరివశ మయ్య! సంయమీంద్ర! ౯

కం॥ చందురునెద గందఁగ హరి
చందన మాకులపడంగ సౌరద్విపముల్
మందగతి నొందఁ జేసెను
సుందరుఁ డగురామభూపునుబుచిరయశముల్ ౧౦

తే॥గీ॥ భూమిఁగోపల నాపుణ్యపురుషవర్యు
దర్శనంబు ఘటించినధన్యతరుల
పుణ్య మింత తని గణుతించి పొగడ వశమె?
బ్రహ్మకైనను ద్విసహస్రరసనుకైన ౧౧

కం॥ కృష్ణా! యని మాటాడును;
గృష్ణా! యని యెవరి నైనఁ గృపతోఁ బిలుచున్;
గృష్ణా! యని నడుచును; హరి!
కృష్ణా! యను నుమ్మి! మదినిఁ గేవలభక్తిన్ ౧౨

కం॥ 'హరి! హరి!' యనునద్వాక్యము
మఱవఁడు కల నైనఁ గాని మౌనీశ్వర! భూ
వరుమహిమ యెంత తెల్పుదు
హరి! హరి! హరి! యతనిభక్తి హరికే తెలియున్ ౧౩

చ॥ చిన్నతనాన నైన సరసీరుహనాభ! రమేశ! కృష్ణ! యో
పన్నగరాజతల్ప! సురపాలన! శౌరి! ముకుంద! రంగ! యా
పన్నజనార్తిహార! యని పల్కుటయుఁ గీర్తన సేయుఁ గాని తా
నెన్నఁడు నాడఁ బోఁడు సరియీడులపిల్లలతోడ నారదా! ౧౪

చ॥ ప్రతిదిన మివ్విధంబున నృపాలశిఖామణి భక్తియుక్తుఁ డై,
యతికుతుకంబునన్ హరిపదాంబుజముల్ మది నిల్పి రాజ్యమున్
సతిసుతసోదరాదిసుఖసంతతు లెల్ల నిమిత్తమాత్రమే
సతతము సల్పుచుండు మునిచంద్ర! యతండు నరేంద్రమాత్రుఁడై ౧౫

వ॥ మఱియు నివ్విధంబున నారాజహంసోత్తముండు నిజపదారవిందా
మందధ్యానానందపారవశ్యంబున నుండుట గోవిందుండు దెలిసి ప్రహ్లాదాంబరీ

ఫాల్గునశుకశౌనకవ్యాసపరాశరాదిపరమభాగవతశిఖామణులతోడ స
మానుం డైనయుత్తమశ్లోకుం డని యతనికిఁ దనదర్శనం బొసంగి యప్పర
మపవిత్రునిచేత సపర్యలు గైకొన వలయు నని మనంబున విచారించి
యున్నసమయంబున సింధురాజకన్యాలలామంబు నిజనాథుం డగుపురుషో
త్తము నుపలక్షించియి ట్లనియె. ౧౬

కం॥ ఏతత్కలియుగమందున,
భూతలమున సకలజనులు పుణ్యవిహీనుల్,
పాతకు, లఘయుక్తులు నాఁ
జేతను లేరీతి నిన్నుఁ జేరెద? రనఘా! ౧౭

శా॥ స్వామీ! నిన్ను జనావనుం, డని జనుల్ వర్ణింతు రెల్లప్డు; డే
నామాటల్ విని సంతసింపుదుఁ గదా! యశ్రాంత మాత్మేశ్వరా!
నామాటించుక చిత్తగించి భువి నీనామంబు సార్థంబు గాఁ
బ్రేమన్ వారలఁ బ్రోవఁగాఁ దగును గుంభిస్వామిసంరక్షకా! ౧౮

వ॥ అనినన్ బురుషోత్తముం డి ట్లనియె ౧౯

కం॥ బాలిక! బహుకిల్బిషజం
బాలకదంబమున మునుఁగుపాపపుజనులన్.
బాలింపఁ దగునె? విధుశా
బాలిక! యిది తెలియ వలదె? యలఘుమనీషన్ ౨౦

ఉ॥ నా విని పద్మగేహిని జనార్దన! నీ విటు లాడఁ జెల్లునా?
దేవరచిత్త; మీజనులది క్కిఁక నెవ్వరు? మీరు గాక; నా
భావముఁ జూత మం చిటులఁ బల్కెద రింతియె కాని; దీనులన్
బ్రోవక మీకు దీనజనపోషణకీర్తి యిఁ కెట్లు నిల్చెడిన్ ౨౧

చ॥ అనిన మురాంతకుండు "వికచాంబుజనేత్ర! పురాకృతంబు లీ
జనులు భుజింప కూరకయె సత్పద మెవ్విధిఁ జేర వచ్చు; నా
రనిశముఁ జేయు చుండెడుమహాద్భుతపాపము లింక నేరికా
ననుభవ మొందఁగా; భువి ననర్హులు రక్షణపాత్రు లౌదురే?" ౨౨

వ॥ అనిన రమాదేవి యి ట్లనియె ౨౩

తే॥గీ॥ 'పతితపావన' బిరుదాంకవితతకీర్తి
గలుగుమహనీయమూర్తివి కమలనాభ!
పతితజనముల రక్షించి భద్రముగను
గీర్తి దక్కించు ఫణిచక్రవర్తిశయన! ౨౪

వ॥ అనినరమాదేవిపలుకు లాకర్ణించి శ్రీమన్నారాయణుండు భక్తవత్సలుండు గావున నిజభక్తుం డగురామభూపాలునకుఁ దనదర్శనం బొసంగుటకై భూలోకంబున కరుగం దలంచి 'నన్ను బరుషవాక్యంబు లాడెద' వని నెపంబుఁ గల్పించుకొని కోపంబున క్షీరపారావారకన్యకామణి యగు నిందిరాదేవిముఖారవిందం బవలోకించి యి ట్లనియె. ౨౫

కం॥ మగువా! న న్నిటు లాడఁ
దగవా? యిఁక నిందు నుండఁ దగ దని హరి తా
జిగిబంగరుదుప్పటిఁ జ
క్కఁగఁ దాలిచి పాన్పు డిగ్గి కడుకోపముతోన్. ౨౬

మ॥ చనె వైకుంఠముఁ బాసి కేశవుఁడు చంచత్సామజాధీశ్వరా
వనకార్యార్థముఁ బోవునట్టులె, లసద్వాతూలవిభ్రాజితై
కనిరాఘాటమహావిలంబితగతిన్ గంజాక్షి కంజాతగే
హిని నాథా!నను బాసి పోవఁ దగ దం చెంతేనిఁ బ్రార్థించినన్. ౨౭

మ॥ పురిలో నెవ్వరుఁ జూడకుండ హరి సంఫుల్లాబ్జనేత్రుండు వి
స్ఫురదత్యంతదయారసామృతకిరద్వీక్షాకమలాపాంగుఁ డీ
ధరణీభాగమునందుఁ గల్గుజనసంతానంబులన్ బ్రోవఁగాఁ
బరమోత్సాహమనీషుఁడై చనె జగత్త్రాణాతివేగంబునన్. ౨౮

చ॥ చని చని కాంచె ముందట ఘనసారమణీరమణీయకాంతియున్
ఘనతరచంద్రకాంతమణికాంతి, కళిందభవాభ్రగంగ లిం
పెనసి నగాగ్రమందుఁ బ్రవహించెనొ యన్నవిధాన నుండు నం
జనగిరిరాజ మంతటను శౌరిమహాద్భుతమానసాబ్జుఁడై. ౨౯

సీ॥ పటుతరోద్ధతధైర్యభర మెల్ల దిగ నాడి
యాదిభిక్షునిముష్టి నణఁగ కున్న;
గలశపాథోధిలోఁ గవ్వంబువిధమునఁ
జలుమారుఁ దిరుగుచు వడక యున్న;
రాక్షసాధిపుచేత నక్షీణగరిమంబు
వదలక మొదలేమి కదల కున్న,
నొకపాటి విప్రాజ్ఞ నకలంకవిస్ఫుర
ద్బలము దూలుచు నేలఁ బడక యున్న;

తే॥గీ॥ నమరశైలంబు, మందరాహార్యమౌళి,
రజతశైలంబు, వింధ్యాద్రిరాజమున్న,
సాటి యన వచ్చు నంజనాచలముతోడ
ననుచు నికటంబునకు వచ్చె నచ్యుతుండు. ౩౦

తే॥గీ॥ వచ్చి యచ్చటిశృంగారవనముచెంతఁ
గాంచె విస్ఫుటకాంచనకమలషండ

మండితాభంగభంగసత్కాండపూర
భూరిపద్మాకరము దేవపూజ్యుఁ డెదుట. ౩౧

కం॥ ఆసరసీనికటంబున
భాసురసహకార, పనస, పాటల, విలస
త్కేసరకుంజాంతమున సు
ఖాసీనుం డై తలంచె నంబుధితనయన్. ౩౨

సీ॥ కలకంఠనికరసత్కలకంఠ రావముల్
కలకంఠి యొనరించుగాన మేమొ!;
కనకపుష్పప్రసన్నత్యకనకసద్యుతిఁ గాంచి
కనకాంగి మేనిసత్కాంతి యేమొ!;
కాదంబవిస్ఫురత్కాదంబగమనముల్
కాదంబగామినీగమన మేమొ!;
శుకకులాంగనల ప్రాంచచ్ఛుకోక్తు లాలించి
శుకవాణి పలికెడిసూక్తు లేమొ!;

తే॥గీ॥ యంచు నెంచుచు దిక్కు లాలించి కాంచి
కాంచనాంగి య టంచుఁ జా ల్వెంచి యెంచి,
పంచబాణునిపాలు గావించి తంచుఁ
గించిదుస్మితలీలాక్షుఁ డై కేశవుండు. 33

ఉ॥ హా రమ! మద్భుజాంతరవిహారిణి! సుహాసిని మయ్యొ నేమొ నా
నేరమొ? నన్ను నేటికి వసీరమవా లోనగించి తింతని
స్సారమ? దీని కింతటివిచారము? నాయెడఁ గోప మింతవి
స్తారమ? మత్తపఃఫలసుసారమ! వాగ్విశదివ్యకీరమా! ౩౪

కం॥ అని తనచెంతనె యొకశుక
మును గనుఁగొని వినయమునను మ్రొక్కుచు శుకమా!
వనజాలయ యెం దున్నను
జని తోడ్కొని రమ్ము పొమ్ము సదమలకృపతోన్. ౩౫

కం॥ సహకారుల ఫలభంగము
మహిలో నొనరించువాఁడు మఱియొకరికిఁ దా
సహకారం బొనరించునె?
యహహా! నీగుణముఁ దెలియ కంటిని శుకమా! ౩౬

కం॥ యొక మెట్టు సేయ నేటికి?
శుకమా! యొక మోట లేక సూనాస్త్రునిసా
యకబాధ కోర్వఁ జాలక
యకలంకాబ్జాస్యఁ దె మ్మటన్న ందులకే! ౩౭

కం॥ ఇట నుండఁ దగదు మారుని
పటుతరబలచయము గలదు; పర్వతగుహలో
నెట నైన నుందు నని హరి
యటుఁ జని శైలాధిరోహ మారంభించెన్. ౩౮

శా॥ శృంగాభంగపతజ్ఝరీతటనటచ్ఛృంగారగాంగేయరు
గ్రంగత్పత్రవిభాసురాంచలకనత్కాదంబకాదంబినీ
తుంగాగ్రమేడితరావసాధ్వసచలద్రోలంబఝుంకారన
త్సంగీతంబుల నాలకించుచుఁ జనెన్ సోపానమార్గంబునన్. ౩౯

సీ॥ గాత్రోల్లసద్ఘనాఘనదీప్తిఁ గాంచి బ
ర్హిసమూహముల్ పరుఁ గెత్తి యాడఁ;

జరణారుణాక్రాంతసోపానవిధుశిలల్
పద్మరాగాయితప్రభల నెసఁగ,
నకలంకముఖసరోజారాతి నీక్షించి
మునిచకోరాళి సమ్మోద మందఁ,
దతనితంబాఽవృతోత్కటపీతకౌశేయ
కనకాభ మొగ మెల్లఁ గప్పుకొనఁగ,

తే॥గీ॥ గండ, భేరుండ, వేదండ, పుండరీక
కాండసంచారవిలస దాఖండలాతి
చండదోర్దండమండితోద్దండభిదుర
ఖండితోదగ్రసానువుల్ గాంచి చనుచు. ౪౦

సీ॥ భీకరాదభ్రదర్వీకరోజ్జ్వలఫణా
మణిగణదీపికల్ మఱుచోట,
భిల్లసాధ్వీహస్తభల్లనిర్భిన్నమ
స్కరగళన్ముక్తాఽఽళి గల్గుచోటఁ;
జంద్రాఽతపక్రాంతచంద్రోపలస్రవ
జ్ఝరవారితుంపురుల్ దొరఁగుచోట;
మల్లికాతల్లజోత్ఫుల్లసూనవితాన
వరమరందరసంబు గురియుచోటఁ;

తే॥గీ॥ గీరపికశారికోదారవారహారి
భూరిసారంగనికరఝుంకారసార
చారువిస్తారగానముల్ మీఱుచోట;
నొక్కగుహ గాంచె శౌరి మహోన్నతముగ. ౪౧

ఉ॥ ఆమహనీయదివ్యగుహ యంబుజమిత్రశశాంకపావకో
ద్దామమరీచులున్ జొరక దైవశిఖామణివాసమే కదా!
యామహనీయదివ్యగుహ యట్టులె మిత్రశశాంకపావకో
ద్దామమరీచులుఁ జొరక దైవశిఖామణివాసయోగ్యమా, ౪౨

కం॥ ఆఘనతరగిరిగుహాలో
మేఘాంచితదివ్యగాత్రమేచకరుచి, భ
క్తౌఘాఘప్రధ్వంసుఁ, డ
మోఘసువర్ణాంబరుండు ముదమునఁ జొచ్చెన్. ౪౩

వ॥ ఆసమయంబున ౪౪

కం॥ అజముల మేఁపుచు నిద్దరు
వ్రజతిలకులు హరినిఁ జూచి వసుధారమణీ
ధ్వజనీకరుతోఁ దెలుపన్.
నిజశక్తిన్ వారు సనిరి నిజపురమునకున్. ౪౫

కం॥ అని శంభుఁడు సెప్పిన విని
మునివరుఁ డిట్లనియె "దేవ! మురరిపుఁడు రమా
వనితను వైకుంఠంబున
ననిచిన నాదేవి యెంటి నుండెనె? చెపుమా!". ౪౬

వ॥ అనిన శంభుం డిట్లనియె. ౪౭

చ॥ తనపయి లేనిపోని దొసఁగొప్ప ఘటించి ఖగాధిరాజవా
హనుఁడు మహోగ్రకోపమున హా! యెట కేగెనో? యంచు నిందిరా
వనజదళాక్షి దర్పకనవప్రదరాళికిఁ జిక్కి సొక్కుఁగా
ఘననిభవేణివేత్రధరకాంత మొదల్గలచాన లత్తఱిన్. ౪౮

కం॥ అమ్మా! నీ విటు లశ్రులు
గ్రమ్మంగ మా టాడ వేమికారణమో? మా
యమ్మా! నిను బ్రతిమాలెద
మమ్మా! మాతోడఁ దెల్పు మమ్మా! కొమ్మా!. ౯

మ॥ అనుచున్ సూత్రవతీసఖీమణియు నయ్యంభోజసంకాశలో
చననేత్రాంతరనిర్గతాశ్రుకణముల్ సంవ్యానచేలాంచలం
బునఁ బోనొత్తి "యి దేల? నమ్మ! యిటులన్ బూఁబోఁడి! చింతింపఁగాఁ
జను నే? శౌరియు లేఁ; డతండు ననె నేచక్కిన్? దగన్ దెల్పుమా!" ౫౦

వ॥ అనిన రమాదేవి యిట్లనియె. ౫౧

సీ॥ వినరమ్మ! చెలులార! వనజనాభునితోడ
మనవిగా నే నన్నమాట లిప్పుడు,
మనుజు లెల్లరు మందమతులు దుష్కర్ములు
పుణ్యహీనులు నల్పబుద్ధియుతులు,
దురభిమానులు పరదూషణాతత్పరు
లనృతవాదులు కుత్సితాత్ములును,
పరధనాసక్తులు గురుభక్తిరహితులు
ధరణీసురాహితకరులు నైన

తే॥ గీ॥ వీర లేరీతి నీపాదసారసముల
సన్నిధికిఁ జేరఁగా వచ్చు? సరసిజాక్ష!
పతితపావనకీర్తి నీపట్టుఁ గలదు
వంచనము లేక వారి రక్షించు మనఘ!. ౫౨

మ॥ అని నేఁ బల్కఁగ నయ్యంగనలోఁ బారి తాఁ నత్యంతకోపంబునన్
"వనితా! దుర్భరపాపకర్మరత జనవ్రాతంబులన్ బ్రోవ తే"
దని, నన్ "యుష్మదసహ్యపావనయశం బశ్రాంత మొట్లుంచునో!
యనుచున్ హేళనమాట లాడెదవు నీ కర్హంబె"యంచున్ జనెన్. ౫౩

ఉ॥ అప్పటినుండి నామనసునందలి మారట యేమి సెప్ప నో
యప్ప! యి దేమిచిత్రము పికాళిశుకాళిమరాళికూఁత నా
కెప్పటియట్ల పీనులకు నింపు ఘటింపదు; శూలజాలముల్
గప్పిన గుప్పినట్ల యగుఁ; గాలవిపర్యయ! యేమి సేయుదున్. ౫౪

మ॥ సఖియా! శౌరినిఁ బాసి యుంట నిలువన్ శక్యంబు గాదమ్మ! యీ
నిఖిలాశాంతపహారిప్రదేశములఁ దానే యున్నవాఁ; డైన నా
మఖవిద్వేషివిదారిదేవపతిసన్మౌనీంద్రసంఘంబు ల
య్యఖిలాధ్యక్షుఁ గనంగ లేరనిన, నేనా! చూచుటల్ మానినీ!. ౫౫

శా॥ ఆలావణ్యము నాతనూవిలసనం బాసుందరాకార మా
లాలిత్యంబును నామనోజ్ఞతయు నాతాలవ్యప్రభాభాతి యా
హేలాప్రౌఢిమ యాపటూపిభవ మాహృద్యప్రభావంబు నో
బాలారత్నములార! చూడక తరంబా! నిల్వఁగా నిచ్చటన్. ౫౬

తే॥ గీ॥ ఐనఁ జెలులార! ధరణిలో నరసి చూత
మనుచు దిగ్గున లేచి కక్ష్యాంతరములు
గడచి తడఁబడునడుగుల జడధికన్య
వెడలెఁ దనవెంటఁ బడఁతులు నడిచి రాఁగ ౫౭

శా॥ గంధేభేంద్రసమానయాన చనుచోఁ గాంతారమార్గంబులన్
గంధోత్తుంగలవంగలుంగకదళీఖర్జూరమాకందవ

ద్బంధూకాదికుజాతజాతముల నిస్తంద్రోగ్రగ్రహార్యక్షముల్
గంధర్వైణతరక్షుపోత్రిచయముల్ గన్పించఁగా సత్తతిన్. ౭౦

సీ॥ సారంగవరదునిజాడఁ దెల్పుఁ డటంచు,
సారంగములచెంతఁ జేరఁ బోవుఁ;
బున్నాగశయనుఁ డెం దున్నాఁడు? చెప్పుఁ డంచుఁ,
బున్నాగగణములపొంత కేగుఁ;
బుంసింహరూపునిపోలుపుఁ జూపుఁ డటంచుఁ,
బుంసింహముల జూసి పొగడఁ జనును;
సౌకర్యవేషుఁడు చనుచొప్పెది యంచు,
సౌకర్యనివహంబుచక్కి కరుగు;

తే॥ గీ॥ శంబరద్వేషిజనకుఁ డేసదనమందుఁ
గలుగు నని శంబరాహితావళినిఁ బలుకు;
మేర లేనట్టివెతలచే సారసాక్షి
పృథులమృగముల నడుగును బెదరి చనఁగ. ౭౧

సీ॥ ఘనసారతరులార! చూచినఁ జెప్పరే!
ఘనసారరుచిదేహకాంతివాని,
సురసాలతరులార! కనుఁగొన్నఁ జెప్పరే!
సురసాలసుమదామగరిమవానిఁ,
గాంచనతరులార! కాంచినఁ జెప్పరే!
కాంచనాంశుకసజ్జఘనమువానిఁ;
బున్నాగతరులార! పొడఁగన్నఁ జెప్పరే!
పున్నాగవరదుఁడై యున్నవానిఁ;

తే॥ గీ॥ సుందరాంగా! చెప్పవే! సుందరవను
గాంచితే? యెచటను? యంచు రాకేందువదన
మందగమనోత్సవం గాంతారమందు వెదకి
గొంతుకఁ గానక మదిఁ జింత నొంది యుండె. ౬౦

గ్రీష్మర్తు వర్ణనము.

క॥ ఆసమయంబున గ్రీష్మం
బాసన్నం బైన జనుల కతిభీకర మై
వేసట నొసఁగించుచు భువి
భాసురభీష్మాతపంబు ప్రాప్తం బయ్యెన్. ౬౧

సీ॥ అత్యుగ్రసప్తాశ్వసత్యాగ్నిహోత్రోజ్జ్వలితి,
మార్గమస్తకశైలదుర్గమపవి,
శర్వరీయామవాసనిశాతదాత్రింబు,
బధిరీకృతానేకపథికచయము,
దవగంధవహానుహృజ్జ్వలనక్రుద్ధమనిక,
సంక్షోభితాఖిలజ్యాతలంబు,
శోషితాశేషసదోషధివ్రాతంబు,
కాసారజీవనగ్రాసవిహృతి,
తే॥ గీ॥ దైసమానాభిసంవృద్ధిదానకరము,
ఘర్మసలిలోద్భవాస్తోకకారణంబు,
సకలజనతాపకరము నై జగతియందు
భీష్మరూపక మగుచు నాగ్రీష్మ మలరె. ౬౨

శా॥ ఆవేళన్ సరసీరుహాలయ సఖీశ్యామాంగళి వెన్వెంట రా
దేవోత్తంసశిఖామణిన్ వెదకుచోఁ ద్విద్ధామరుగ్వ్యాప్తిచేఁ
దోరివన్ బోవఁగ లేక యొక్కలలితేందుగ్రావవేదీస్థలిన్
భావోద్భూతవిషాదవేదనల నీపచ్ఛాయ నున్నంతటన్. ౬౩

వర్షర్తు వర్ణనము

కం॥ కర్షకజనహర్షకమై
వర్షాకాలంబు వచ్చె వన్యాహ్లాదో
త్కర్షంబుగఁ జాతకఖగ
తర్షంబుగ సకలజంతుతాపం బాఱన్. ౬౪

సీ॥ మహనీయగర్జలు మర్దళధ్వనులుగా,
దర్దురారావముల్ తాళములుగఁ,
చంచరీకస్వనుల్ సరసరాగములుగాఁ,
చటులఝిల్లీరవము లుపాంగములుగఁ,
గలితశంపాలతల్ కరదీపికలు గాఁగ,
భవ్యమేఘములు నేపథ్యములుగఁ,
గంకణధ్వానముల్ కంకణస్వనులుగా,
శాఖిరుహంబులు సామాజికులుగాఁగఁ,

తే॥ గీ॥ ప్రావృడాగమనర్తకపాత్రిఁ జేకొను
ధరణిభృన్నశైలిరాజసంస్థానమందు
బర్హిణీవేశకాంతలు సర్వమైన
నాట్యమొనరింపఁ జేసె నానందముగను. ౬౫

సీ॥ అది కేశవునిగాత్రమా! కాదు, ఘనఘనా
ఘననీలబంధురకాంతి గాని;
అది విష్ణుకరశార్ఙ్గమా! కాదు, దేవరా
డ్దివ్యకార్ముకలసద్దీప్తి గాని;
అది మాధవాంబరంబా! కాదు, రమణీయ
తరభాసురైరమ్మదంబు గాని;
అది శౌరివాగ్రవంబా! కాదు, సుమహిత
గంభీరజలధరగర్జ గాని,
తే॥ గీ॥ యెంత భ్రమసితి నిపుడు నే స్వాంతమందుఁ
గాంతుఁ డేమొ యటంచు నో కాంతలార!
కంతుఁ డొనరించుమాయ లీకాంతు లనుచుఁ
జింత సేయుచు నిందిరాకాంత సనఁగ. ౬౬

శరదృతు వర్ణనము

కం॥ శరదాగమ మేతెంచెను
సరసీరుహషండతపము సఫలతఁ జెందన్,
బరమైశ్వర్యము లలరఁగ
హరిణాంకగభస్తినివహ మతిధవళము గాన్. ౬౭

సీ॥ బిడ్డ గావున నబ్ధి ప్రేమతో లక్ష్మికిఁ
బంపినముత్యాలజంపు లనఁగఁ;
దల్లి కాల్నడఁ బోవఁ దగ దంచు విధి పంప
నభ్రవీధిని వచ్చుహంస లనఁగ;

దొరసాని యడుగులఁ దిరుగఁగాఁ గని యిందుఁ
డడుగులఁ బరిపించుమడుగు లనఁగ;
గగనభారతి రమాకాంతకు నీడఁగా
నిడినట్టి వెలిపట్టుగొడుగు లనఁగ,

తే॥ గీ॥ నబ్ధిజాతకు నమృతాశనాబ్జపాణు
లంబరంబున నిలుచుండి యలర వీచు
చామరంబులొ! యన నొప్పె శారదాగ
మాచ్ఛధారాధరావళి యరుదు గాఁగ. ౬౮

కం॥ ఆశరదాగమవేళల
నాశరహారు వెదకి యలసి యబ్జాకర మం
దాశరజశయ కని వయ
స్యాశరజాననలు గొలువ నచ్చట నిలిచెన్. ౬౯

చ॥ పరిశరదాగమం బనెడి వైరినృపాలుని రాజ్యభోగ మే
సురపడి నాక్రమింతు నని యుగ్రహిమాగమరాజమౌళి దా
నరుదుగ హైమబైందవశరాళి వెసన్ దొరఁగించి వేగమే
తరిమినఁ బోయెనో! యనుపథంబున శారదకాల మేగినన్. ౭౦

హేమంత వర్ణనము.

కం॥ అంతట హేమంతము బల
వంతం బై ముక్తకాంతవనితాపీనస
తస్వాంతాంతరరోషాంచ
ద్ధ్వాంతతతిస్ఫూర్తిమకాంతిస్ఫురణ మించెన్. ౭౧

తే॥ గీ॥ అద్దిసంబునందు సర్యముం డతివేగఁ
జరమధరణీధరముచాటు కేగు,
నగ్ని వృద్ధజనులయందుఁ గుంపట్లలో
నణఁగెఁ జలికి వెఱచి యనఁగ నొప్పె. ౭౨

ఉ॥ ఆసమయంబునందు శిశిరాఽగమ మైన, రమావధూటి త
ద్వాసముఁ బాసి కేశవుఁడు వచ్చినజాడనె వచ్చి వచ్చి త
న్మాసయుగాంతవేళ నసమానసఖీకువలాధిరాణ్ముఖుల్
వేసట లేక తోడఁ జన వేగమె యంజనశైల మంతటన్. ౭౩

మ॥ కని చేరం జని యందు ముందు ఘనసక్రిధ్వంసుఁ డున్నట్టియా
వనజాతాఽకర మారమా రమణి చెల్వం బొప్పఁగాఁ జూచి యీ
వనసౌరభ్యము లీవనప్రియశుకవ్రాతంబు లింపొందఁగాఁ
గనిపించెన్ మన మిందె యుందమని సంకల్పించి యున్నంతటన్. ౭౪

సీ॥ నటదర్జునాపాంగపటుశింఛ ంఛోళి
జాతవాతాఽశనసర్పచయము;
స్తంబేరమస్తనంధయగండకండూతి
హారణనఖాగ్రహార్యక్షగణము;
సారంగశాబకసముదాయచుంబన
దుర్భరోదగ్రశార్దూలపితతి;
చాంపేయసుమరసాఽస్వాదనాఽహ్లాదైక
తుందిలపుష్పలిడ్బృందములును,

తే॥ గీ॥ గోచరం బైన నిందిరాకువలయాక్షి
చూచి యిది యేమిచిత్రమో! సుదతులార!

భాసురం బై నయీమహాపర్వతమున
నీరజాక్షుండు గలఁ డంచు నిశ్చయించె. 21

వసంత వర్ణనము.

చ॥ అలరె వసంత మంతట లతాంతశిలీముఖకుంతజాలకో
త్కలితవనాంతకాంతపరికల్పితకుంజనిశాంతకాముకీ
లలితరతాంతఘర్మసలిలప్రజసంతతవారణోజ్జ్వల
న్మలయసమీరకీరపికమాధుకరాదివిహారహృద్య మై. 26

చ॥ పెనిమిటి వచ్చె నంచు మురిపెంబు మనంబున నందడింపఁగా
వనవనజాక్షి శోణమణివజ్రవిభూషణభూషితాంగి యై
తన రె నటన్న చందమున ధారుణిముద్వ్రజ మొప్పె నెల్లెడ౯
వినుతసుమాకరాగమనవేళఁ గిసప్రసవాభిరామ మై. 22

వ॥ మఱియు నవ్వసంతంబు వేదాంతంబురీతి శుకముఖప్రయోగానందం బై, వైకుంఠంబుపగిది మధుసూదనసహృదయాభిరామం బై, కైలాసంబుచెలువున నగాత్మజావిహారోద్భాసితం బై, త్రిదివంబుభాతి సుమనోభిరామసమూహోల్లాసకరం బై, సూర్యమండలంబురీతి ఛాయాసమన్వితం బై, పరిపూర్ణరాకాపక్షీభుచందంబున ద్విజరాజవిరాజమానం బై, దేవతాసమూహంబుచాడ్పున సవసౌమ్యతాహారం బై, దుర్మార్గరాజప్రపంచంబుపోలె సుజాతికుజాతిసంకరాహ్లాదకరం బై, వేశ్యాజనమందిరంబుతీరున వల్లవల్లజనసల్లలితం బై, గ్రీష్మర్తుకరణి మిథునసంక్రాంతివిభాసురం బై, ప్రావృడాగమంబుతీరున బుధకర సమృద్ధం బై, శరత్కాలంబుపోలిక హంసవతాధీశ్వరకళామోద కారణం బై, హేమంతంబుపోలె సమాలింగితతనువల్లీజాలం బై, శిశిర

సమయంబు[illegible] [illegible] [illegible] [illegible]
పరికాశించె; నానావి[illegible] [illegible] [illegible] [illegible] యున్న
యిందిరాదేవి[illegible] [illegible] [illegible] [illegible]
ట్లనియె.

౭౮

సీ॥ సుమనోవితానంబు శోభాగరిమఁ గాంచె,
ధరణిజాతచయంబు దనరుచుండె;
నవనఫలప్రాప్తి సద్ద్విజాళికిఁ గల్గె;
శుకభరద్వాజప్రచురము నయ్యె;
మిత్రవిభూతి సమృద్ధమై చెలువొందెఁ;
బ్రద్యుమ్నకాండసంపత్తి గల్గె;
సురభి యేపారుచు సంశోభితంబై యొప్పెఁ;
బ్రతిదినసంపత్తి బహుళమయ్యెఁ;

తే॥ గీ॥ బరఁగ భూమి పరాగబంధురము నయ్యె,
వింటె గద! యమ్మ! యిదియంతె వింతిగనుక!
మాధవాఽగమనవిశేషమహిమకీర్తి
మాధవాఽగమనవిశేషమహిమ [illegible]

౭౯

మ॥ అనిసర్గ [illegible] [illegible]
గాని తమాహా! యిప్పు [illegible] [illegible]! [illegible]!
వినవే! [illegible] [illegible]
ఘనపాండవ[illegible] [illegible] ?. ౮౦

చ॥ విధుముఖి! యేమి చెప్ప[illegible] [illegible]
మధుని వధించినాఁ [illegible] [illegible], [illegible]

మఘుఁ డెటనుండి వచ్చె? బహుమాయలు కల్పన సేసి నన్ను మ
న్మథు వెత కప్పగించి చనె మాధవుఁ డక్కటా! యేమి సేయుదున్. ౧౧

మన్మథ దూషణము.

క॥ అదె విను చెలియా! మదనుం
డదయుండై వచ్చె నేమొ! యహహా! యిదె నా
యెద యదరఁగఁ జెలఁగెన్ ద
న్మదయుతబలనికరసింహనాదార్భటులన్. ౧౨

సీ॥ కోప మెచ్చెడు ముక్కుకొన నుండు ఘోటక
మెక్కి స్వబలముకం ఠైక్తి సేయుఁ;
గమధర్మ మేమన? గంట్లమారినిఁ బూని
గుణము త్రైనమధుపాయిగుణముచేత
విషజాతబాణముల్ వెస నేయఁ దొడఁగెను;
దోషము మాయను గుమిత్రహితుఁ గూడి;
యీనాశ్రితాశనుఁ సముగా! మోదఁగ వచ్చె;
బాలు సూనేత! మంటనూరి మాను;

తే॥ గీ॥ సేన దెక్కిన పొంక వాఁడెవఁడాతఁ డౌ!
రాము! గజరాజ! కాంచనధాము! హంస
గతి! విన్నుంతునరోత్తమాఁడవి! కాంభుజగ
వేణి! వాని వైనఁ గొలువనే! వెలఁదులార! ౧౩

ఉ॥ భామిని! యేమి నవంగనా? ననపాయిని యంచు నాకప్పు డైన ము
న్నేమని కే భుజాంతరము నొందఁ ద్రిగాఁడుయుతపీఠమందు నన్

దామరసాక్షుఁ డంకమునిధంబునఁ జేరిచి; నిర్దయాత్ముఁ డై
కామశరాగ్నిలో నిపుడు గ్రక్కున నైచె నటంచు నార్తుఁ డైన్. ౭౪

మ॥ సరసీజారిశిలాతలంబున రమాసంస్పర్శలీలాఘనంబు దాఁ
దరుణాంభోరుహతల్పమం దమితసౌందర్యాంగమున్ జేర్చి శ్రీ
హరి కే నెంతటిభార మైతినో! సఖి! హా! యంచుఁ బల్కెన్ వడిన్
స్మరఫుండేక్షుమహోగ్రకార్ముకకనజ్జ్యాజాతనాదోత్కటిన్. ౭౫

మ॥ తల యూచున్; నగుఁ; గన్ను మూయుఁ; దెఱచున్; దబ్బిబ్బు మాటాడు; మే
నలయన్ సోలు; బిరాన లేచు; జలదశ్యామాభిరామాంగునిన్
దలఁచున్; జెక్కిటఁ జేయి సేర్చు; మది సంతాపంబు రెట్టింపఁ గ
న్నుల నీరున్ దొరఁగించుచున్ విగతసంతోషంబుతో నుండినన్. ౭౬

సాయంకాల వర్ణనము.

చ॥ అపు డహిమాంశుఁ డస్తగిరి నందెఁ బయోనిధిరాజకన్యకా
చపలమృగాక్షి మన్మథనిశాతశరాగ్నికిఁ దాళఁ జాల క
ష్టపగతమోద యై పొరలునారట మంతయుఁ జూడ లేక తా
నపరదిశానగేంద్రమున కావలి దిక్కున కేగునో! యనన్. ౭౭

సీ॥ చరమసర్వంసహాధరశిఖాగ్రంబునఁ
బుష్పితకింశుకభూజ మనఁగ;
నపరదిగబ్జాతలపనాకటీతటో
ద్భాసురకౌసుంభపట మనంగ,
నమరేంద్రమర్దితచటులనభోదైత్య
తనునిర్గళద్రక్తధార లనఁగ,

సూనబాణరణప్రయాణ వేళారతి
కిరదక్షతారుణఘృణు లనంగ,

తే॥ గీ॥ గాలదుర్భరమత్తశుండాలకుంభ
దమితకుంభస్థలాంతరవిమలఘుసృణ
మసృణరమణీయదీధితిమహిమ యనఁగ
సాంధ్యరాగంబు దనరె నిస్తంద్రిగరిమ. ౮౮

చ॥ సమయకృపీటభృచ్ఛబరి సాంధ్యమహోజ్జ్వలరాగవహ్నిపై
నమరఁగఁ బేలగింజ లను డాకస మర్జెను మంగలంబునన్
బ్రిమద మెసంగ వేఁచిన సపారముగా నవి చిట్లెనో! యనన్
గ్రమమునఁ జీకటుల్ బెరసి గ్రక్కునఁ జుక్కలు మొల్చె నెల్లడన్. ౮౯

సీ॥ సురపథోదగ్రవిస్ఫురదమృతాశన
శ్రేణికటాక్షభాఁగ్రసూన మనఁగఁ,
బ్రాచీదిశాంగనాభాసురహస్తాబ్జ-
కలితమౌక్తికకందుకం బనఁగఁ,
గిరనాసీరార్వధారుణీశోత్క్షిప్త
భాసుర శ్వేతాతపత్ర మనఁగ,
క్షణదాంగర్యమకుమారీకామపూర్వోదగ్ర
మండితడిండీరఖండ మనఁగఁ,

తే॥ గీ॥ పాండురద్యుతినిర్జితకుండలీంద్ర
కాండజోద్భవకాండేంద్రతుండికాండ
పుండరీకాండజాభీలతుండచంద్ర
మండలం బొప్పెఁ దూరుపుకొండమీఁద. ౯౦

ఉ॥ దారచయంబులో నిగులఁ దాఁపసి యాఁకసి యుంచుఁ గోపి నై
సారసశాత్రవుండు కరజాలములన్ వడి సాఁచి క్రోఁచినన్
దీఱనిసిగ్గుతోడ జగతీజముఛాయల డాఁగెనో! యనన్
ధారుణి వెన్నెలల్ నిగిడి దవ్వుల నీడలు సాఁగె సంతతున్. ౯౧

చ॥ కదళిసుమచ్ఛదాచ్ఛచషకంబుల నిండిన కౌముదీసురన్
ముద మొదవంగఁ గ్రోలి పరపూర్తినిఁ జెంది చకోరదంపతుల్
మదమున నుల్లసిల్లి సుమమార్గణయుద్ధసముద్ధతంబు లై
మొద లెద లంటఁగా నదిమి యింపు జనింప సుఖింపు చుండు చోన్. ౯౨

సీ॥ తగనితాపముఁ బెంచుతోఁగఁ జేని నిందించు;
నిందించి కన్నుల నీరు నించుఁ;
జలచంచుసంచయ మలరించు తెలివెన్నె
లలు గాంచుఁ; గాంచి తా నలమలించుఁ;
దను ముంచుకొను మోహమున నించువలిముంచు
గనిపించుఁ; గనిపించినను గృశించుఁ;
జలి యంచుఁ దననీడఁ బలికించుఁ; బలికించి
కా దంచు విరహాగ్నిఁ గలవరించు,

తే॥ గీ॥ నించువిల్తుఁడు కోపించి పంచశరము
లెంచి పొంచుచుఁ దనమేను నించె నంచుఁ
బలువరించు; నహహా! యంచుఁ బరితపించుఁ;
గాంతునిఁ దొలంగి యొక్కొక్క వాలతాంగి. ౯౩

మ॥ తొగఱేఁ డన్ఘనమాంత్రికుండు తుహినాస్త్రవ్యాప్తి నిస్తీర్ణప్రసూనముల్
జగతిన్ రాలఁ జకోరవ రసంతతి విస్తారోగ్రమంత్రాంకిచే

జగదా[illegible] [illegible] వ్యాప్తమై
తగఁ [illegible] వ్యాపించిన౯. ౯౪

కం॥ ఆవెన్నెలలో సిందర
భావజసంతాపతప్తభావము గల దై
జీవనజాతారినిఁ గని
జీవంజీవారి యనుచుఁ జెలితో ననిన౯ ౯౫

తే॥ గీ॥ వేత్రధరకాంత విని హరిత్పత్రితనగ
పత్రచయబాధ కీశతపత్రపత్ర
నేత్ర కువలయమిత్రుని మిత్రుఁ డనుచుఁ
జిత్రముగఁ బల్కె- నీఁక నేమి సేతు? ననుచు. ౯౬

కం॥ చూ డమ్మా! యీతఁడు నీ
తోడను జనియించినట్టితుహినాంశుఁడె కా!
[illegible] భాస్కరుం డగు;
[illegible]! నీతో డమ్మా! ౯౭

[illegible]

మ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] చనన్, ౯౮

కం॥ [illegible]!
[illegible]! నే

నేరీతి నోర్వ వచ్చును?
మే లౌ రా? యనుజ నేఁచ మిత్రద్రోహీ! ౯౯

కం॥ అంకముగా మునుపే యొక
రం కుండఁగ గురునిసతిని రమియించినఁబల్
రం కొక్కటి గలిగెను; నీ
కింకా రం కేల సతుల నేఁచఁ గళంకీ! ౧౦౦.

చ॥ జగతిఁ గలట్టిపద్మినులసంపదఁ జూఱలు ప్రుచ్చుదొంగ వం
చుఁ గద! యినుండు నీఘనవసుప్రకరంబు హరించి యుగ్రుఁ డై
పగలఁ గలంపఁ బూని నిను బట్టెద నం చని వెంట నంటఁగా
నగపడ కభ్రవీధి నిశలందుఁ జరించెద వౌర! చంద్రమా! ౧౦౧

మన్మథ దూషణము.

కం॥ అంతట నిల్వక పటుతర
చింతాసంతాపతప్తచిత్తుఁ గల డై
కంతుని నుద్దేశించి దు
రంతామర్షంబుతోడ రమ యిట్లనియెన్. ౧౦౨

కం॥ ఓరీ! మారా! యేరా!
మేరా? యీరీతి నేఁచ; ని మేలగు? నీ
గారాబ మాఱె; తల్లికి
నేరం బొనరించువాఁడు నీ వై పోరా? ౧౦౩

సీ॥ మహితధర్మగుణంబు మలినత్వమును జెందెఁ;
బటుతరాశ్వము చవట పట్టి పోయె;

మేలైన బాణముల్ మేదినిపై వ్రాలె;
సంద మహాస్యందనం బగ్నిఁ గలిసె;
ఘనుఁడైన చెలికాఁడు కాంతారములఁ దూఱె;
మేనమామ మగువాఁడు మింటఁ గలిసె;
సధిక మహాకేతనం బబ్ధినీటను గూలె;
బలము తల్లిని. దండ్రిఁ బాసి చనియె;

తే॥ గీ॥ భర్గదృగ్జాతదుర్గమానర్గళాగ్ని
నిర్గతాత్యుగ్ర కీలాప్రవర్గములను
గూలి యేరీతి బ్రతికితో? మేలు మేలు!
విమలసుమచాప! విస్ఫుటకమలరూప! ౧౦౪

సీ॥ ఒకటి రెం డొనరించు యోధు లుందురు గాని,
రెం డొండు సేయుకోదండి గలఁడె!
క్రూరనారాచభృచ్ఛూరు లుందురు గాని,
వారిజనారాచధారి గలఁడె!
దృఢవాహినీపరివృఢులు నుందురు గాని,
పరభృతభటచయప్రభువు గలఁడె!
విలసితావయవసంకలితు లుందురు గాని,
ఘనతరాంగవిహీనజనుఁడు గలఁడె!

తే॥ గీ॥ యిట్లు వింతలు పెక్కు నీపట్లఁ గల్గె;
ధర వియోగుల నేఁచెడిధర్మశాలి?
భళిర! విపరీతశౌర్యసంకలితధీర!
శుకకులాధ్యక్షకంఖాణ! సూనబాణ! ౧౦౫

చ॥ హరనిటలాంబకోదితమహోద్భూతకీలికరాళకీలలన్
దొరలి శరీరమున్ విడిచి తొంటిప్యాలులన్ మిడికించ భూతమై
తిరిగి 'యనంగ' నామమునఁ దేజము నొందితి; వే మనందు నిన్,
గరితల నేఁచ హేతువు దగన్. రతిమంగళసూత్రశక్తి యా. ౧౦౬

చ॥ అనిలునిఁ బ్రాణ మైనహితుఁ డంచు మనంబున నమ్మినావు గా!
నిను బొలియించునాఁడు హరనేత్రకృశానుకరాళకీలకున్
బనివడి తోడు వోయి నిను భస్మము సేసినపాపకర్ము నే
యనువున నమ్మినావొ? వనజాంబక! నీ కది యెట్లు సహ్యమా! ౧౦౭

సీ॥ వీఁడె కా! నీమహాబాడబేద్గ్రాసంబు
తొడిఁబడఁ బుడమిలో నడఁగఁ జేసె;
వీఁడె కా! నీశాతవిశిఖసందోహంబుఁ
జెలరేఁగి మంటిలోఁ గలిపి వేసె;
వీఁడె కా! నిను గూల్చు వృషభధ్వజునికంటి
మంటతో డై నిన్ను మడియఁ జేసె;
వీఁడె కా! నినుమామసూనున కాహార
భూతుఁ డై యతనిని బొలియఁ జూచె;
తే॥ గీ॥ వీఁడు హితశాత్రవుఁడు నీకు వీని నమ్మి
యున్న దెల్లను గ్రూరు లాపన్నగముల
నోటిఫలముల కాశించుపాటి యగును;
దెలిసి వర్తించు మిఁక నైన జలజబాణ! ౧౦౮

చ॥ చెలఁగి హయంబు కార్ముకముఁ జీల్చె; భటాళి కృపాణజాలముల్
గళగళ మ్రింగె; మహార్చి విశిఖవ్రజసారముఁ బీల్చె, మామ నిన్

బాలియుఁగఁ జేయువైరితలపు వ్వాయి మించె, వినిర్గతాంగ! యే
చెలువునఁ గూర్చికొంటివో! విశేషముగా గృహకృత్యవైరులన్. ౧౦౯

తే॥ గీ॥ అంతలో సూత్రవతి సూచి కాంత! యింత
రంతు సేయంగఁ దగునఁటే! కాంతలకును;
జింత సేయకు; వచ్చు నీకాంతుఁ డనిన;
మారు దూఱక వేసారి యూర కుండె. ౧౧౦

ఆశ్వాసాంతము.

కం॥ అరుణాంతర్గతశరణా!
శరణాऽగతభక్తజాతసాక్షాత్కరణా!
కరుణాలసదాచరణా!
చరణాబ్జవిలక్షణైకసదమలచరణా! ౧౧౧

భుజంగప్రయాతము.

బలద్విడ్విరోధవ్యసనప్రహాసధీరా!
దళద్రుద్రకోదండధైర్యప్రచారా!
చలన్నీరదానర్ఘ్యచంచచ్ఛరీరా!
శిలాకామినీకృద్విశేషావతారా! ౧౧౨

ఇది శ్రీరామచంద్రపదారవిందమరందరసాऽస్వాదనతుందిలేందింది
రాऽయమానాసమానతూముపవశక్షీరపారావారరాకా
సుధాకరరావు కృష్ణామాత్యసుపుత్రపవిత్రచరిత్రాక్షీ
ణాంధ్రగీర్వాణచణరామచంద్రానీపా
లవిరచితశ్రీమదలమేలుమంగాప
రిణయం బనుమహాప్ర
బంధంబునందు
ద్వితీయాऽశ్వాసము

ఓం

తృతీయాఽశ్వాసము.

కం॥ శ్రీమద్భూమిసుతాఽముఖ
సోమాఽప్తాఽనంద నేత్రసుభగచకోరా!
భీమోద్ధతభృగుకులభవ
రామామితమదవిరామా! రఘుకులరామా! ౧

తే॥ గీ॥ అవధరింపుము శంకరుం డవ్వలికథ
నారదున కేమి సెప్పె విస్తారముగను,
దాని వివరింపవే! యని శౌనకర్షి
యండిగినఁ సూతుఁ డతనితో ననియె నిట్లు. ౨

ఉ॥ తూరుపుఁదెల్పు మించె; భువిఁ దోయజముల్ వికసించెఁ; బుష్పలి
డ్వారము ఝంకరించె; ఖగవర్గమహోఽర్భటి మించెఁ; గమ్మనౌ
మారుత మేగుదెంచె; విలు మన్మథుఁ డెక్కు డలించెఁ; గైరవ
శ్రీరమ మోము వాంచెను; నశించె నిశారమ వేఁగుజామునన్. 3

మ॥ మొకమో మైనను లేక పద్మినుల నిర్మోహంబుచే నేఁచుటల్
ప్రకటంబైన నినుండు వచ్చె నదుగో ప్రాగద్రిపైఁ జూను మో
యి! కలంకీ! యిఁక వేగమే జరుగు సుమ్మీ! యన్న చందంబునన్
గృకవాకుప్రకరంబు వేశ్మములచక్కిన్ నిల్చి కొక్కోఁ! యనెన్. ౪

సీ॥ గగనరమాఽధీశఘనభుజాఽర్గళయుగ్మ
కలితోరుశంఖచక్రంబు లనఁగ,

సమయమున త్రైభేంద్రసదనముశోభయపాన్థ్య
కలధౌతకాంచనఘంటలు లసఁగఁ,
జరమపూర్వాగ్నీశవరవధూకరయుక్త
ఘనహీరమణికందుకంబు లసఁగఁ,
బ్రత్యూషభామినీశ్రవణద్వయోజ్జ్వల
ధవళారుణాంచితోత్పలము లసఁగ,

తే॥ గీ॥ నలరుగాకానిశాంతపద్మాక్షిచూళి
కాలికాంతరములయందు సమితసూక్తి
కములబొట్టును రాకిణి యమరె ననఁగఁ
గమలరిపుమిత్రుఁ డొప్పి రక్తాంశుమునను. ౫

కం॥ పద్మాయితనేత్రాంచిత
పద్మాసద్మాపకాగ్ని పాశ్చాత్యశ్రీ, డీ
ఛద్మకునిఁ బ్రోయ వచ్చునొ!
పద్మాఘ్రుం డనఁగఁ బొడిచెఁ బ్రాగ్గిరియందున్. ౬

కం॥ అనుచున్ శంభుఁడు వల్కిన
ననిమిషముని "విని రమేశు నజపాలును గ
న్గొని నృపతికి వినిపింపన్
జని" రంటి వదేమి? యనిన శంకరుఁ డనియెన్. ౭

కం॥ మానవతీపురమున బుధ
మానితుఁ డౌతూమురామమనుజాధిపుఁ డా
స్థానమున మహోన్నతపం
చాననపీఠాంతరస్థుఁ డై యున్నయెడన్. ౮

సీ॥ సామంతభూపాలసముదాయ మొకవంక,
నొకవంక రణధీరయోధవరులు,
బహుశాస్త్రవిజ్ఞానపండితు లొకవంక,
నొకవంక సరసగాయకచయంబు,
కార్యదీక్షాఽమాత్యవర్యాళి యొకవంక,
నొకవంక సకళంకసుకవిజనులు,
వారవిలాసినీవారంబు లొకవంక,
నొకవంక మాగధప్రకరములును,

తే॥ గీ॥ సందుకొలువున నుండ నాఖండలుండు
ధర సుధర్మాఽంతరస్థుఁ డొకరణిఁ దనరు
తూమురామావనీపాలతోయజారి
కొలువుకూటంబుఁ జొచ్చి రాగొల్లవారు.

కం॥ అరుదెంచినగొల్లలు దా
మిరువురు దండంబు వెట్టి యేలినవాఁ డా
దరమున వెఱఁగునఁ జూడఁగఁ
దఱచుగఁ గానుకల నొసంగి ధరణీశ్వరుతోన్. ౧౦

తే॥ గీ॥ సామి! యీయూరియుత్తరభూమి కైన
కూఁతపెట్టునఁ గాటుకకొండ గలదు,
దాన మేఁకల మేఁప మావానితోనఁ
బోయి కంటిని; మనసు కబ్బురము దోఁసె. ౧౧

కం॥ అన నామచ్చట యేమో?
వినిపించర! గొల్లవాఁడ! వేగిర మనుచున్

జనవిభుఁడు పల్కినంతన
తనచేతులు మోడ్చి యుద్ధానమున ననియెన్. ౧౨

సీ॥ బాలిబాల్లినామాలు గలమేను గలవాఁడు,
సంకుసక్రాలబుజాల వాఁడు,
తెల్లనిముత్యాలచోల్లుఁబోగులవాఁడు,
ఎదమీఁద నెనఁగుజన్నిదమువాఁడు,
జలతారు వాదిగినతలకుల్ల గలవాఁడు,
వలిపంపుతగటుదువ్వలునవాఁడు,
రతనాలు దాపినపతకంబు గలవాఁడు,
నక్కఁనిసీలాలసాయవాఁడు,

తే॥ గీ॥ ఎవ్వఁడో కాని మా బడు నవ్వుకుంట
కాల్లపాకోల్లు మెట్లపైఁ బెల్లు మసఁగ
నల్లకాటుకకొండన మెల్ల నెక్కి
పెద్దగేహానఁ జొచ్చె నీపద్ద రాజ! ౧౩

కం॥ అని జాబాలురు పల్కిన
మనుజాధిపుఁ డాప్తులైనమంత్రులతోడన్
"మన మేగి చూత మెవ్వఁడొ?
మనమేటి కొకరున్ననిట్లు గల్గునె? గుస్తుల్." ౧౪

కం॥ ఏ పూర్వపుణ్యఫల మీ
దినమున ఫలియింపఁ జేయు దేవుఁడు గాఁబో
లును భీకరగిరిగుహలో
జనమాత్రుఁడు పాఁగఁబడంగ శక్తుఁడె తగునే! ౧౫

తే॥ గీ॥ ఐన మన మేగి చూత మయ్యది నిజంబొ?
లేక మిథ్యయొ? యిది గట్టి గాక యున్న
జనులు నవ్వుదు రింక నిజంబు దెల్పుఁ
డనుచు గొల్లల నడుగుఁడీ!" యనిన వారు. ౧౬

తే॥ గీ॥ ఉన్న దున్నటు మీ రందుఁ గన్న దెల్లఁ
గల్ల లాడక తెల్పుఁ డో గొల్లలార!
రాజు సూడఁగ మీవెంట రాఁ గలండు.
ననుచు నడిగిన నాభీరుఁ డనిరి యిటులు. ౧౭

తే॥ గీ॥ అబ్బతో డబ్బ! దబ్బఱ లేదు; నిబ్బ
రమునఁ జూస్తిమి; మీ రింక రాండి సూడ;
దర్లపసికెలు మేసెటిగొర్లనడిమి
కెల్లి వచ్చెను పసుపొన్నవల్లెవాఁడు. ౧౮

చ॥ అనిన నమాత్యవర్గము నృపాగ్రణితో "నజపాలశేఖరుల్
ఘననిభగాత్రు నిక్కముగఁ గన్గొనినా" వని పల్కుచున్నవా
రనిమిషరాజభోగసదృశాంచితవైభవ! యెన్నిభంగులన్ మన
మటు వోయి చూడ కనుమానము వాయ దటంచుఁ బల్కఁగన్. ౧౯

క॥ ముందర నిలిచిన సేవక
బృందముఁ గని పిల్వఁ బనిచెఁ బృథ్వీశ్వరసం
క్రందనుఁడు గజతురంగ
స్యందనపరివూఢవీరసైనికవరులన్. ౨౦

క॥ సిద్ధాంతులఁ గన్గొని వరి
శుద్ధదినం బడుగ 'నిపుడె శుభ' మం చనినన్.

శుద్ధాంతమునకుఁ జని స
న్నద్ధోద్ధతకవచచాపనారాచుం డై. ౨౧

కం॥ జననికి దండం బిడి పని
వినిమెద నని జనవిభుండు వేఁడుకొనిన నా
యన! నీవు పోయి రమ్మా!
చనుకార్యము సఫల మగును సర్వేశుకృపన్. ౨౨

మ॥ అని దీవించిన సంభ్రమించి జనయిత్ర్యాజ్ఞానుసారంబుగాఁ
జనుచో "భూసురవర్యపాళికి నమస్కారంబుఁ గావించినా"
నన నాభూమ్యమృతాశనవ్రజము దీర్ఘాయుష్య మాఁ గాక నీ
వెనుకన్ వత్తుము మమ్ముఁ దోడ్కొనుచుఁ బోవే! రాజచూడామణీ! ౨౩

చ॥ అన విని వారికిన్ దగినయానములన్ నియమించి విస్ఫుర
ద్ఘనమణిచిత్రకాంచనవికారకనచ్ఛిబికాధిరూఢుఁ డై
వినుతయశోధురంధరుఁడు వీధుల నేగఁగఁ బౌరకన్యకా
జనులు నృపాలుమీఁద నెగఁ జల్లిరి లాజసుమాక్షతావళుల్. ౨౪

౨౫

వ॥ ఆసమయంబున

సీ॥ "ధరఁ గీర్తిమంతు లీదొరతోడ సాటి యే
దొరలు లే"రనుచు భూసురులు పొగడ
"నల రాజు వలరాజు నలరాజు నీరాజు
సాటి రా" రని వారసతులు వలుక;
"వహ్వా శబాషు సవారీ షుజాయతికి
జోలు దే"ఖనుచుఁ బఠాను లనఁగ;

"దానధురీణ! మదద్విడ్విదారణ
చణ!" యని మాగధ స్తవము సెలఁగెఁ;

తే॥ గీ॥ గాఢహర్షోదగ్ర భేరీ నికాయరవము
దస్యురాజన్యహృదయభేదనమునస్వఁ
బూర్వరద్వారసీమ నాభూమివిభుఁడు
వెడలె నిజయశోమహిమ నల్గడలఁ జెలఁగ. ౧౬

కం॥ అతిసత్వరగతితో భూ
పతి పోవుచు నచటిచిత్రపాదపవల్లీ
ప్రతతుల మృగఖగఘన సం
తతులఁ గనుఁగొంచుఁ జేరె ధరతటమునకున్. ౧౭

కం॥ తనవెంబడిగా వచ్చిన
జను లందఱ నందె యుంచి జనవల్లభుఁ డం
జనగిరిపై కొకఁడే తాఁ
జని యొకగహ్వరముఁ గాంచె సమ్ముఖమందున్. ౧౮

కం॥ ఆగొల్లవారు సెప్పిన
దీగహ్వర మేమొ! చూత మిపు డనుచున్ దా
నేగి వసుమతీవల్లభ
నాగారి గుహాఽంతరంబునను దనయెదుటన్. ౧౯

సీ॥ భక్తకోటికి నింతబంటి 'విరజ'యని
కటిఁ జూపె నన వామకర మెసంగ;
నీఁక లేదు వైకుంఠ మిది నిక్క మని చూపె

సనఁగ దక్షిణహస్తమును జెలంగ;
దీనఁ గిల్బిషలతల్ దెగ వేయఁ బూనెనో!
యనువిధంబున సహస్రార మమర;
నార్తరక్షణకీర్తి మూర్తిమంతముఁ జేసి
ధరియించె ననురీతి దరము దనర;

తే॥ గీ॥ మకరకుండల కేయూరమకుటకటక
ఘనవిభూషిత సంహసంహాసనకలితుఁ
డీశ్వరుం డగు శ్రీవేంకటేశదేవు ౩౦
నగవిభుఁడు గాంచెఁ గన్నులకఱవు దీఱ.

చ॥ హరితనువారిదోదయమునందుఁ గృపారసవర్షధారలున్
గురియ నృపాలబాష్పజలకుల్యలచేఁ బులకల్ దనూరసాం
కురములునై సమస్తజనగోచరమోత్సవ మాచరించుచున్ ౩౧
బరిమితి లేనిముత్ఫలము పండెను; భాగ్యము చెప్పశక్యమే!

క॥ శ్రీరామేభాగ్యాంఘ్రిద్వయ
సారసముల కపుడు నృపతి సద్భక్తి నమ
స్కారము సేసిన, నొప్పెను ౩౨
ధారుణి సద్భక్తి మూర్తి ధరియించె ననన్.

క॥ నిటలతటన్యస్తాంజలి
పుటుఁడై పటుభక్తిహృదయభువనజకలితో
త్కటుఁడై సర్వేశ్వరు నం ౩౩
తట నిటుల నరేశ్వరుండు స్తవ మొనరించెన్.

చూర్ణిక.

శ్రీమదరవిందమందిరాసుందరీకందుకాయమానసుందరప్రశస్తనిస్తుల నిస్తలస్తనస్తబకవిన్యస్తాస్తోకకస్తూరీపంకాంకితవక్షస్స్థల! సద్యోవిద్యోతమానవైశద్యానవద్య ఖద్యోతాంచితాఖర్వపూర్వోర్వీభృచ్ఛిఖరాయమాణచిరత్నరత్నప్రభాభాసమానాసమానకాంచనాంచన్మకుటఘటితోత్తమాంగ! భుజాంచలసంభృతసుదర్శనాబ్జమిత్రాబ్జసంవిధానసంతతవ్యాకోచలోచనమహోత్పలవిరాజితముఖరాజీవ! నిజభుజాంతరాళ మహేంద్రశిలాసాంద్రచంద్రశాలాఽఽరోహణావరోహణార్థాంభోధిజావిరచితశ్రేణివదాచరితత్రివళీమండితపిచండ! తటిత్పటలాఽఽయితకటీతటసంఘటితహాటకమయశాటికోదంచద్ఘనఘనాఘనోపమానాపఘనత్రయీసీమంతినీసీమంతసీమాంతబంధురసిందూరసందానితపాదారవింద! భక్తజనబృందమందిరాళిందామందసౌందర్యమందార! దీనకిల్బిషోద్ధతధ్వాంతప్రధ్వంసనతిగ్మధామా! నమస్తే నమస్తే నమః. ౩౮

సీ॥ శ్రీరమణాయ, సరీసృపశాయినే,
నారాయణాయ, సనాతనాయ,
విష్ణవే, కృష్ణాయ, విహగతురంగాయ,
శార్ఙ్గిణే, వరదాయ, శాశ్వతాయ,
చక్రాబ్జపాణయే, నక్రసంహారాయ,
హరయే, శుభాంగాయ, హరనుతాయ,
సరసఖాయ, జనార్దనాయ, పీతాంబర
ధారిణే, దైత్యవిధ్వంసనాయ,

తే॥గీ॥ భక్తపోషాయ, భవతమోభాస్కరాయ,
మథితకలుషాయ, మన్మథమన్మథాయ,
మురహరాయ, ముకుందాయ, మోక్షదాయ,
దేవపూజితదివ్యపదే, నమోఽస్తు. ౩౫

ఉ॥ తోయదమేచకాయ, నతదుష్కృతతూలసమీరణాయ, కృ
ష్ణాయ, గదాగ్రిజాయ, నభసాగమరాట్పురగాయ, పద్మనే
త్రాయ, బలానుజాయ, సురరాజముఖామరసన్నుతాయ, ని
త్యాయ, నిరంజనాయ, నిగమాంతశిఖామణయే, నమోఽస్తు తే ౩౬

కం॥ రంకువు గలశశిశ్మశ్రుల
సంకలితము నీముఖంబుసరిఁ బోలక తా
శంకన్ బహుళక్షయతో
బింకము దిగ నాడి నసుసె వేంకటరమణా! ౩౭

కం॥ భవదీయదివ్యముఖసం
భవలలితశ్మశ్రుచయము పంకేరుహశా
త్రవ కేతనమున కెన యగు,
వివరోన్నతజవనతురగ! వేంకటరమణా! ౩౮

కం॥ వనజేషుశరాఽసాగ్రము
లెన నీకనుబొమలతోడ నెటు లగు, గనఁపుల్
గనుపులుగా గిరకల మెది
పిసఁ బిప్పిగ విగన మాను వేంకటరమణా! ౩౯

కం॥ మధుసూదనాప్రియం బగు
మధుయుతచాంపేయసుమము మహనీయభవ

త్ప్రథితోజ్జ్వలనాసిక కే
విధమున సరి వచ్చు ధీర! వేంకటరమణా! ౪౦

క౦॥ బింబము భవదీయాధర
బింబప్రతిబింబగరిమపృథురుచిఁ గని యా
డంబర మొందుచు శుకముఖ
బింబాంచితరక్తిఁ గనియె వేంకటరమణా! ౪౧

క౦॥ కుందంబులకుం దంబు ల
మంద భవద్దశనపంక్తి మహనీయలస
త్సుందరతరహీరామిత
బృందంబుల నపహసించు వేంకటరమణా! ౪౨

క౦॥ హరినీలఘటితఘనతట
సరసీలసదమలసలిలసాదృశ్యభవ
ద్వరలోమగండతలముల
వెఱఁగగు మొగ మెన్నఁ దరమె! వేంకటరమణా! ౪౩

క౦॥ సశకలభావాఽదర్శన
దృశ మని వచియించు టెట్లు? దివ్యద్రాక్షా
శశిశకలద్వయసన్నిభ
విశదభవత్తాలుయుగము వేంకటరమణా! ౪౪

క౦॥ 'దర'నామకంబు నీకం
ధరసదృశతఁ బొంద నేక తావకవిలస
త్కరగత మై మొఱ వెట్టదె!
విరజాతరణీయచరణ! వేంకటరమణా! ౪౫

కం॥ తనమందిరమున నిందిర
ఘనముగ నిడుదీప మనఁగఁ గౌస్తుభరత్నం
బున నలరు భవద్వక్షము;
వినతాతనుజాతతురగ! వేంకటరమణా! ౮౬

కం॥ నిజజఠరపిఠరవిలుఠ
త్త్రిజగన్నిమ్నోచ్చసంధిరేఖలె లేఖా
భజనీయభవత్త్రివళులు
వృజినవ్రజదనుజహరణ! వేంకటరమణా! ౮౭

కం॥ కవిభవసంస్థానం బై
యవిరళహంసావలోకనాఽఽనందం బై
భవదురుగభీరనాభీ
వివరసరఃపద్మ మలరె వేంకటరమణా! ౮౮

కం॥ తావకమధ్యం బణు వని
కోవిదు లనఁ జిత్ర మయ్యె; గురుసంస్తుతులన్
బ్రావీణ్యానంతం బని
వేవిధములఁ బొగడఁ దగదె! వేంకటరమణా! ౮౯

కం॥ శ్రీద! జగత్త్రయభాగ్య
శ్రీదం బౌనీదుపదము శ్రీకాంతాస
మ్మోదము నై, ప్రస్తుతవర
వేదము నై, మమ్ముఁ బ్రోచు వేంకటరమణా! ౯౦

కం॥ తావకపదనఖజితతా
రాఽఽవళి కాంత్యన్వితంబు నై త్వన్ముఖదృ

గ్భావనచేఁ దారకలై
వే విష్ణుపదంబుఁ గనియె వేంకటరమణా! ౫౧

కం॥ ఇలలో 'మాధవుఁ' డనుని
ర్మలనామము నీకుఁ గలదు, మచ్చేతఃకో
కిల మలరింపుము తావక
విలసత్పదకిసలయముల వేంకటరమణా! ౫౨

కం॥ నీతనుదివ్యప్రావృ
ట్స్ఫీతాబ్జముఁ గని మదీయచిత్తమయూరం
బాతతముగ నర్తించును,
వీతామితకలుషనికర! వేంకటరమణా! ౫౩

కం॥ తావకతనువర్షాఽఽగమ
జీవనదకృపారసైకశీకరవరసం
భావితుఁ జేయుము మద్ధృ
త్పీవరచాతకకవీందు౯ వేంకటరమణా! ౫౪

కం॥ అమలము గద! పంకోద్భవ
కమలం, బావిధి మదీయకల్మషచేతః
కమలము విమలము త్వత్పద
విమలోజ్జ్వలకమలయుక్తి వేంకటరమణా! ౫౫

కం॥ ఛదములు సెడకుండఁగ ష
ట్పద మబ్జాఽఽసవముఁ గ్రోలుభంగిని యుష్మ
త్పదనలినాఽఽసవమును నా
హృదయమిళిందంబు గ్రోలు వేంకటరమణా! ౫౬

మ॥ భవదీయోజ్జ్వలపాదపద్మయుగముం బద్మాసనాబ్జారిభృ
త్పవభుఙ్ముఖ్యసురుల్ మునీంద్రులుఁ గనం జాలంగ లే రంచు శ్రీ
ధవ! వేదార్థము దెల్పుచుండుఁ గద! దృగ్దారిద్ర్యముల్ దీఱ నీ
భువి నేఁ జూడఁగ నేమి సేసితినొ! కా పూర్వంబునం బుణ్యముల్. ౫౭

కం॥ వారటయుగ, కిరి, హరి, వటు,
పారశ్వధిక, నృప, సీరి, బౌద్ధ, సుకల్క్యా
కారంబులు ధరియించిన
శ్రీరమణుఁడ వీవె కావె! శృంగారనిధీ! ౫౮

మ॥ రసనాయుగ్మసహస్రముం గలిగి సర్పస్వామి వేనోళ్ళ నీ
యసమప్రౌఢచరిత్రముల్ వినుతి సేయం బూని తా నంతటం
బస లేకుండఁగ సెజ్జ యై గొడుగు నై భద్రాసనం బయ్యె; నే
రసనం గల్గితి నొక్కఁడే; యెటులు నిం బ్రార్థింతు విశ్వాత్మకా! ౫౯

కం॥ అనుచున్ వినుతించిన విని
వనమాలి నృపాలుఁ జూచి వార్షికఘనగ
ర్జనసన్నిభబంధురస
స్వనమున నిట్లనుచుఁ బల్కె సదమలకృపతోన్. ౬౦

కం॥ ఓనరవర! నీ వెవ్వఁడ
వీనగగహ్వరము సొరఁగ నేటికి నీకుం?
మానవరూపముఁ గనుఁగొన
కే నుందు మునీంద్రవృత్తి నిచ్చట ననినన్. ౬౧

తే॥ గీ॥ సకలమానవహృజ్జలజాతపీఠి
కాంతరాంతవాసమును గల్గి యబ్జనాభ!
మునిజనులవృత్తి కెల్లను మూల మైన
దేవతాసార్వభౌముఁడ వీవె కావె! ౬౨

కం॥ అనినఁ నీనామం బే
మని యడిగిన "రాముఁ"డందు రవనిజనంబుల్,
వనజోదర! నీపదయుగ
వనజంబులసేవ సేయ వచ్చితి ననినన్. ౬౩

కం॥ కరుణానేత్రాంచలములు
నరవరుపై నిలిపి శౌరి నగుమొగమున భూ
వర! నిన్నొకమా టడిగెద,
వెఱఁ గొందక దీనిఁ దెల్పు విమలమనీషన్. ౬౪

శా॥ సద్యఃఫుల్లవిశాలనేత్ర విలసచ్చంద్రాననస్య సౌందర్యజి
ద్విద్యుద్వల్లరిఁ గౌముదీస్మితఁ గనద్వేణీజితాంభోధరన్
హృద్యోదంచితనూత్న విస్ఫుటలసద్ధేమాబ్జహస్తోజ్జ్వలన్
మాద్యద్దంతిసమానయాన నలమేల్మంగాంగనన్ జూచితే? ౬౫

కం॥ చెలితో నే నొకమాటకు
నలిగితి; నీపర్వతమున కరుదెంచితి; నే
నిలఁ జాల నేమి సేయుదు
నలివేణిన్ విడిచినదిగ నవనీనాథా! ౬౬

కం॥ ఒకనిమిషం బొకదివసము,
నొకదివసం బొక్కనెలయు, నొకనెల యొకయేఁ,

డొకయోఁ డొక్కయుగంబును,
నొకయుగ మొకకల్ప మగుచు నున్నది సుమ్మా! ౬౭

చ॥ మధురిమధూర్వహాధరి సమాధురిధారలఁ బల్కు పల్కినన్
మధురశరాసనఘోటకసమంబు; విధుంతుదవేణి పాడినన్
ప్రథితవనప్రియాఽవళిసమంబు; మదద్విపయాన పిల్చినన్
విధికృత మేమొ! కాని యల వీణెలతో సరి సేయఁగాఁ దగున్ ౬౮

కం॥ అఘనకుచకచమేచక
మే ఘన మని సమము రాక మిహిరాపత్య
శ్రీఘనధుని భువిఁ బాఱెను,
మేఘము దివి కేగెఁ బొగడ మెలతను దరమా! ౬౯

కం॥ తనచే నాచే రెండును
నొనరఁగ మత్పదమునందు నొక్కటి నిలిచెన్
వనితాముఖగళపదసమ
మును గాలే కబ్జములును మూఁడు నృపాలా! ౭౦

తే॥ గీ॥ కాంతకనుదోయి కెన గాక చింత నొంది
కంధరాద్వయసఘనకబంధములను
నొక్కరాజీవమును నిల్చి యొకటి నిండ
మునిఁగి తేలుచు ఘనతపంబును నొనర్చె. ౭౧

చ॥ ఉదధిజ పుట్టినప్పుడె సముజ్జ్వలనామము శ్రీ యటంచు నీ
మదగజయానకే తగు సుమా! యని పార్శ్వములందు శ్రీలఁ దా
ముదము దలిర్ప గుర్తులు సముద్రుఁడు వ్రాసినచంద మొప్పె నా
ముదితశ్రుతిద్వయంబు సుకపోలములన్ సిరి నింపఁ జేయుచున్. ౭౨

చ॥ మగువసుధారసాధరసమప్రభ నొందెద మంచుఁ గెంపులున్
బగడములున్ బ్రివాళము లపాస్తరుచిత్వము నొంది నిల్వఁ చె
క్కుఁగఁ బడి, తంతుసంతతులకట్లకు లోనయి, నేల వ్రాలె; స
య్యభిగణితరూపగౌరవమహాద్భుతసంపద చెప్ప శక్యమా! ౨౩

సీ॥ పణతిముఖము మహాపద్మసంకాశంబు,
సతినేత్రములు పద్మసన్నిభము లు,
చంద్రాఽస్యకంఠంబు శంఖసమానంబు,
రమణిజంఘలు మకరములఁ బోలుఁ,
గామినిపాదముల్ కచ్ఛపసమములు,
కోమలిదంతాఽళి కుందపాళి,
బాలికకచములు నీలోపమానంబు,
లమరఁగా నిధిసప్తకమువిభూతి

తే॥ గీ॥ సంగములఁ బూనియును ముకుందాభిధాన
నిధినిఁ దనయందుఁ బూనదు నీరజాక్షి,
వర 'ముకుంద' నామమున నేఁ బరఁగు చునికి;
స్త్రీలు వరుపేరు నుడువను సిగ్గువడరె? ౨౪

తే॥ గీ॥ వజ్రహాగాన్వితం బైసవనితకుచయు
గంబుతోడను దుల్యంబు గాఁ దలంచి
వజ్రనిర్భిన్న మై నగవ్రాత మిలను
గూలి, ధృతి దూలి, గతి మాలి, జాలి నొందె. ౨౫

కం॥ నిజమె కద! కాను సన్నము
గజయానకుఁ గల్గి యుంట, కచకుచజఘన

వ్రజనిజభారముచే న
య్యజకృత మది యేమొ! తాళు టది నిజమె కదా! ౨౬

క॥ కాంచినిఁ గాంచిన నాసతి
కాంచినిఁ గాంచినసమంబె కద! హస్తిగిరి
ప్రాంచితగతిఁ గుచగౌరవ
చంచద్విభవవిలాససహితం బగుటన్. ౨౭

క॥ కల నైనఁ గాని న న్నా
జలజాఽయతనేత్ర పాయఁ జాలక వక్ష
స్థలమందే యుండును; నా
లలనను నేఁ జూడ కెట్టులను నిల్తు నృపా! ౨౮

ఉ॥ రామవసుంధరాఽధిప! మరాళవిరాజితయాన యిందిరా
రామకు నిర్నిమిత్త మపరాధము సేసినపాప మిప్డు నన్
గామశరస్వరూప మయి గాసిలఁ జేయుచు నున్న దయ్యా! యా
మామహిళావతంసము నమందగతిన్ జని తోడి తే గదే! ౨౯

మ॥ అనుచున్ గేశవుఁ డాన తిచ్చిన నమందాఽనందచేతస్కుఁ డై
మనుజాధీశుఁడు వల్కె ని ట్లనుచు నామాంమానిసిరత్న మే
జనమాత్రుండను నాకు నెవ్విధము సాక్షాత్కార మౌ; నైన నా
మెను వై కుంఠముఁ బోయి పిల్వఁగను స్వామీ! నేను శక్తుండనే! ౩౦

వ॥ అనిన రమాధవుండు క్షమాధవున కి ట్లనియె. ౩౧

పంచచామరము॥ నృపాలచంద్ర! నన్ను బాసి నిల్చి యుండ నోపునే!
క్షపాదినంబు లెంచ కీరసాప్రదేశమందుఁ దా

నపారమోహమానసాబ్జ యై పయోధికన్య దీ
ద్వీపాధిరాజయాన మద్గవేషణం బొనర్పదే? ౧౨

తే॥ గీ॥ కాన నీ వేగి భూమిలోఁ గాననములఁ
బురములందును మునులకాపురములందు
వెతకి తోడుక రమ్ము! యీ వెతకుఁ జాల
జాలి నొందెద; నిఁక నోర్వఁ జాల నయ్య! ౧౩

చ॥ అని తన వ్రేలిముద్రిక నృపాగ్రణిచేతికి నిచ్చి పచ్చవి
ల్తునివిషజాతతీవ్రతరదుస్తరశాతమహోగ్రబాణసం
జనితకరాళకీలలు రసాధవ! యోర్వఁగ లేను; ముద్ర యీ
వనితకు నిచ్చి తోడుకొని వచ్చిన నీ కొనఁ గూడుఁ బుణ్యముల్. ౧౪

కం॥ అనినంతనె నృపవర్యుఁడు
వినయంబున హరికి మ్రొక్కి వీడ్కొని చని యం
జనగిరినికటంబునఁ గల
వనజాకరతీరభూమివనముల నెల్లన్. ౧౫

కం॥ వెతకుచుఁ జని ముందట నొక
వితతోజ్జ్వలవిస్ఫుటారవిందామందా
యతజలజాకరమును భూ
పతి గనుఁగొని విమలసలిలపానేచ్ఛఁ జనెన్. ౧౬

శా॥ ఆ కాసారసమీపభూమిని వయస్యారత్నముల్ గూడి నా
ళీకావాసవిలాసినీమణిని జాలిన్ దూల లాలించున

స్తోత్రాఽరావము నాలకించి సతు లిచ్చో నెవ్వరో? యిందిరా
రాకారాజనిభాస్య యేమొ! యిటకుం రాఁ బోలు నంచుం జనెం. ౭౭

కం॥ అంతట వచ్చెదుపృథ్వీ
కాంతుని శ్రీకాంత గని యకారణ మిత్రఁ డీ
కాంతారమునకు వచ్చునె!
కాంతునిపనుపుననె వచ్చెఁ గావలె ననుచున్. ౭౮

మత్తకోకిల॥ రాజచంద్రునిరాకఁ గాంచుచు రాజసోదరియున్ సఖీ
రాజవక్త్రను జూచి యిట్లనె రామ! యెవ్వరో! కాని స
ద్రాజసన్నిభ తేజుఁ డీతనిరాక యెందుకో? సౌరరా
డ్రాజభక్తనిభప్రభావవిరాజమానుఁడు చూడవే! ౭౯

చ॥ సనకసనందనాఽదివరసంయమివర్యులలోన నెవ్వఁడో!
ఘనుఁ డటు గాక యుండిన నఖర్వసుపర్వమునీంద్రచిహ్నముల్
మనుజుల కేల కల్గు? ననుమానము లే దితఁ డచ్యుతాంఘ్రిజీ
వనరుహభక్తుఁడే! నిజము; వారిజనాభుఁడు పంపెఁ గావలెన్. ౮౦

కం॥ అని యివ్విధమునఁ జెలిలో
ననుచుండఁగ భూవరుండు నల్లన నికటా
వనికిన్ జనినను గని శ్రీ
వనితామణి వల్కె నిట్లు వసుధాఽధిపుతోన్. ౮౧

కం॥ పేరేమి? నిన్ను జూచిన
ధారుణిపతి వనుచుఁ దోఁచె ధరణీస్థలిలో

మారమణునిఁ జూచితివే!
కూరిమితోఁ జెప్పుము వేఁడుకొనియెద ననినన్. ౯౨

కం॥ నా పేరు 'రాముఁ' డందురు
భూపతికులజుండ; దేవపూజ్యుం డదుగో!
నీపెనిమిటి గలఁ డమ్మా!
యీపర్వతగహ్వరమున నిందునిభాఽస్యా! ౯౩

కం॥ అని హరి తన కిచ్చినయా
ఘనమణిసంచయయుతోర్మికను నిందిరకున్
వినయంబున నొసఁగుచు నా
జనపాలుఁడు సాఁగి మ్రొక్కి సన్నిధి నిలిచెన్. ౯౪

ఉ॥ ఆనవరత్ననూత్నఘటితాంచితకాంచనచంచదూర్మికన్
మానలినాక్షి గైకొని జనార్దనునంగుళిభూషణంబ! యా
పీనతురంగపుంగవుఁ డహీనశయానుఁడు లెస్స యుండెనే?
తా నెట నున్నవాఁడో! యిఁక దాఁపక తెల్పవె! నిన్ను వేఁడెదన్. ౯౫

చ॥ హరి నిను వ్రేల నుంచుకొని యంబుధిలో వటపత్రతల్పమం
దరుదుగ మ్రాళ్ళక్రిందఁ దనహస్తముఁ జేరిచి పవ్వళించున
త్తఱి భవదీయసంగమునఁ దా జలరాశివతంసుఁ డమ్మెయిన్
ధరణి 'సముద్రుఁ' డంచు నభిధానము నందెను ముద్రికోత్తమా! ౯౬

వ॥ ఇవ్విధంబున నమ్ముద్దుటుంగరంబును గరంబు వినుతించి కన్నుల నొత్తి
కొని చెక్కుల హత్తించి యక్కునన్ జేరిచి యక్కవలయాక్షి
మిక్కిలిమక్కువతో ని ట్లనియె. ౯౭

శా॥ నే నే మంటి విధాతృతాత? నపుడున్ నీవే కదా! సాక్షి తా
నే నామీఁద దయావిహీనమతివై నిష్కారణంబే ననున్
దీనత్వంబునఁ గుందఁ జేసెఁ గదవే! దివ్యోర్మికారత్నమా!
నే నేరీతిఁ దరింతు మన్మథశరాగ్నిస్ఫారకీలాఽఽవళిన్? ౯౮

కం॥ అని మఱియు రాజపుంగవుఁ
గని నీరేజశయన యనఘా! నిను ‘నే
మను’ మని హరి దాఁ బనిచెను
వినిపింపు గదయ్య! రామవిపులాఽధిపతీ! ౯౯

కం॥ దానేనసూను! సూనవి
తానేషుసమానరూప! ధరణీభృన్మౌ
ళీనాతిధీర! ధీరజ
నానూనసరోజషండహారి! హరిశౌర్యా! ౧౦౦

కం॥ శేషాహిరాజశయనువి
శేషాంచితవార్తఁ దెలిపి చిత్తాంబుజసం
తోషముఁ గావించితివి వి
శేషగుణకలాప! రూపజితసుమచాపా! ౧౦౧

కం॥ నిను గన్నతల్లిఁదండ్రుల
ఘనతరపుణ్యప్రభావగరిమం బిలలో
వినుతింపఁగ ననిమిషవర
వనభవభవభవుల కైన వశమె? నృపాలా! ౧౦౨

శా॥ అన్నా! రామనరేంద్రచంద్ర! హరి యే మన్నాఁడో! కా నన్ను ర
మ్మన్నాఁడా? దయతోడఁ దెల్పఁగదవయ్యా! వేఁడెదన్ నిన్ను నా

యన్నా! నీవుయశోధురంధరుండ వై యశ్రాంతి మీస్వామి శ్రీ
మన్నారాయణపాదభక్తిఘనసామ్రాజ్యుండ వై యుండుమా! ౧౦౩

కం॥ రమ్మనెనా? నాదే నే
రమ్మనెనా? తనకు నాకు రమణుం డీక దూం
రమ్మనెనా? నను మణిహా
రమ్మని హరి తనభుజాంతరమ్మునఁ గొనునా! ౧౦౪

వ॥ అనిన రమాకాంతకు క్షమాకాంతుం డిట్లనియె. ౧౦౫

కం॥ అమ్మా! నిన్నుఁ రమ్మనె
నమ్మా! యామాధవుండు ననుమానము లే
దమ్మా! మదిలో నిజ మను
కొమ్మా! నామాట నమ్ముకొమ్మా! కొమ్మా! ౧౦౬

కం॥ రావమ్మా! పోవుద మిఁక
నీవల్లభుఁ డెదురు చూచు నీరాకకు నై
భావభవాంబక పీడిత
భావుం డై; వేగ పద వె! పదవుల సుదతీ! ౧౦౭

వ॥ అనిన రమాదేవి యిట్లనియె. ౧౦౮

కం॥ వనమాలి "నాకు ననపా
యినివి నిన్నుఁ బాసి యుండ నిది నిక్కము గా
మనమున నమ్ము" మటని నను
దనయెదఁ జేర్చుకొని మాటఁ దప్పినమీఁదన్. ౧౦౯

తే॥ గీ॥ ఏమి సేతును? నే నిఁక రామభూప!
దైవ మింతైన దయ లేక తప్పు లేని

మాట చేపట్టి నన్నొంటిపాటు విడిచి
చనియె నిఁక నేను వచ్చినఁ జక్క నగునె? ౧౧౦

తే॥ గీ॥ అనుచు నీరీతిఁ బల్కి యవ్వనజభవన
మనుజవరునకుఁ దనచేతివనజ మిచ్చి
"దనుజహరునకు నొసఁగుచుఁ దనుజవనజ
ఘనశరాఽళికి నోర్వ లే" ననుచుఁ జెప్పుమ! ౧౧౧

వ॥ అని యివ్విధంబున నిందిరాదేవి పల్కిన "శ్రీమన్నారాయణుండు నన్ను
మన్నన సేసి యక్కన్నియ యెందున్న వెదకి తోడుక ర" మ్మనియె;
నిప్పు డీయమ్మ రాను సమ్మతింపక "కరిమ్మత్రి నూరక పొ" మ్మను
చున్న "దమ్మాధవునకు మనంబు సమ్మతంబు గా నెవ్విధంబునఁ
జెప్ప వలయు" ననుచుఁ జెంతఁ జింతాఽఽక్రాంతుండై నిలుచున్న
భూకాంతునకు శ్రీకాంత వెండియు ని ట్లనియె. ౧౧౨

చ॥ మనమునఁ జింత నొంది యనుమానము సేసెద వేల నయ్యా! నీ
వెనుక నె వత్తుఁ గాని యరవిందదళాక్షుఁడు తప్పు లేనిదే
నను విడనాడి మాఁగనళినప్రదరంబుల పాలు సేసి తాఁ
జనె నిఁక నేను వచ్చిన ననహ్యత నొందఁడె యిప్పటంతకున్. ౧౧౩

తే॥ నీవె పో నయ్యా! పోయి "నాచేర మేమి?
తప్పు లేనిదె మదనాగ్ని కొప్పగించి
చనితివే. మాయదయ చాలు చాలు ననుచుఁ,
దోయజాఽలయ మిముఁ జాల దూఱె" ననుమ! ౧౧౪

కం॥ అని యివ్విధమునఁ బల్కిన,
జననాథుఁడు మ్రొక్కి లేచి శశ్వద్భక్తిన్

జననీ! నీయాజ్ఞను నేఁ
జనియెద సెల వొసఁగు మనిన జలజజ యనియెన్ ౧౧౫

కం॥ ఈసారిమాత్రమునకున్
వేసారక పోయి రమ్ము వేగిర మిఁక నో
భాసురగుణరత్నాకర!
దాసావనధుర్యునకును దండము సెప్పుమా! ౧౧౬

చ॥ అనిన మహాప్రసాద మని యబ్జముఁ గైకొని సత్వరంబునన్
జనియె హిరణ్యభూమిధరసన్నిభ మై తనరారు చున్నయం
జనగిరిత్రోవఁ బట్టి; మును ద్వారకి నారదమౌనిచంద్రుఁ డా
యనిమిషసూన మిచ్చుటకు నంబరవీధిని వచ్చినట్టులన్. ౧౧౭

ఉ॥ ఆనరనాథపుంగవుఁడు నబ్జముఁ గైకొని పోవు చుండఁ ద
త్సూనమనోజ్ఞవాసనఁ గిశోరసమీరణుఁడు గొంచుఁ బోయి యా
దానవవైరిసన్నిధి నుదారతఁ జేర్చినయంతలో "రమా
మానిని వచ్చె నిక్క మనుమానము లే దిఁక" నంచు దిగ్గునన్, ౧౧౮

ఉ॥ లేచి సమస్తదిక్కులఁ జలీకృతపక్ష్మ విశాలనేత్రుఁ డై
చూచి రమావిభుండు నిజసుందరిఁ గానక యేమిమాయయో!
తోఁచదు, భామహస్తగతతోయజసౌరభ మెట్లు వచ్చె? నేఁ
జూచినఁ గాన రా దెచటఁ; జోద్య మి దేమొకో! యంచుఁ జింతతోఁ

౧౧౯

సీ॥ 'తనతల్లి నెడఁ బాసి చనె' నంచు మదనుండు
వనజాస్త్రములఁ బూని వచ్చె నేమొ!;

పద్మవాసనఁ గొని పద్మాశుభం బెటిఁ
గించ మారుత మేఁగుదెంచె నేమొ!;
సతి నన్ను వెదకుచుఁ జనుదెంచి యీమహా
శిఖరిసమీపంబుఁ జేరె నేమొ!,
పిలిచినఁ దా రాక పృథ్వీశుచేతికి
లచ్చి నలిన మీయఁ దెచ్చె నేమొ!

తే॥ గీ॥ రాకయుండిన నీనరలోకమునకు
మాకరాంభోజకంజాత మేకతమున
వచ్చెనో కాని తెలియ దీవార్త యనుచు
నుండి నృపుఁడు దవ్వుల వచ్చు చుండఁ గనుచు. ౧౨౦

క౦॥ ఏ మనె? నే మనె? నయ్యా!
రామావనిపాల! వేగ రా గ మ్మబ్జా
తామలగృహ యే మనె? ని
న్నే మను మనె? మఱియు నన్ను నే మనె? నయ్యా! ౧౨౧

సీ॥ కుశలమా! రమకు మాకుశలంబు నడిగి నీ
కు సెల విచ్చెన! బుద్ధికుశలధుర్య!
రమణి, మత్కాంతహారమణి, "శ్రీహరిదె నే
గ" మని దూఱెనె! ధరారమణసింహ!
రాజీవసద్మ, తారాజీవితేశాఽస్య,
రాజీవ మంపెనా! రాజరాజ!
దరి లేఁ విరహాబ్ధిదరిఁ జేరు టెట్లు? సుం
దరి రాక యున్నఁ జౌదరికుమార!

తే॥ గీ॥ పుండరీకాక్షి నాదండ నుండకున్నఁ
గాండజాతాస్త్రకాండప్రకాండములకు
బెండువడి గుండె సెదరక యుండు టెట్లు?
మండలాధీశ! యేది వేదండగమన? ౧౨౨

కం॥ అని యివ్విధమునఁ బలుకుచుఁ
దనరాకకు నెదురుసూచు తార్క్ష్యధ్వజు చెం
తను జేరి మ్రొక్కి యిట్లనె
వనజము చేఁ బట్టి రామవసుధాఽధిపుఁడున్ ౧౨౩

కం॥ దేవా! నీయాజ్ఞను జని
శ్రీవనితను జూచి నీవు సెప్పినయట్లా
దేవికి నుంగర మొసఁచు
రా నమ్మా! 'నీవిభుండు ర మ్మనియె' ననన్ ౧౨౪

కం॥ మనమునఁ దన్ను విడిచి చనె
నను ఖేదము, పిలువఁ బనిచె నను మోదము, రెం
డును బెనఁగొన వనజేక్షణ
కనుఁగవ నులివెచ్చనీరు గ్రమ్మఁగ ననియెన్. ౧౨౫

శా॥ అయ్యో! బూటక మేల? శౌరి నను ర మ్మన్నాఁడె! నేఁ జెల్లఁబో;
నయ్యో! యెక్కడిజోలి; నీ వెవరొ! యీయాశ్చర్య మే మందుఁ; దా
నయ్యో! నాయెడఁ గోపగించి దయ రవ్వంతైన లే కిప్పుడే
యియ్యారణ్యముపాలు సేసి చని నేఁ డేలాగు నన్ ర మ్మనెన్ ౧౨౬

కం॥ తలిదండ్రులనా! యెఱుఁగఁడు,
కులగోత్రముఁ దెలియఁ డతఁడు, గుణహీనుం డై

చలపోరి పుణ్యజనముల
బలిమిని విధియించు గతినపాకియు మఱియున్. ౧౨౭

సీ॥ 'మేనమామ' యని యించుకైన లో నెంచక
కంసభూపాలుని హింస సేసె;
స్త్రీ, బాల, యనియెడుచింత యింతయు లేక
తాటకగాత్రంబుఁ దఱిఁగి వేసెఁ;
దనపాదభక్తిసంతతపారవశ్యుఁ డౌ
ప్రహ్లాదుతండ్రిరూపంబు మాపె;
బాలకుం డని మది భావించి చన్నీయఁ
బోయినపూతనప్రాలు పడంచె;
తే॥ గీ॥ బిచ్చ మడిగిన లే దన కిచ్చె బలియు
నతనిఁ బాతాళగతముగా నణఁగ ద్రొక్కె;
నింతనిర్మోహ దేవున కేలఁ గరుణ
గల్గు నామీఁద నిది వింత గాక! యనుచు. ౧౨౮

తే॥ గీ॥ చంద్రబింబాఽస్య నిను జాల చాల దూఱి
"రాను బొమ్మిఁకఁ దనచేతిరవ్వ కోర్వఁ
జాల; హరిపొందు చాలింపఁ జాలు" ననుచు
ఆజ్ఞ మిచ్చెను మీ కి మ్మటంచు నిదుగొ! ౧౨౯

మ॥ అనినన్ బంచశరమ్ము లొక్కమొగి నిష్ఠ్వానంబునన్ గూర్చి మ
జ్జననిన్ బాసితి వంచు మారుఁడు మనస్తాపంబుతో నేసినన్.
వనజాతాక్షుహృదబ్జమున్ దగుల సర్వజ్ఞుండు నై మూర్ఛఁ జెం
దినచందంబున దివ్యశయ్య నపుడున్ దేహంబుఁ దాఁ జేర్చుచున్. ౧౩౦

ఉ॥ హా! యని కన్ను మూయు; నహాహా! యని నవ్వు, నిఁ కెట్లు సేతు న
య్యో! యని మోము వంచు; మన సోర్వ దహా! యని చింత నొందు;నా
హా! యని వేగ లేచుఁ; జెలియా! యని దిక్కులు సూచు; వేగ రా
వే! యని పిల్చు; నుస్సు రను; వేసరుఁ;దా శయనించుఁ జాన్పనన్. ౧౩౧

కం॥ హరి యివ్విధమునఁ గేవల
నరుచందము వెతల నంది సరనాథునిచే
సరసీరుహమున్ గైకొని
కర మరుదుగ నిట్లు వల్కెఁ గమలముతోడన్. ౧౩౨

సీ॥ దర్పకోద్దండదోర్దండమండితకాండ!
కాండరుడ్జాండాఽదికారణాంబ!
తతమె[illegible]యుతవిరాజితమహోన్నతహంస!
హంసోదయైకరిరంసహృదయ!
భవశిరోభవధునీభవనవాంబుజరాజ!
రాజానుజాతాతిరమ్యధామ!
మధురసన్మధురసోన్మదయుక్తబంభర
భరణ! విభ్రాజితభర్మగర్భ!

తే॥ గీ॥ శారదా, శార, శరదభ్ర, చంద్ర, చంద్ర,
చంద్రికా, సాంద్రచంద్రోప, లేంద్రసామ
జేంద్ర, నిస్తంద్రభుజగరాజేంద్ర దేహా!
లసదమితశుభ్ర దేహోపహాసనధామ! ౧౩౩

కం॥ కమలాంకవదనకాతర
కమలాక్షినిభాక్షివిమలకమలాఽలయశ్రీ

కమలకు శుభమే కద! యో
కమలాన్వయకమలరాశికమలవిరోధీ! ౧౩౪

మ॥ రమ నీయందు జనించినందువలనన్ రంజిల్లు నీపోలికల్
విమలాఽస్యాక్షికరాంఘ్రియుగ్మములు భావింపంగ నాకన్నులన్
గమలాదేవినిఁ జూచినట్ల యగు ని ట్లన్యోన్య నిక్కంబు సం
భ్రమ మందెన్ జుమి! నాహృదబ్జ మిపు డో గాజీవరాజీశ్వరా! ౧౩౫

కం॥ చక్రాంగప్రియమవు గద!
చక్రాంకుఁడ సుమ్మీ! నేను సరసీరుహాభూ
చక్రాధిప! న న్నాశ్రీ
చక్రస్తనిఁ గూర్చి ప్రియము సల్పం గదవే! ౧౩౬

కం॥ అని వనజము నివ్విధమున
వినుతించి మురాసురారి వేసరి చింతా
వననిధినిమగ్నచేతో
వనజుం డై రాజువదనవనజముఁ జూచెన్.

ఆశ్వాసాంతము.

మ॥ రవిపంశార్ణవసోమ! సోమసవభుగ్రాజాబ్జభూ[illegible]
స్తవనీయోజ్జ్వలపాద! పాదతలమోసాన్యా[illegible]!
నివరాంభోరుహపాణి! పాణిధృతినిర్ణిదా[illegible]వర ద్వేషీ!
జవిదారోద్ధతపత్రి! పత్రివరరాజత్సైంధవాఽరోహణా! ౧౩౮

ఉత్సాహ॥ ఖరసురారివరవిదార! కలితసారకాంచనో
త్కరనిశారదశశతారదరకరారవింద! సా
గరగభీర! నగసుధీర! ఘనవిసారకేతుసుం
దరశరీర! హారశరాసదళనశూర! భూవరా! ౧౩౬

గద్య.

ఇది శ్రీరామచంద్రపదారవిందమరందరసాస్వాదనతుందిలేందిందిరాయమానమానసతూముపంశక్షీరపారావారరాకాసుధాకర రామక్ష్మాపాలసుపుత్రపవిత్రచరిత్రాక్షీణాంధ్రగీర్వాణచణ రామచంద్రావనీపాలవిరచిత శ్రీమదలమేల్మంగాపరిణయం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము సంపూర్ణము.

ఓం

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీకోసలరాట్తనయా
లోకనవికచాబ్జ! శోకలోచన! విలస
త్ప్రాకాహితలోకాహిత
లోకాహితఖగేంద్ర! సకలలోకనరేంద్రా! ౧

తే॥ గీ॥ అవధరింపుము! యటమీద సజ్జనాళి
యేమి సెప్పెను! సురసంయమీశ్వరునకు;
వినఁగ నవి మాకు వివరింపు విస్తృతముగ
సూత! సముపేతహరికథాఖ్యాతచరిత! ౨

క॥ అన సూతుఁడు శౌనకముఖ
మునికులతిలకులను గాంచి ముదితాత్ముండై
"వనజోదరుదివ్యకథల్
విన వలసితిరేని మీరు వినుఁ"డని పలికెన్. ౩

ఉ॥ రామధరాధినాయకుని రాజనిభాస్యముఁ జూచి శౌరి "నేఁ
బామును బట్టెదన్, జ్వాలను బట్టెద, సంగజునైనఁ గొట్టెదన్,
భామరో! నిన్ను బాయ నని బాసలు సేసెద నంటి"నంచు నా
శ్యామకుఁ జెప్పి పిల్వు మొకసారికి వేఁడెద నిన్ను భూవరా! ౪

మత్తకోకిల॥ అనుచు నాసతి యిచ్చినన్ సిటలార్పితాంజలిబంధుఁడై
మనుజనాయకుఁ డిట్లు పల్కె నమందవాగ్విభవంబునన్

దనుజమర్దన! యివ్విధంబున దాసునిన్ బ్రితిమాలఁగాఁ
జనునె? నీ విపు డాన తిచ్చిన సత్వరంబున నేగెదన్. ౫

కం॥ మీయాజ్ఞోల్లంఘనమును
జేయఁగ నే నెంతవాఁడ శ్రీవర! మును నేఁ
బోయిన రా ననెఁ గద! "వేం
చేయఁగవలె మీ రె యటకు శీఘ్రం" బనినన్. ౬

మ॥ హసనాంచన్ముఖుఁ డౌచు దైత్యమథనుం డాహ్లాది యై యిట్లు నే
నసమాస్త్రింబకు బాధ కోర్వక నితాంతార్తన్ సక్తి మై వత్తునే
నసమానోజ్జ్వలబుద్ధిధుర్య! విన వయ్యా! యీకరామండలిన్
రసికుల్ విన్నను రామ రామ! నగరా! రామావనీపాలకా! ౭

కం॥ అటు గనుక నీవె చని యా
కుటిలాలకతో "మహోగ్రకుసుమాయుధదు
ర్ఘటపటుశరపీడితహృ
త్పుట మిఁక నెటు లౌనొ? చూచి పొమ్మనె" ననుమా!. ౮

చ॥ అనిన నమస్కరించి దరహాసమనోజ్ఞముఖారవిందుఁ డై
చనియె నదభ్రవేగజితసౌరభవాహుఁడు నై ముదంబుతో
జనవరుఁ డచ్యుతాంఘ్రియుగసారసభక్తినియుక్తనైజహృ
ద్వనజవికాస మొంద వనవాటికి నిందిర యున్న చోటికిన్. ౯

ఉ॥ పోయి సరోజమందిరకు భూవరుఁ డచ్యుతపాదనిశ్చల
స్థాయదవారతోత్కలితభక్తిహృదబ్జుఁడు మ్రొక్కినన్; హరి

ప్రేయసి గారవించుచు "సరీసృపవైరితురంగుఁ డే మనెన్?
నాయెడ నలిగినాఁడో? కరుణాపరుఁడై నను బిల్వ నంపెనో? ౧౦

కం॥ బొంకిన నఘ మనుచును బుధ
శంకరు లను చుండ వినవె! జననాయక! మీ
నాంకగురుం డే మనెనో?
బొంకక నాతోడఁ దెల్పి పుణ్యముఁ గనుమా!" ౧౧

కం॥ అన విని జననీ! నీ విటు
లనఁ దగునా! దాసజనుని; నచ్యుతునావే
దన యే మని చెప్పుదు? "రా
నని నిందిర"యనిన మూర్ఛ నప్పుడె చెందెన్. ౧౨

ఉ॥ అంతట మూర్ఛఁ దేరి నరకాంతకుఁ డల్లన జేతులన్ ధరా
కాంతపయిన్ ఘటించి తనుకంపము నొందఁగ లేచి "యింక నే
నెంతకు నోర్తుఁ గంతుపిత శేషుపితాననితాంతతాపసం
క్రాంతహృదబ్జ? మెట్లొ దయ గల్గినఁ గన్నులఁ జూచి పొ"మ్మనెన్ ౧౩

చ॥ "నిజముగ నేఁటినుండి యిఁక నిన్నెడఁ బాయను నమ్ము"మంచునా
గజగమనాలలామకును గట్టిగఁ దెల్పుము; "నమ్మకున్నఁ బ
ణ్యాజనచయఘ్నకిల్బిషము నందెద"నం చను; మిందు కాసతీ
వ్రజమణి యొప్పకున్న "వనవాసము వ్రాసిన"దంచుఁ బల్కుమా! ౧౪

వ॥ అని మఱియు నిట్లనియె. ౧౫

తే॥ గీ॥ నిక్క మీమాట మాయమ్మ! నీవిభుండు
నీవు రాకున్న నిమిషంబు నిల్వఁ డచట

వచ్చు నీచెంత కిప్పుడె మచ్చెకంటి !
జాగు సేయక రావమ్మ! వేగముగను. ౧౬

క॥ అన విని "పుణ్యజనంబులు"
ననఁగా విను యాతుధాను లయ్యా! నృపాలా!
"వన" మనఁగా నుదకంబును;
హంసననివాసముల కతని కవి యోగ్యము లే ౧౭

క॥ "మాధవుఁ" డనునామము మా
యాసవుఁ డై యునికిచేత నన వలసెఁ జుమీ!
యీధారుణి వేధస్సమ
మేధానిధు లతనిమాయ మిఁచఁగ గలరే! ౧౮

చ॥ ఇతరజనవ్రజంబు ధరణీశ్వరచంద్ర! "దరాదిశోభితా
యతకరిరాట్కరోపమభుజార్గళభూరితరప్రతాపని
ర్జితమహితామరాహితవరేణ్యుఁ" డనంగఁ బ్రసిద్ధుఁ డైనయ
చ్యుతుఘనమాయ దాఁటుటకుఁ జోద్యము గాదఁటె! యెన్నిభంగులన్
౧౯

తే॥ గీ॥ రామభూమీశ! హరిమాయ లేమి సెప్ప
నద్భుతంబులు; "సర్వజ్ఞు లైనయట్టి
మునుల నెల్లర మోహితాత్ములుగఁ జేసె"
నన్న నెవ్వరివశ మగు నన్న! యానిన. ౨౦

క॥ లే దమ్మా! "హరి మిథ్యా
వాదుండును గాఁడు, సత్యవాక్యుం" డనుచున్

వేదంబులు వలుకును; మీా
పాదంబులతోడు పిలువఁ బనిచెను నిన్నున్. ౨౧

మ॥ నను జాలన్ బ్రియవాక్కులన్ బిలిచి శ్రీనాథుండు "నాయన్న! నా
వనితన్ దోడుక రమ్ము పొ" మ్మనిన నవ్వా! వచ్చితిన్, నీవు "రా"
ననుచున్ నన్ను నిరాకరించినను నే నచ్చోటి కేచందమున్
జనుదున్? "నన్ దయఁ జూచి ర" మ్మని నమస్కారంబుఁ గావించినన్ ౨౨

మ॥ శతపత్రాంచితపత్రలోచనము లాక్ష్మా జానిపై నిల్పి యో
క్షితినాథేశ్వర! నీమనోదృఢత, నీశీలంబుచే, నీమహా
ద్భుతనిశ్చంచలభక్తి, మెచ్చితిని; నీతోఁ గూడ నే వత్తు; న
చ్యుతుఁ డే మన్నను నీదె భారము సుమీ! క్షోణీసతీసాక్షి గాన్ ౨౩

కం॥ అ… లేచి దిగ్గుమని యా
వనజాలయ చెలులు రామవసుధాధిపుఁడున్
దనవెంబడి రాఁగను సం
జనశైలారోహణంబు సల్పఁగఁ దొడఁగెన్. ౨౪

సీ॥ సెలయేటినీటిలోపల మోముఁ గని యుత్ప
లాంచితాబ్జం బని యందఁ బోవు;
మగటాల నూఁగారుజిగినీడ గన్పింపఁ
గాలాహి యని చాలఁ గలువడించుఁ;
గలుపరాచలుపమెట్టులఁ దోఁచుపదరక్తి
మము శోకనదము లన్ భ్రమ వహించుఁ;

దతసానుగత మైనతనులతాద్యుతిఁ గాంచి
హైరణ్యభూధరం బని తలంచు;
తే॥ గీ॥ యిందిరాకాంత హృదయేశసుందరాంఘ్రి
జలరుహార్పితనై జనుస్వాంత గాన
ముగ్ధచందానఁ దనతనూస్నిగ్ధరుచులు
దెలియఁ జాలక చనియెఁ గుత్కీల మెక్కి. ౧౫

సీ॥ కంఠీరవసమీపఘనసారతలువుల
నలరుచుండెడిమహాకిలభములను,
గాంచనసుమనికటాంచితాబ్జముమీఁదఁ
జెలరేఁగి విహరించునలికులముల,
సాంకవపరిమళాఽసన్నచంచద్బింబ
ఫలము లాసించెడిచిలుకగముల,
వల్మీకనిర్గతవ్యాళోగ్రభోగాగ్ర
ములఁ జెరించెడికోకములగణంబు,
తే॥ గీ॥ నచలమునఁ జూచి చనుచుండునటులనుండు
నడుము, తొడలును, నడుపంద, మడలుముక్కు,
వదన, పులకలు, గంధంబు, పెదవి, పల్కు,
నాభి, నూగారు, కుచములు శోభిలంగ. ౧౬

కం॥ ఇవ్విధమున నృపుతో నా
జవ్వని యచలంబుపైకిఁ జనుదెంచు నెడన్.
దవ్వులఁ గని ముసిముసినగు
నవ్వుచు హర్షించుచుండె నగధరుఁ డంతన్. ౧౭

సీ॥ ఇందిరాలపనారవిందంబు సెలఁగె గో
విందదృగ్రవిభానువితతిఁ జూచి;
కమలాసతీనేత్రకుముదముల్ వికసించె
స్వామిసుందరవక్త్రసోముఁ జూచి;
క్షీరాబ్ధిజావచఃకీర మానందించె
మాధవాధరబింబమహిమఁ జూచి;
శ్రీతరుణీమనశ్చాతకం బలరె శ్రీ
హరిదివ్యతనువారిధరముఁ జూచి;
తే॥ గీ॥ యీడు లేనట్టిమహాయనీడజార్వ
జడధికన్యలు సంతోషపడుటఁ జూడఁ
బుడమిఁజేఁ ద్రైనరాముఁడు పూర్వజన్మ
మునఁ దపం బేమి సేసెనో! మునివరేణ్య! ౨౮

కం॥ నారద! యీరీతిగ శ్రీ
నీరదనిభవేణి వోయి నీరజనాభున్
జేరి దరస్మితముఖవర
సారస మలరంగ మ్రొక్కె సదమలభక్తిన్. ౨౯

ఉ॥ నీజనకుండు, నీసుతుఁడు, నీయనుజన్ముఁడు, నీవు నెప్పుడున్
రాజితజీవనంబు నభిరామమహోజ్జ్వలసుందరత్వమున్
భ్రాజిత మావసువ్రజము భాసురసంపద లెల్లఁ గల్గుచున్
దేజము నొందుమీ! యనుచు దీవన లిచ్చె సరోజనాభుఁడున్. ౩౦

కం॥ సదయుం డై కరముల నా
మదవతి లేవంగ నెత్తి మందస్మితస

ద్వదనాంభోజాతంబునఁ
గుదినగొనఁగాఁ గౌఁగిలించుకొనిరి రమయుఁ. 3౧

ఉ॥ దేవ! మహానుభావ! నతదీనజనావళిఁ బ్రోవ దైవమే
నీవు గదా! యటంచుఁ గృతనిశ్చయ నై కలుషాత్మ లౌచు నీ
సేవ లెఱుంగ సట్టియవిశిష్టజనంబుల నెల్ల సత్కృపన్
గావవె! యన్న మాత్రమున నాయెడఁ గన్నడ సేయ న్యాయమా. 3౨

కం॥ నీమనసు రాక యుండిన
భామిని! యిది గూడ దనుచుఁ బల్కిన విననే
నామీఁదఁ గోపగించుచు
స్వామీ! న న్నొంటి విడిచి చనఁగాఁ దగునే; 33

ఉ॥ దుర్గమశైలసంయుతము దుస్తరభూరిగభీరనిమ్నగా
వర్గనిరర్గళోగ్రమృగవారవిహారభయంకరంబు నా
మార్గముఁ బట్టి వచ్చి యసమానగిరీంద్రముఁ జూచి యీనగాం
తర్గతకందరాంతరమునన్ విభుఁ డుండు నటంచు నమ్మిచున్. 3౪

తే॥ గీ॥ ఈమహాపర్వతసమీపభూమి నొక్క
కమలకల్హారకైరవకలిత మైన
విమలకమలాకరముఁ గాంచి ప్రమద మెసఁగ
నచట నుండఁగ సర్వాంసహావిభుండు. 3౫

చ॥ కరుణ దలిర్ప వచ్చి నను గాంచి నమస్కృతి సేసి "యమ్మరో!
హరి నిను బిల్వఁ బంపె" నని సాంజలి యై నను వేఁడ వచ్చితిన్;

బరమపవిత్రుఁ డీనృపునివల్లనె కాదె! భవత్పదాబ్జముల్
సరసిజనాభ! చూచితిని; సంతస మందితి వంత బాసితిన్ ౩౬

చ॥ అని విని కేశవుండు “తరుణాబ్జదలాక్షి! కృపాత్తచిత్త వై
ఘనకలుషాత్ము లైనజనకాండముఁ బ్రోవు” మటంచు వేఁడినన్
మనమున లేనికోప మొకమాటకుఁ గల్పన సేసి వచ్చినాఁ
డను సుమి! నీయభీష్టముఁ దటాలునఁ దీర్ప నృపాలుపాలికిన్ ౩౭

కం॥ ఏలా! యంచును శశినిభ
ఫాలా! మది జాలి మాలి పడకయు వినుమా!
జోలిని వినఁగా నిది కడు
మే లాయె నటంచు నన్ను మెచ్చవె! బాలా ౩౮

సీ॥ భక్తుఁ డై, వరతపోయుక్తుఁ డై, సంసార
ముక్తుఁ డై, మత్పదాసక్తుఁ డైన;
విహితుఁ డై, ఘనదానసహితుఁ డై, నిజయశో
మహితుఁ డై, కిల్బిషరహితుఁ డైన;
పూర్ణుఁ డై, గుణగణోదీర్ణుఁ డై, విద్యావి
కీర్ణుఁ డై, జ్ఞానవిస్తీర్ణుఁ డైన;
శాంతుఁ డై, మత్పరస్వాంతుఁ డై, వినయవి
శ్రాంతుఁ డై, సద్గుణాక్రాంతుఁ డైన;

తే॥ గీ॥ యీరసాధీశ కేసరిభూరిమహిమ
మెచ్చి వచ్చితి నిచ్చటి కిచ్చ వుట్టి;
యింక మన మిందు నుండినఁ బంకయుక్త
జనులు సేవించి ముక్తికిఁ జనుదు రబల! ౩౯

వ॥ అనిన ముదితాంతరంగ యై శ్రీదేవి యచ్యుతున కిట్లనియె. ౪౦

కం॥ శ్రీహరి! యీమాటకు సం
దేహము! యీరామనృపతిదివ్యోదారగుణ
వ్యూహము లభిరామంబుల్
మాహాత్మ్యము గల్గునితని మన్నింపు తగన్ ౪౧

చ॥ అన విని శౌరి రామవసుధాఽధిపుమీఁదఁ గృపాకటాక్షసం
జనితసుధారసంబు నెగఁ జల్లి "రసాఽధిప! నీదుకోర్కె ని
త్తును దగ వేఁడు" మన్న, నతితుచ్ఛమనోరథ మేల నాకు? నో
యనఘచరిత్ర! నీశుభపదాంబుజముల్ గనుఁగొంటిఁ జాలదే ౪౨

ఉ॥ ఐన మదీయహృద్వనజమం దొకకోర్కె యుండె; నిచ్చి స
న్మానుని జేసితేని బహుమాన మి దెవ్వరి? దయ్య! నీదెకా!
దీనశరణ్య! యంచు నతిదీనత వేఁడిన శౌరి సూచి యో
మానవనాథ! వేఁడు మనుమాన మిఁ కేటికి? నిత్తు నిక్కమున్ ౪౩

వ॥ అనిన ౪౪

కం॥ సన్నుతి సేసెద రమయును
బన్నగవరశయన! నీవుఁ బరిణయ మైనన్
గన్నులఁ జూడఁగ వేఁడుక
యున్నది నను గరుణఁ జూచి యొప్పవె! యనినన్ ౪౫

కం॥ బాలక! యీమదరోలం
భాలకయును నేనుఁ బరిణయం బాడినచో

నీలోకము మన్నిజరూ
పాలోకము సేయుటకును నర్హామె! చెపుమా! ౪౬

క॥ మనసునఁ గొద వేటికి? యిది
విని యాహ్లాదంబు నొందు వివరించెద; నీ
ఘనతర మగుచారిత్రం
బనఘం బై యొప్పుచున్న దది యెట్లన్నన్. ౪౭

సీ॥ అగణితపాంచరాత్రాగమంబునఁ గల
యర్థంబుఁ జెప్పెదఁ బార్థివేంద్ర!,
యస్మదర్చావిగ్రహంబులు నాలుగు
విధము లై యుండును బ్రథితముగను,
'నవి యెవ్వి' యన "స్వయంవ్యక్తంబు, దివ్యంబు;
సైద్ధంబు, మఱి మానుషంబు" ననఁగ,
నందు 'స్వయంవ్యక్త' మది మానిజవ్యక్తి;
యది దక్క నితరంబు లవనియందు

ఆ॥ వె॥ దివిజసిద్ధమనుజనివహంబు లెలమితో
దారు, జాతరూప, తామ్ర, రౌప్య,
శిలల నస్మదీయలలితవిగ్రహరూప
ముల నొనర్చి ముక్తిఫలముఁ గనిరి ౪౮

క॥ శిల్పిగణముఁ బిల్పించి య
నల్పార్చావిగ్రహముల నతివిమలముగాఁ
గల్పింపఁ జేసి నీసం
కల్పం బీడేర్చుకొనుమ! కడుమోదమునన్ ౪౯

చ॥ అన విని సంతసించి యచలాఽధిపవర్యుఁడు వాసుదేవ! నేఁ
జనియెద నాజ్ఞ యి మ్మనుచు సాగిలి మ్రొక్కినఁ బ్రీతితోడ నా
వనరుహనాభుఁ డాతనిని "వైళముగా నిజరాజధానికిన్
జని భవదిష్ట మేమి? యది సాంగముగా నొనరించు"మం చనెన్. ౯౦

వ॥ ఇట్లు భగవదాజ్ఞఁ గొని, ౯౧

కం॥ మానవవర్యుఁడు భక్తిఁ
బౌనఃపున్యప్రణామపరికలితుం డై
యానవినిర్జితఘనపవ
మానుం డై వేగ దిగియె మంజులనగమున్. ౯౨

కం॥ మును దా నచ్చట నిలిపిన
ఘనతరచతురంగబలముఁ గై కొని పురికిన్
జనియె, వనమాలితోఁ గడ
చినముచ్చట నాప్తతతికిఁ జెప్పుచుఁ బిదపన్. ౯౩

కం॥ తిరుకల్యాణమహోత్సవ
పరికరముల నెల్లఁ గూర్చి పరిశుద్ధులు నా
వరపాంచరాత్రవేత్తలఁ
బరమాహ్లాదమునఁ బిలువఁ బనిచి ముదమునన్. ౯౪

కం॥ "బహువాళ్లకు వచ్చితి" రని
బహుమానపురస్సరముగఁ బార్థివుఁడు దయా
సహితుం డై మణిభూషణ
సహితులఁ గావించి వారు సంతస మొందన్. ౯౫

క॥ హారితిరుకల్యాణోత్సవ
మిర వొందఁగ మాకుఁ జూడ నిచ్చ జనించెన్;
బరమాఽప్తులు మీరలు మముఁ
గరుణించి మహాఽత్ములార! కావింపఁ దగున్ ౫౬

వ॥ అనిన విని యప్పాంచరాత్రాఽగమవేత్త లగుభూసురోత్తము లత్యంతసంభ్రమాఽయత్తచిత్తు లై, లలితవాక్యంబులఁ దజ్జలనిధిమేఖలాఽధిపసలలితముఖసలిలజం బాలోకించి, "భవదీయపూర్వకృతాగణ్యపుణ్యప్రభావసంపన్న శ్రీమన్నారాయణకారుణ్యకటాక్షలబ్ధప్రావీణ్యానైపుణ్యంబున నేతత్పుణ్యకార్యకర్తృత్వేచ్ఛ నీమనంబున నుదయించె; నొరుల కేల సంభవించు నిక్కార్యం? బఖర్వసుపర్వాధిపున కైన నంద రాని నిర్వాణరాజధాని చేరువ మై యుండుఁ, గావున నవశ్యం బాచరింప వలయు" నని యాన తిచ్చిన; నృపాలోత్తంసుం డనల్పజ్ఞానాధికు లైన శిల్పకారులఁ బిల్పించి, సముంచితకాంచనతామ్రమేళనంబుఁ గావించి, శ్రీభూనీళాసహితంబుగా 'శ్రీనివా'సాభిధానవిగ్రహంబును విభాసుర పరిభాసింహాఽసనచ్ఛత్రచామరాఽద్యనేకమణిగణాగణితభూషణసహితంబుగా జగన్మోహనాఽకారంబుతోఁ గల్పించి, శశికాంతోపలాంతరాళశుకనాసికాముఖమంటపయాగశాలాఽఽద్యనేకమంటపప్రాకారంబులన్ గావించి యనంతరంబ:— ౫౭

క॥ స్యందనవిలసద్వినతా
నందనముఖవిమలవాహనంబుల నెల్లన్
సుందరముగఁ గల్పించి య
మందానందంబు నృపతి మదిలో నొందెన్. ౫౮

కం॥ కార్తాంతికవర్యుల సుము
హూర్తం బడుగంగ వార లుత్సాహముతో
నార్తజనవ్రాతావన!
కీర్తిమహోదార! యనుచుఁ గీర్తించి వెసన్ ౫౯

కం॥ పంచకరహితం బై, గ్రహ
సంచయము త్రికోణకేంద్రసంయుక్తం బై,
ప్రాంచజ్ఝషలగ్నంబున
నెంచఁగ రవి పదునొకండునింటఁ జెలంగన్ ౬౦

కం॥ అంచితతిథివారర్క్షో
దంచద్యోగకరణములు నలరుచు నుండన్
బంచాంగశుద్ధిగా నొక
మంచిముహూర్తంబు గలదు మనుజాధీశా! ౬౧

తే॥గీ॥ విన్నవించెద మాలగ్న మెన్నఁ డనిన
ఘనతరం బగుశిశిరర్తువునఁ జెలంగు
మాఘశుద్ధత్రయోదశీమందవార
మమితయోగ్యంబు నై యున్న దనిన నృపతి. ౬౨

ఉ॥ బంగరుకాగిదంబుల నృపాలకజాలముపేర "నిస్తులా
భంగశతాంగదంతిభటవాజిసమన్వితు లౌచు మీరు సా
రంగవరప్రదాయియభిరామవివాహమహోత్సవంబుఁ జూ
డం గడువేడ్కతోడుతఁ దటాలున రం" డని వ్రాసి పంపినన్ ౬౩

కం॥ శిరమున నిడుకొని మదిలోఁ
బరమానందంబు నొంది పార్థివనివహం
బురుతరసత్వరగతితోఁ
గరితురగపదాతిరథనికాయాన్వితులై, ౬౪

ఉ॥ సింధురబృంహితంబులు, విశేషరథాంగరవంబు; లుల్లస
త్సైంధవహేషితంబులు, పదాతిజనోన్నతసింహనాదముల్,
బంధురమై చెలంగ నతిభాసురలీలల వచ్చి రందఱున్
గంధరసైంధవాదిసురకాండము విస్మయమంది చూడఁగన్ ౬౫

వ॥ అప్పుడు. ౬౬

కం॥ ఋత్విగ్గణనిపుణాగమ
సాత్వతచణబుధులఁ బిల్చి క్ష్మాపతివరుఁడున్
సత్వరమున ధీసంప
న్నత్వంబున నంకురార్పణముఁ జేయించెన్ ౬౭

మ॥ మఱునాఁ డుష్ణగభస్తి పూర్వనగరాణ్మౌళిన్ బ్రవేశింపఁగా
వరసంధ్యాజపహోమకృత్యముల నిర్వర్తించి భూదేవతల్
పరమోత్సాహముతో ఖగేశ్వరునిరూపం బంబరంబందు సుం
దర మొప్పన్ లిఖియించి చేసిరి మహోద్దామధ్వజారోహముల్ ౬౮

శా॥ భేరీతాడనపూర్వ మానిసిని భూభృద్భిన్నముఖద్యోచర
ద్వారాహ్వానము సేసి; రప్పుడు సురవ్రాతంబు భీతిల్లి "యీ
భేరీధ్వాన మిదేల పుట్టె" హరి దాఁ బేర్వేర దేవాళిన్
'రారమ్మం' చన హేతువేమి? మనపై రానేమొకా యంచనన్.
౬౯

కం॥ ఆ రేయి తెల్లవారిన
శ్రీరమణున కర్పితముగ క్షితిపతి విమల
స్ఫారాంచితషడ్రసయుత
సారాన్నం బిడియె నగ్రజన్ముల కెల్లన్ ౭౦

కం॥ ఆనాఁటిరాత్రి గడచిన
భానుం డుదయంబు నంద బాడబులను స
న్మానించి వారిఁ గనుఁగొని
మానవనాథుండు వలికె మంజులఫణితిన్ ౭౧

ఉ॥ భూసురవర్యులార! నరభోజనవైరివివాహలగ్న మీ
వాసరమందె యౌనుగద! వైళమ మీరలు నిత్యకృత్యముల్
సేసి సభక్తిచిత్తు లయి శీఘ్రముగా మఱి దేవపూజలున్
జేసుక పుష్కరాంచితవిశేషముహూర్తము దప్పకుండఁగాన్ ౭౨

కం॥ రమకున్ శ్రీమద్వేంకట
రమణునకును బరిణయంబు రాజితమతులై
భ్రమఁ జెందక సుముహూర్తం
బమలముగాఁ జూచి చేయుఁ డని యాటమీఁదన్. ౭౩

మ॥ వినతానందనవాహనంబుపయి నావిశ్వేశుఁ డైనట్టిశ్రీ
వనితానాథుని రామభూవిభుఁడు చెల్వం బొప్ప వేంచేయఁ జే
సిన నొప్పెన్; గనకాచలేంద్రవిలసచ్ఛృంగాగ్రమందున్ విక
ర్తనుఁ డావిర్భను మైనచందమున విభ్రాజత్ప్రభాభూతిచేన్. ౭౪

మ॥ తిరువీదిన్ జనుచుండఁగా నప్డు సాధ్వీరత్నముల్ భక్తిచే
వరనీరాజనపాణిపద్మ లగుచున్ బ్రహ్లాదముల్ మీఱ శ్రీ
హరిపైఁ బాడిరి మంగళారతులు నవ్యాఽమోద మాకందపు
ష్పరసాఽస్వాదనతుందిలాళివిలసజ్ఝంకారనాదంబులన్ ౨౭

శా॥ మింటన్ జంటలు గట్టి దేవతలు స్వామిన్ జూచి మన్వేడ్క వా
ల్గంటుల్ దంటగ వెంట నంటుకొని రాఁగా నిల్చి సద్భక్తితోఁ
గంటన్ ఱెప్పల నంటనీక ఖగరాట్స్కంధాగ్రసంయాతుఁడై
యుంటన్ జూచిరి కంటకాసురవిదారోదగ్రదోర్దండునిన్ ౨౮

సీ॥ నరకరక్షోరాజనిరసనంబును జేసి
ధరణిభారముఁ బాఁప నరుగునప్డు;
సురలకై మంథానధరణీధరోద్ధార
మును జేయఁ గృపతోడఁ జనినయప్డు
సాత్రాజితీశతపత్రనేత్రికి దేవ
భూజంబుఁ గొని రాను బోయినప్డు;
గర్వాతిదుర్వారపూర్వగీర్వాణాళి
నెల్ల హింసింపఁగా నేగినప్డు;

తే॥ గీ॥ పూర్వకథలను బత్రిరాట్సార్వభౌమ
వాహనాఽరూఢుఁ డయ్యె నవ్వనరుహాక్షుఁ
డనుచు వినుచుందు మెప్డు; డీదినమునందు
మనము గన్నులఁ జూచితి మనుచు జనులు. ౨౯

కం॥ అతికుతుకాన్వితులై శ్రీ
పతిపదపంకజయుగంబు భాసురభక్తిన్
దతమతియుతులై సురసం
తతిరీతిని ఱెప్ప లిడక తప్పక చూడన్. ౭౮

కం॥ తిరువీదిన్ జని శ్రీహరి
తిరుగన్ జనుదేర భూమిదేవాన్వితుఁ డై
నరనాథుఁడు హితనరవర
పరివృతుఁ డై యెదురుకొనఁగ భాస్వద్భక్తిన్. ౭౯

మ॥ స్ఫురదష్టాపదదివ్యరత్నరుచులన్ భూమ్యంతరిక్షాష్టది
గ్స్ఫురితం బై తగుచల్వచప్పరమునన్ బాథోధిరాజన్యకుం
తురు నందంబుగ నుంచి వీథిఁ జనుచున్ దోరంబునన్ వచ్చు శ్రీ
హరిఁ గన్గొంచు నదభ్రసంభ్రమమహీపాలాలయోత్తు లై వేడుకన్. ౮౦

కం॥ "మీ రెవ్వ? రిచ్చటికి రాఁ
గారణ మది యేమి? జలధికన్యామణి యీ
దారినిఁ దిరువీదికిఁ జను;
దారిని నిలువక యె మీరు దలఁగుఁ" డటన్నన్ ౮౧

వ॥ భగవద్దాసు లిట్లనిరి. ౮౨

మ॥ తలఁగంగా నిటు వచ్చినారమె? సుధాధామానుజాతాంబురు
డ్విలసన్నేత్రినిఁ బెండ్లి యాడుటకునై వేంచేసినాఁ డంజనా
చలశృంగాగ్రగుహావిహారుఁడు గసచ్చక్రాబ్జగోర్ధాముఁడున్
జలజారాతిహితేక్షణుండు; త్రిజగత్స్వామిన్ దగన్ జూడుఁడీ. ౮౩

ఉ॥ చూచినవారిపుణ్యమును జూచెద మం చనువారిభాగ్యముల్
జూచినవారిరూపములు౯ జూచినవారలకీర్తిసంపదల్
లోచనకర్ణరాడనలలోచను లజ్జభవుండు నాఁటిగ
ల్లోచనుఁడుల్ ద్విపంచశతలోచనుఁ డైన నుతింప శక్తులే; ౧౪

కం॥ అది గనుక మీరె శ్రీహరి
పదములసన్నిధికి వచ్చి భాసురభక్తిన్
విదితముగ మ్రొక్కి నిలిచిన
సదయుం డై వచ్చు; నేమిసంశయ మనిరన్ ౧౫

వ॥ రమాదేవిభక్తవరు లి ట్లనిరి. ౧౬

తే॥ గీ॥ కానలసి యున్న నూచిన్నికన్నె కడకు
వారె వత్తురు; మే మేల వత్తు మచటి?
కెపుడు లక్ష్మిని౯ జూతు మం చెదిరిచూచు
చుండి జా గేల? పిలుచుక రండు పోండు. ౧౭

కం॥ అనినంతన వా దేటికి౯
బనివడి వచ్చెదరు పెండ్లిప్రాయపుపడుచై
నను మీరె యెత్తుకొని మా
వనజోదరుకడకు నపుడు వచ్చెద రనుచున్ ౧౮

తే॥ గీ॥ ఉభయవాదులు నీరీతి నొకరి కొకరు
వేడుకకునయి మాటల నాడికొనుచు
నమితసంతోషచిత్తు లై యలరుచుండు
వేళఁ బలికిరి సిద్ధాంతవేదు లిట్లు ౧౯

తే॥ గీ॥ లగ్న మొక రెండుగడియ లాలస్య మైన
లేదు; మాటలఁ బ్రొద్దు నీలీల జరుప
వలదు; రామనృపాలకవరునిఁ బూజ
సేసి తోడుక పోదము శీఘ్ర మనిన.

చ॥ పరిమళ మొప్పుగందవొడి పాణితలంబునఁ బూని శౌరిపై
సరసిజపాణి మేన జనసంఘము సల్లెను; రామభూవరుం
డురుతరకాంచనాంచితమహోజ్జ్వలరాంకవ మొప్పు కేశవుల్
మురజముఖాదివాద్యములు మ్రోయఁగఁ దోడుక వచ్చి వేడుకన్ ౯౧

మ॥ ఘనవాహోపలవేదికన్ జెలఁగుచొక్కంపు బైనజాబిల్లిరా
లను నిర్మించిన పెండ్లిపీఁటలను శ్రీలక్ష్మీహృషీకేశులన్
వినయం బొప్పఁగఁ బాంచరాత్రవిధులన్ వేంచేయఁగాఁ జేసి భ
ర్మనపీనాంబర యుగ్మ మిచ్చి మధుపర్కంబుల్ సమర్పించియున్ ౯౨

కం॥ రంగన్మణిగణఖచితా
భంగోత్తుంగైకభవ్యభర్మమయం బౌ
మంగళసూత్రము నలమే
ల్మంగకుఁ గట్టించి రపు డమందప్రీతిన్ ౯౩

తే॥ గీ॥ లలితలావణ్యముక్తాఫలంబులు దలఁ
బ్రాలు వోసినఁ గేశవపద్మపాణి
మూర్ధములఁ జూడ నొప్పెను, ముదముతోడ
సురలు మందారసుమవృష్టి గురిసి రనఁగ ౯౪

సీ॥ మంగళం బలమేలుమంగకు; మహితతు
రంగదభంగవిహంగునకును;
భృంగసన్నిభనీలశృంగారధమ్మిల్ల;
కంగజకోటిదివ్యాంగునకును;
కుందకోరకరదనేందువక్త్రికు, లస
త్సుందరక్షీరాబ్ధిమందిరునకు;
మందిరద్వీకచారవిందకు; భాసురా
మందనిర్జరబృందవందితునకు;
తే॥ గీ॥ ననుచు మంగళారాత్రిక లమితభక్తిఁ
గంఠనిర్జితవిలసితాకుంఠనాద
కలితకలకంఠులై మహోత్కంఠ ఫణితి
లలితకంఠులు వాడిరి యలఁత లేక ౯౫

కం॥ మఱునాఁ డరుణుఁడు వరుణుని
శరణంబును జొచ్చె; నంత సంధ్యావేళన్
నరవరుఁ డానందముతోఁ
గరదీపసహస్రచయము ఘనముగ వెలుఁగన్ ౯౬

ఉ॥ అంబరచుంబిశైకకలశాగ్రచిరత్నసురత్నకాంతితో
నంబరరత్నదీధితుల నావలఁ ద్రోయఁగఁ జాలునట్టిది
వ్యాంబరజాలసంకలితమై తనరారుప్రభాంతమందుఁ బీ
తాంబరధారి నిందిరను నందము నొందఁగఁ జేర్చి వేడుకన్ ౯౭

మ॥ తిరుపీదిన్ జనుచుండఁగా నపుడు విస్తీర్ణప్రఖోదగుఁడై
యరుణుండున్ నిజసప్తసప్తిరథుఁడై యభ్రావరోహుండునై

ధరణీభాగముసఁ జరించు ననుచందం బొప్పు, భవన్యప్రభా
వరరుగ్వ్యక్తరమేశధామము జనవ్రాతంబు వీక్షింపఁగన్ ౯౮

తే॥ గీ॥ తిరుగ శ్రీహరి వేంచేయ సరవరుండు
ధరణిసురులకు మఱునాఁడు పరమభక్తి
సరసమృష్టాన్నములు వెట్టి, చరమధరణి
ధరదరీవివరమునకుఁ దరణి సనిన ౯౯

శా॥ సౌరక్షుత్త్రానుజన్మకేతనకనచ్చాామీకరస్వచ్ఛవి
స్ఫారాంశుచ్ఛట లష్టదిక్కులను నాచ్ఛాదింపఁగా వేడ్కతోఁ
సౌరధ్వానితరుక్మకుంభవిలసత్సౌందర్య మాస్యందనం
బారోహింపఁగఁ జేసె నిందిరను దైత్యధ్వంసి సద్భక్తితోఁ ౧౦౦

ఆ॥ వె॥ స్యందనస్థుఁ డైనచక్రిని సేవించు
జనులు భువినిఁ దిరిగి జన్మ మెత్త;
రమృతపదముఁ గొందు; రానందమున నుందు;
రందు లేమి సందియంబటంచు. ౧౦౧

కం॥ దర్పకజననీజనకుల
కర్పించిరి సకలజనము లగణితభక్తిన్
గర్పూరారాత్రికలను
నేర్పునఁ గానుకలతోడ నిర్మలమతులై ౧౦౨

సీ॥ కంధిరాట్కన్యకాకలితవక్ష! పరాకు;
కర్బురసంహారకర! పరాకు;

పశుపతినుతదివ్యపాదపద్మ! పరాకు;
పన్నగారిధ్వజ! బహుపరాకు;
జఠరాంతరాలుఠజ్జలజజాండ! పరాకు;
స్మరశతకోటిసుందర! పరాకు;
పృషదశ్వభక్తభుక్పింఛమౌళి! పరాకు;
సకలాఘవిషజాంగలిక! పరాకు;

తే॥ గీ॥ మిత్రశశినేత్ర! కర్బురచిత్రనేత్ర!
పత్రిరాజన్యకంఖాణ! వృత్రహారణ
నీలనిభగాత్ర! నీళావనీకళత్ర!
బహుపరా కని మాగధుల్ ప్రస్తుతింప. ౧౦౩

సీ॥ రంభోర్వశీమేనకారంభోరుహాననా
సముదారసతులు లాస్యములు సలుప;
నిత్యసూరోపమానన్యగుణాఢ్యులౌ
సద్వైష్ణవులు శ్రుతుల్ సదువుచుండ;
మణిగణోజ్జ్వలవిభూషణభూషితాంగులై
క్ష్మావరు లగ్రభాగమునఁ జనఁగ;
భేర్యాదివాద్యగంభీరరావంబులు
కర్ణపేయముగ నాకసము ముట్ట;

తే॥ గీ॥ విమలకరదీపికాసహస్రములు సెలఁగ
రామధరణీశసహితులై భూమిసురవ
రాదిసర్వజనంబులు మోదమునను
రథముతోఁ గూడి తిరువీది రమణఁ జనఁగ. ౧౦౪

తే॥ గీ॥ చక్రిబాణంబు లలరెను "శక్రివైరి
చక్రి మీరేయి ధారుణీచక్ర మవియ
శుక్రనిర్గతకీలోగ్రచక్రిచక్ర
మమితచక్రంబు లై వచ్చె" ననుచుఁ బొగడ. ౧౦౫

కం॥ ఆకాశబాణములు సుర
లోకసమీపమున కెగసె; లోలాఽత్మకు లై
పాకద్విణ్ముఖవిబుధులు
చీకా కై "యింక నేమి సేయుదు?" మనఁగన్ ౧౦౬

తే॥ పెట్లగోవులు బాణముల్ బిరుసులు మొద
లైన వన్నియు లంక యం చమరఁ జేసి
సూత్రపుత్రిక నంజనీపుత్రురీతి
నొనరఁ గావించి చిత్రభానుని రగుల్ప. ౧౦౭

చ॥ మును దశకంఠపూర్వరము మోదముతోఁ బృషదశ్వసూతి! పెన్
గినుకఁ గృపీటయోనిశిఖఁ గీల్కొనఁ జేసినయట్లు వ్రేల్మిడిన్
ఘనబహుళస్ఫులింగములు గప్పుచుఁ బుత్రిక వచ్చి వత్తికిన్
గొనఁ దగిలించి పోవఁగ నకుంతత నేర్చిన నొక్కపెట్టునన్ ౧౦౮

మ॥ స్ఫురదుర్వీధరకందరంబులు హరిచ్చండాలశూర్పశుత్రితుల్
కరముల్ భేదిలఁ జేయుచప్పుడుల నాకాశస్థలిన్ గప్పి దు
స్తర మై తారలఁ దాకి రాలె ననుచందం బొప్పె నాశ్చర్యతన్
నరసందోహము సూచుచుండ నపు డానత్తుత్రబాణాఽవళుల్ ౧౦౯

తే॥ గీ॥ ఇవ్విధంబునఁ దిరువీది నేగి మఱల
నరుగుదేరఁగ మఱునాఁడు హరినిఁ దురగ
వాహనారూఢుఁ గావించి వైభవమునఁ
బాఱువేటకుఁ గాంతారపథముఁ బట్టి. ౧౧౦

చ॥ చని మృగయావినోదమును సల్పి నిశీథినివేళ వచ్చుచో
వనరుహపాణిసన్నిధినివాసుని శ్రీతిరుమంగయాళ్వా
రనియెడుచోరశేఖరుని నశ్వముమీఁదటఁ జేర్చి తస్కరుల్
సని హరిసర్వవస్తుచయసంగ్రహణంబును జేసి తెచ్చినన్ ౧౧౧

తే॥ గీ॥ చామరాదికభూషణజాల మెల్ల
సంగ్రహించుక చోరులు సనినఁ; జక్రి
లచ్చివాకిటిముందర వచ్చి నిల్చి
'తలుపుఁ దెరువు' మటంచును బలుకుటయును. ౧౧౨

సీ॥ "ఇందు రాఁ బని యేమి యీరేయి? మీ రెవ్వ?"
రన; "మీనరూపుఁ డీయనఘుఁ" డనిన;
"మీన మైన జలంబులోనె యుండు" నటన్నఁ;
"కచ్ఛపవేషుఁ డీఘనుఁ" డటన్నఁ;
"కచ్ఛపం బిలక్రిందఁ గాని యుండ" దటన్నఁ;
"గిరివర్ష్మధరుఁ డైనహరి" యటన్నఁ;
"గిరి విపినంబులోఁ దిరుగు" నంచన; "నర
హరి" యన; "హరి యైన నద్రిగుహనె;

తే॥ గీ॥ వామనుఁడు బిచ్చ మెత్తును; వరకుఠారి
యడవి కేగును; 'రా' జన నాకసమున;
హాలి మహిఁ దున్ను; బౌద్ధుఁ డన్యమతవర్తి;
'కలికి' యన్నను జిలుకలకొలికి గాదె". ౧౧౩

తే॥ గీ॥ అనిన "మృగయావిహారి వై యలసినాఁడు
తలుపుఁ దెరువుఁడి; హరియె; మీతలఁపులోని
కోర్కె లీడేర్చు" నన నొక్క కువలయాక్షి
వాకి లెడలించి హరికి నివాళి యిచ్చె. ౧౧౪

క౦॥ ఘనమణికాంచనసింహా-
సనమున వరపాంచరాత్రశాస్త్రజ్ఞులు శ్రీ
వనితను హరి నుపవేశన
మొనరిచి హారతుల నిచ్చి రుత్సాహముతోఁ ౧౧౫

తే॥ గీ॥ అంత మఱునాఁట నవభృథం బాచరించి
పుష్పయాగంబు రాతిరి పొసఁగ సల్పి
భూరిదక్షిణ లమితముల్ భూసురులకు
నొసఁగి భూపతి నిజకీర్తి నెసఁగఁ జేసె. ౧౧౬

క౦॥ ప్రతివత్సర మిట్టులె శ్రీ
పతికల్యాణోత్సవంబు పార్థివవరుఁ డా
శ్రితవత్సలుండు భక్తిఁ
సతతము నొనరించుచుండు సంయమివర్యా! ౧౧౭

కం॥ రామనృపాలునిసోదరి
'రామమ్మ' యటంచుఁ గలదు; రాజితకీర్తిన్
సోమాంబుజభూవిలస
ద్భామామృతహైమధరవితానముఁ దెగడున్ ౧౧౮

కం॥ "అనసూయగుణగణంబుల
ననసూయయె యనఁగ వచ్చు; హరిపదయుగభ
క్తిని నల శబరియె సమ" యం
చనఁ దగురామమ్మతోడ నన్యులు సములే! ౧౧౯

కం॥ తమ్ముఁ డగురామభూవరు
నమ్మానిని సూచి పలికె "నమ్మకడుపునన్
నెమ్మిని మన ముదయించితి;
మిమ్మహి హరిసేవ సేసి యెసఁగితి వీవే. ౧౨౦

చ॥ ఘనమగుకీర్తివెన్నెలలు గాయ బుధాళిచకోరపాళి నిన్
వినుతి యొనర్చుచుండఁగను వేమఱు నే విని సంతసించి నీ
వనియెడునావతో భవమహార్ణవ మీఁదెద నంచు నున్నదా
నను; హరిసేవ సేయుటకు నాకు నుపాయము సెప్పవే" యనన్ ౧౨౧

వ॥ అనిన రామభూపాలుండు. ౧౨౨

కం॥ "అక్కా! కేశవసేవకు
మిక్కిలి నీఁక నేమి గలదు? మే లగు మఱి నీ
విక్కడ హరిసన్నిధిలో
నొక్కమహాగోపురంబు నొనరింపు" మనన్ ౧౨౩

కం॥ శిల్పివరేణ్యుల నప్పుడె
పిల్పించి మహోజ్జ్వలైకపృథుతర ఫణిరా
ట్కల్పమహాద్వారంబునఁ
గల్పించెను గోపురంబు ఘనతరభక్తిన్ ౧౨౪

సీ॥ "ఆధారరహిత మీయమరాలయ" మటంచు
ధాత వెట్టినపోటిస్తంభ మనఁగ;
"స్వామి నీక్షించఁగాఁ బ్రేమతో నేతెంచి
యలర నిల్చినహిమాచల" మనంగ;
"నమరాశనఘటంబు సమసి జల్లున దిగ
జారెడిఘనసుధాధార" యనఁగ;
"మురహరుభక్తాళిఁ బ్రోవంగ నిడినని
శ్రేయసాయతననిశ్రేణి" యనఁగ,

తే॥ గీ॥ శుభ్రతానిర్జితోజ్జ్వలాదభ్రశార
దాభ్రవిభ్రాజితాభ్రాపగాభ్రదంతి
శుభ్రవారిజమహితసితాభ్రదీప్తి
గలమహోదగ్రగోపురం బలరుచుండె ౧౨౫

వ॥ అది మరియును దరుణతరణికిరణవిభవవిభాసమానాసమానసాలభంజి
కాపుంజమంజులకరకంజకలితనీరాజనదీపికోజ్జృంభితశాతకుంభగంభీరశుం
భస్తంభవిరాజితంబును; సత్క్షుద్రహార్యక్షతరక్షుమృగఖగజగతీరుహావిచి
త్రవిచిత్రితాప్రతిభాసమానప్రతిమావితానఖచితబాహ్యదూకంబును;
వదనబింబప్రతిబింబకరవిమలతరముకురబింబస్థగితచతురాశాంతర్భిత్తి

క్రాప్రదేశంబును; దదుపరి సమస్తదిగంతరాళాంతరవికీర్యమాణహరిత
కాంతిచ్ఛటాసముదయసపీతమరకతవ్రాతపరిచ్ఛన్నవలభిభాగంబును;
నిగన్నిగాయమాననగారాతినీలోపలజాలరచితసలలితవాతాయనవితా
నంబును; సాంద్రతరశరచ్చంద్రచంద్రికోపమానవజ్రోపలసంఘటితనిశ్రే
ణీశ్రేణీయుతంబును; సంతతనిరీక్షణజనితవిస్మయానందకందళితబృం
దారకబృందహృదయారవిందాభ్రంకషశిఖరప్రకాశితంబును; సంభృత
గదాదండనిరర్గళబాహార్గళశోభితజయవిజయపాలితబహిర్ద్వారోభయ
ప్రదేశంబును నైనయమ్మహాగోపురద్వారంబున శ్రీమదంజననగాగ్రరం
జితుం డగు శ్రీమద్వేంకటరమణుండు శ్రీమదలమేల్మంగానాసహి
తంబుగా సకలజనబృందంబులున్ జూడ నీడోద్భవాధిపారూఢుం డై
తిరువీదిని వేంచేయుటకు నిర్గమించుసమయంబున; విభీషణగుణమణిగణ
భూషణుం డరిభీషణుం డై సతూముకులపయఃపారావారరాకానిశాక
రుం డగు రామక్ష్మాపాలుండు హస్తన్యస్తమంజులచామరప్రశస్తుం డై
పార్శ్వంబునఁ జనుచుండ; వందిబృందంబులు వందనంబులు సేయుచుండ;
వేత్రధరులు "వేత్రవతీభర్త! రతిస్వామి! బహుపరాకు! హెచ్చరిక!"
యని కైవారంబులు సేయుచు సందడించుమందిని ముందర నదల్చు
చుండ; వారవనితాజనంబులు దమ కిచ్చు మెచ్చులకు నై యచ్చరమచ్చె
కంటులరీతి హెచ్చుగాఁ దమకు వచ్చినటుల విచ్చలవిడి నటించుచు,
యువజనంబుల నచ్చికబుచ్చికలు సేయుచుఁ, బురోభాగంబునఁ జను
చుండఁ; జరమభాగంబున నందసునందసనందనబృందారకాచార్యులం
బలె వేదపారాయణంబు సలుపుచు శ్రీవైష్ణవబృందంబులు సనుచుండఁ;
గవినికరంబు విద్యోతమానగద్యపద్యవచనరచనాచాతుర్యంబులు నెఱి
పుచుండ; నారదతుంబురూపమానగాయకసముదయంబు తానమాన

విధానంబుల గానంబు సేయుచుండఁ; బురజననివహంబులు స్వకీయసతీయుతంబుగా తెప్పలు విప్పక తప్పక చూచుచు గుంపులుగుంపు లై నిలింపులసొంపు దీపింపఁ "దోరం బగునిమ్మహాద్వారగోపురంబునిర్మాణం బొనర్చినవా రెవ్వరో!" యనిన; "సకలనృపాలమౌళి యగురామభూపాలునసహోదరియు, విబుధజనమందిరాళిందసుందరమందారాఽరామ మ్మగురామమ్మ" యని యొకరి కొకరు చేతులన్ జూపుచు నరుదెంచునపుడు; భేరీధాంధణధంధణాఽయమానబంధురనినదంబు సుధాఽంధఃపరిపంథిరాజలోకంబు విని భయభ్రాంతచైతన్యు లగుచు "శక్రయుతంబుగా నవక్రపరాక్రమంబున సక్రోధుం డై చక్రి మనమీఁదఁ జక్రప్రయోగంబు సేయం జనుదెంచెనో!" యని శంకాఽఽతంకసంకలితమానసు లగుచుండ; లెక్క సేయ నెవ్వరికి శక్యంబు గానియమ్మహాసేవావైభవంబు, స్వర్ధామంబురీతి ఖచరాధిపపరివేష్టితంబు నై, గ్రహమండలంబుభాతి బుధశనైశ్చరయుక్తంబు నై, మానసకాసారంబుచెలువునఁ గవివ చావైలక్షణ్యంబు నై, బదరికాఽశ్రమంబుచాడ్పున నరనారాయణప్రకాశితంబు నై, యయోధ్యానగరంబుపోలె రామావనీపాలపరిపాలితంబు నై, నాగలోకంబువిధంబునఁ జక్రిప్రకాశితంబు నై యుండె; నంత:— ౧౨౭

కం॥ గోపురవరమందిరఘన
గోపురకలశముల ముద్దుఁ గొనుచున్నవి; యా
గోపురశిఖరాగ్రము లవి
గో! పురమునఁ జెలఁగును; గనుఁగొను! మునితిలకా! ౧౨౮

కం॥ అని యివ్విధమున నారద
మునిగణచంద్రుఁడు విశేషమోదయుతుండై,
ఘనతర ఫణితిని శంభుఁడు
వినిపించిన విస్మయమున విని చనె స్వేచ్ఛన్. ౧౨౮

ఫలశ్రుతి

సీ॥ ప్రాచీదిశాధీశ భాసురవిభవంబు,
స్వాహాసతీభర్త్రసదృశశుచిత,
ధర్మరాజసమానధర్మగుణావాప్తి,
పుణ్యజనాధిపాగణ్యశౌర్యశ్రీ,
మంభోధిరాజన్యగంభీరభావంబు,
పృషదశ్వసంకాశపృథులబలము,
రాజరాజనిధానరాజమానధనంబు,
నార్యేశ్వరోజ్జ్వలాహార్యకీర్తి,

తే॥గీ॥ శ్రీమదలమేలుమంగాపరిణయ మిలను
వినినచదివినవ్రాసినజనుల కెల్ల
శ్రీనివాసుండు నిచ్చు విస్తీర్ణకరుణ
ననుచు సూతుఁడు శౌనకమునికిఁ జెప్పె. ౧౨౯

ఆశ్వాసాంతము

శా॥ సోమాఽస్త్రానుజకంఠలుంఠనకళ తేషుప్రాంచదస్తోకస
న్ధామానర్ఘ్యమణీగణప్రథితదివ్యేష్వాసనందానితో
ద్దామజ్యోద్భవభూరిశబ్దభయభృత్రైలోక్యగ్రశౌర్యాహిత
స్తోమాంహోయుతహృత్సమూహాసురరాట్త్సున తాశ్రంఫిప్రి
దివ్యాంబుజా! ౧౩౦

వ న మ యూ ర ము

అక్షరనృపోక్షకృతహస్తివరరక్షా!
శిక్షితవిపక్షసరసీరుహనిభాక్షా!
వృక్షచరదక్షనత! శ్రీకలితవక్షా!
ఋక్షవిభులక్షణసమీరితకటాక్షా! ౧౩౧

గ ద్య ము

ఇది శ్రీరామచంద్రపదారవిందమకరందరసాస్వాదనతుంది
లేందిందిరాయమానమానసతూమువంశక్షీరపారావార
రాకాసుధాకర రామకృష్ణపాలసుపుత్రపవిత్రచరి
త్రాక్షీణాంధ్రగీర్వాణచణ రామచంద్రావనీ
పాలవిరచితశ్రీమదలమేలుమంగా
పరిణయంబను మహాప్రబం
ధంబునందుఁ జతుర్థాశ్వాసము
సర్వంబు సంపూర్ణంబు

ఓం

శ్రీ వాణీ ముద్రణాలయము, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్షిణ.)